గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక


ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 89, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1 సోమవారం - 29 - ఏప్రిల్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



ఆ పాపాలను కొనసాగిస్తున్న కాంగ్రెస్ యువరాజు..

## రాహుల్ పై మోదీ ధ్వజం

రాజులు, మహారాజులను అవమానిస్తూ వచ్చిన రాహుల్..
నవాబులు, సుల్తాన్ల అరాచకాలపై మౌనంగా ఉన్నారు

బుజ్జగింపు రాజకీయాల కోసమే
రాహుల్ ఆరాటమని మండిపాటు

2



2

## జూలై నుంచే దేశంలో మొట్టమొదటి వందే మెట్రో రైలు..

విజయవాడ:భారతీయ రైల్వే శాఖ ప్రజలకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. రోజురోజుకూ దేశంలో రైల్వే ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే వందే మెట్రో రైలును నడపనున్నట్లు వెల్లడించింది.జూలై నుంచి దేశంలో వందే మెట్రో రైలు పట్టాలెక్కనున్నాయని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

# తెలంగాణలో 3 పార్టీలు.. 51 మంది.. మహిళలు 12 శాతమే..




2లో

- తెలంగాణ ఏర్పాటు ఖరారయ్యాక మూడోసారి లోక్ సభ ఎన్నికలు
- మొత్తం 3 ప్రధాన పార్టీలు (బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్)
- ఎలాంటి పొత్తులు లేకుండా. వీరి నుంచి 51 మంది అభ్యర్థులు బరిలో

హైదరాబాద్: తెలంగాణ ఏర్పాటు ఖరారయ్యాక మూడోసారి లోక్ సభ ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 3 ప్రధాన పార్టీలు (బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్) అన్ని సీట్లలో పోటీ చేస్తుండడం గమనార్హం. అది కూడా ఎలాంటి పొత్తులు లేకుండా. వీరి నుంచి 51 మంది అభ్యర్థులు బరిలో దిగారు. అయితే, ఇందులో ఆరుగురే మహిళలు. శాతాల్లో చూస్తే కేవలం 12. మరోవైపు మహిళా అభ్యర్థులకు ప్రత్యర్థులుగా, అయా పార్టీలు పురుషులను బరిలో నిలిపాయి. ఆరుగురు మహిళల్లో ముగ్గురు రాజకీయాల్లో కొత్త ముఖాలు కావడం గమనార్హం. ఆరుగురిలో ముగ్గురు రిజర్వుడ్ నుంచే ఆరుగురు మహిళా అభ్యర్థుల్లో ముగ్గురు రిజర్వుడ్ (వరంగల్ (ఎస్సీ), ఆదిలాబాద్, మహబూబాబాద్ (ఎస్టీ) నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. ఇక అధికార కాంగ్రెస్ నుంచి ముగ్గురు, బీజేపీ తరఫున ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఒకరు బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులను మినహాయిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల తరఫున 51 మంది, హైదరాబాద్ లో ఎంఐఎం అధినేత, సిటింగ్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పోటీకి దిగుతున్నారు. 52 మంది అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.మాలోత్ కవిత ఒక్కరే.. ఆరుగురు మహిళా అభ్యర్థుల్లో మాలోత్ కవిత (మహబూబాబాద్-బీఆర్ఎస్) మాత్రమే సిటింగ్ ఎంపీ. డీకే అరుణ (బీజేపీ, మహబూబ్ నగర్), మాధవీ లత (బీజేపీ-హైదరాబాద్), ఆత్రం సుగుణ (కాంగ్రెస్-ఆదిలాబాద్), సునీతా మహేందర్ రెడ్డి (కాంగ్రెస్-మల్కాజిగిరి), కడియం కావ్య (వరంగల్-కాంగ్రెస్) ఇప్పటివరకు ఎంపీలుగా నెగ్గలేదు. కావ్య, సుగుణ, మాధవీలత,

### రాముడు అందరివాడు.. మనమూ జైశ్రీరాం అందాం



2

మనం సైతం జై శ్రీరామ్ అందాం.. శ్రీరామచంద్రుడు అందరివాడు

ఉమ్మడి రాజధాని, కేంద్ర పాలిత ప్రాంతం, డీలిమిటేషన్‌లో అన్యాయం జరగవద్దు అంటే అడ్డుకునే శక్తి కేవలం గులాబీ కండువాకే ఉంది

### డేంజర్.. డేంజర్..! బయటకు రాకుండా ఉంటేనే బెటర్.. తెలంగాణ, ఏపీలో హీట్‌వేవ్ వార్నింగ్



2లో

హైదరాబాద్/అమరావతి: డేంజర్.. డేంజర్..! మీరు ఇళ్ల నుంచి బయటికి వెళ్తున్నారా? బీ కేర్‌ఫుల్!.

### వైఎస్సార్ సీపీ హయాంలో ముస్లింలపై దౌర్జన్యాలు.. చంద్రబాబు ఫైర్?

నెల్లూరులో ముస్లింలతో సమావేశమైన టీడీపీ అధినేత

టీడీపీ హయాంలోనే ముస్లింలకు న్యాయమని వ్యాఖ్య

దోపిడీలు, మోసం చేసేవారికి గుణపాఠం చెప్పాలని పిలుపు



అమరావతి: వైఎస్సార్ సీపీ పాలనలో ముస్లింలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ముస్లింలకు తగిన న్యాయం జరిగిందని చెప్పారు. ఆదివారం నెల్లూరులోని షాదీ మంజిల్ లో ముస్లింలతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

చంద్రబాబులాగా నేనేమీ బడాయిలు చెప్పడంలేదు...

## మీరే మార్కులు వేయండి

- నెల్లూరు జిల్లా కందుకూరులో సీఎం జగన్ సభ
- బుర్రా మధుసూదన్ యాదవ్, విజయసాయిలను గెలిపించాలని పిలుపు
- ఈ 58 నెలల ప్రోగ్రెస్ రిపోర్టును ప్రజల ముందు ఉంచుతున్నానని వెల్లడి
- పథకాలన్నీ అందాలంటే వైసీపీకే ఓటేయాలని స్పష్టీకరణ



వివరాలు 2లో..

హైదరాబాద్: సీఎం జగన్ నెల్లూరు జిల్లా కందుకూరులో ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. కందుకూరు అసెంబ్లీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, నెల్లూరు పార్లమెంటు స్థానం వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కందుకూరు సభలో ఆయన ప్రసంగిస్తూ, తానేమీ చంద్రబాబు మాదిరిగా సెల్ ఫోన్లు నేనే కనిపెట్టాను అని బడాయిలు చెప్పడంలేదని అన్నారు. ఈ 58 నెలల కాలంలో తన పాలన ప్రోగ్రెస్ రిపోర్టును రాష్ట్ర ప్రజల ముందు ఉంచుతున్నానని, ప్రజలే మార్కులు వేయాలని అన్నారు. మీ బిడ్డ జగన్ కు మీరు అధికారం ఇవ్వడం వల్లే మీ గ్రామాల్లో

### తెలంగాణలో 625 నామినేషన్లకు ఆమోదం... 428 నామినేషన్ల తిరస్కరణ



2లో

హైదరాబాద్: తెలంగాణలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాలకు 625 నామినేషన్లను ఆమోదించినట్లు

### కాంగ్రెస్ పార్టీ ఇష్టారీతిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది



తెలంగాణ సాధించిన వ్యక్తిని.. సీఎం రేవంత్ రెడ్డి దూషించవచ్చా?

తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది

రోజుకు పదిసార్లు కరెంట్ పోతుంది

## నిన్న సీఎం జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోపై విపక్షాల విమర్శలు...

- కొత్త హామీలేమీ ఇవ్వని సీఎం జగన్
- వైసీపీ మేనిఫెస్టోలో ఏమీలేదంటూ చంద్రబాబు తదితర నేతలు వ్యాఖ్యలు
- మేనిఫెస్టోలో ఏం చెప్పామో అది అమలు చేయడం గొప్ప విషయమన్న సజ్జల
- చంద్రబాబు గతంలో 600కి పైగా హామీలు ఇచ్చి ఎన్ని నెరవేర్చారు



2లో

అమరావతి: ఏపీ సీఎం జగన్ నిన్న వైసీపీ మేనిఫెస్టో విడుదల చేయగా, దానిపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు.

### 400 స్థానాల్లో గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ

దేశాన్ని రిజర్వేషన్ రహిత హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుట్ర అన్న రేవంత్ రెడ్డి

రిజర్వేషన్ రద్దుపై కిషన్ రెడ్డి, ఈటల, కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్న

### ఆ పాపాలను కొనసాగిస్తున్న కాంగ్రెస్ యువరాజు..

# రాహుల్ పై మోదీ ధ్వజం

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు కోసమే దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటాలకు సంబంధించిన పుస్తకాలను రాయించిందని.. కాంగ్రెస్ యువరాజు ఆ పాపాలను నేటికీ కొనసాగిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. రాజులు, మహారాజులను అవమానించిన రాహుల్ గాంధీ.. బుజ్జగింపు రాజకీయాల కోసం నవాబులు, సుల్తాన్ల అరాచకాలపై మాత్రం ఏమీ మాట్లాడటం లేదని విమర్శించారు. కర్ణాటకలోని బెళగావిలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ మాట్లాడారు.

గతంలో దేశంలో రాజులు, మహారాజులు పేదల భూములను ఆక్రమించారని రాహుల్ గాంధీ ఆరోపించారని.. ఛత్రపతి శివాజీ, కిత్తూరు రాణి చన్నమ్మ వంటి వారిని కూడా అవమానించారని విమర్శించారు. ఓ వర్గం ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసమే అలా మాట్లాడారని ఆరోపించారు. అదే మొఘల్ చక్రవర్తి ఔరంగ జేబు పాల్పడిన దారుణాలు, దేవాలయాలను కూల్చివేసిన విషయం గురించి రాహుల్ మరచిపోయారా అని ప్రశ్నించారు.

## జూలై నుంచే దేశంలో మొట్టమొదటి వందే మెట్రో రైలు..

ప్రస్తుతం దీనికి సంబంధించిన నిర్మాణ పనులు శరవేగంగా జరగుతున్నాయని తెలిపారు. మెట్రో మార్గంలో మొదటి దశలో దేశంలోని 124 నగరాలను కలపనున్నాయన్నారు.ప్రస్తుతానికి 50 వందే మెట్రో రైళ్లు అందుబాటులో ఉన్నాయని రైల్వే మంత్రి తెలిపారు. ప్రస్తుతానికి ఈ ట్రైన్లు అందుబాటులో ఉన్నాసరే వాటిని ఏ మార్గంలో పరీక్షించాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. మొదటి దశ పరీక్ష పూర్తి అయిన వెంటనే.. మరో 400 అదనపు వందే భారత్ మెట్రోలను ఆర్డర్ చేస్తామన్నారు.వచ్చే రెండు నుంచి మూడేళ్లలో 400 వందే మెట్రోలను దేశంలోని వివిధ నగరాల్లో నడిపేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వందే భారత్ మెట్రోలో కోచ్ ల సంఖ్య అవసరాన్ని బట్టి ఉంటుందన్నారు. 4, 5, 12, 16 కోచ్ లు ఉండేలా రైల్వే శాఖ కసరత్తులు చేస్తోందన్నారు. ఎక్కువ మంది ప్రయాణికులు ఉండే మార్గంలో 16 కోచ్ లు ఉంటాయన్నారు.మొదటి స్వదేశీ సెమీ-హై స్పీడ్ వందే భారత్ మెట్రో ఇంటర్ సిటీ తరహాలో నడుస్తుందన్నారు. వీటిని గరిష్ఠంగా 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న నగరాలను అనుసంధానం చేస్తామని తెలిపారు. ఈ రైళ్ల గరిష్ఠ వేగం గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది. కాగా ఛార్జీలు కూడా సాధారణంగా ఉంటాయన్నారు.

## రాముడు అందరివాడు.. మనమూ జైశ్రీరాం అందాం

హైదరాబాద్: మనం సైతం జై శ్రీరామ్ అందామని.. శ్రీరామచంద్రుడు అందరివాడని.. బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి రాజధాని, కేంద్ర పాలిత ప్రాంతం, డీలిమిటేషన్‌లో అన్యాయం జరగవద్దు అంటే అడ్డుకునే శక్తి కేవలం గులాబీ కండువాకే ఉందన్నారు. 2014లో బడే భాయ్.. 2024లో చోటా భాయ్ మోసం చేశారన్నారు. రూ.30లక్షల కోట్లు రోడ్ సెస్ పేరిట వసూలు చేసి అందులో సగం సొమ్ముతో అంబానీ లాంటి వాళ్లకు రుణమాఫీ చేశారని ఆరోపించారు. తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోదీ అని మండిపడ్డారు. పదేళ్లలో ప్రజలను మోసం చేసినవాడు నరేంద్ర మోదీ అని.. మనల్ని ప్రజలు ఓడించలేదు.. మనల్ని మనమే ఓడించుకున్నామన్నారు. కరీంనగర్ జిల్లాకు ఏం చేశారో చర్చకు సిద్ధమా బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్‌లో బీజేపీ-బీఆర్ఎస్ మధ్య పోటీ అన్నారు. పోటీలో కాంగ్రెస్ లేదన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ముక్కు మొహం తెలియని వారిని తీసుకువచ్చి నిలబెట్టారని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్‌కు జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పోటీ చేయాలని ఉండేదని.. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్‌లో కరీంనగర్‌కు డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థికి కండువా లేకుండా తిప్పాపూర్ బస్టాండ్‌లో నిలబెడితే ఆ పార్టీ కార్యకర్తలు కూడా గుర్తించరన్నారు. 12 ఎంపీ సీట్లు బీఆర్ఎస్‌కి వస్తే రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు సంవత్సరంలోపు వస్తుందన్నారు. వరి పంటకు ఇస్తానన్న రూ.500 రూపాయల బోనస్ బోగస్ అయ్యిందని.. ఆరు హామీలు అమలుకావడం లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఉచిత బస్సు ఉచిత విద్యుత్ పథకాలు కూడా మాయం అవుతాయని.. 70ఏళ్ల వయసులో తుంటి విరిగినా కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారన్నారు. తల్లిలాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలు పక్కన బెట్టి ఎండను లెక్క చేయకుండా ముందుకు రావాలన్నారు. రోజులో ఉదయం గంట, సాయంత్రం గంట కష్టపడితే విజయం మనదేనన్నారు. ఫొటోలు దిగి వాట్సాప్‌లో పెట్టడం కాదని.. అన్నీ అడగాలి.. అధికార పార్టీకి తొత్తులుగా మారిన అధికారులు, తోకాడిస్తున్న పోలీసులు మళ్లీ మన మాట వినాలంటే మనకు 10-12 సీట్లు రావాలన్నారు. సంవత్సరంలోగా మళ్లీ కేసీఆర్ రాష్ట్రాన్ని శాసించే రోజు రావాలంటే.. మన గెలుపే సమాధానం కావాలన్నారు. పంచాయతీలు, పగలు పక్కనపెట్టి.. అందరూ కేసీఆర్ మనుషులేనన్నారు.

## వైఎస్సార్ సీపీ హయాంలో ముస్లింలపై దౌర్జన్యాలు.. చంద్రబాబు ఫైర్?

మొదటి పేజి తరువాయి

పరిపాలన అంటే ప్రజారంజకంగా ఉండాలని చంద్రబాబు పేర్కొన్నారు. స్వార్థం కోసం దోపిడీలు, మోసాలకు పాల్పడే వారికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ముస్లింల కోసం ఎన్నో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. హైదరాబాద్ లో ఉర్దూ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని.. హజ్ హౌస్ నిర్మించి ముస్లిం సోదరులను మక్కా పంపించామని చంద్రబాబు చెప్పారు. కడప, విజయవాడలలో కూడా హజ్ హౌస్ లు నిర్మించామని వివరించారు. రూ.8 కోట్లు ఖర్చు పెట్టి షాదీ మంజిల్ కట్టించామని తెలిపారు. గత ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ముస్లింల కోసం ఒక్క భవనమైనా నిర్మించారా? అని ప్రశ్నించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు రూ.10 ఇచ్చి రూ.100 దోచుకుందని ఆరోపించారు. నిత్యావసరాలు సహా అన్నింటి ధరలు అడ్డగోలుగా పెరిగిపోయాయని చెప్పారు. టీడీపీ హయాంలో రాష్ట్ర స్థాయిలో రొట్టెల పండుగను నిర్వహించామని.. అబ్దుల్ కలాం నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.

### తెలంగాణలో 625 నామినేషన్లకు ఆమోదం...

మొదటి పేజి తరువాయి

ఎన్నికల అధికారులు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 893 మంది 1488 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో 268 మందికి చెందిన 428 సెట్లను ఈసీ తిరస్కరించింది. మల్కాజ్‌గిరిలో 114 మంది నామినేషన్లు దాఖలు చేయగా 77 తిరస్కరణకు గురయ్యాయి. మెదక్‌లో ఒక నామినేషన్ తిరస్కరణకు గురైంది. మెదక్‌లో 53, ఆదిలాబాద్‌లో 13, పెద్దపల్లిలో 49, కరీంనగర్‌లో 33, నిజామాబాద్‌లో 32, జహీరాబాద్‌లో 26, సికింద్రాబాద్‌లో 46, హైదరాబాద్‌లో 38, చేవెళ్లలో 46, మహబూబ్ నగర్‌లో 35, నాగర్ కర్నూలులో 21, నల్గొండలో 31, భువనగిరిలో 51, వరంగల్‌లో 48, మహబూబాబాద్‌లో 25, ఖమ్మంలో 41 నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు ఆమోదించినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఆదిలాబాద్‌లో 10, పెద్దపల్లిలో 14, కరీంనగర్‌లో 20, నిజామాబాద్‌లో 10, జహీరాబాద్‌లో 14, సికింద్రాబాద్‌లో 11, హైదరాబాద్‌లో 19, చేవెళ్ళలో 18, మహబూబ్ నగర్‌లో 7, నాగర్ కర్నూలులో 13, నల్గొండలో 25, భువనగిరిలో 10, మహబూబాబాద్‌లో 5, ఖమ్మంలో 4, వరంగల్‌లో 10 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.

## డేంజర్.. డేంజర్..! బయటకు రాకుండా ఉంటేనే బెటర్.. తెలంగాణ, ఏపీలో హీట్‌వేవ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి కాలు బయటపెట్టకండి. ఎందుకంటే, తెలుగురాష్ట్రాలకు రెడ్ వార్నింగ్ ఇచ్చింది వాతావరణశాఖ. మరో 3 రోజులపాటు ఎండలు మండిపోతున్నాయని హెచ్చరించింది ఐఎండీ.. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండ వేడికి జనాలు ఒక్కరి బిక్కిరి అవుతున్నారు. ఏప్రిల్ నెల నుంచి కొన్ని జిల్లాల్లో 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. తీవ్రమైన ఎండలకు తోడు వడగాల్పులు వీస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది.

దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు తెలంగాణలో నమోదవుతున్నాయి. శుక్రవారం దాదాపు 8 జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 డిగ్రీలు దాటింది. గత పదేళ్లలో ఏప్రిల్ నెల చివరి వారంలో ఒకేసారి ఇన్ని కేంద్రాల్లో ఈస్థాయి ఎండలు చూడటం ఇదే తొలిసారి. 45 డిగ్రీలు దాటిన కరీంనగర్, ములుగు, నల్గొండ, జగిత్యాల, యాదాద్రి, వరంగల్, వనపర్తి జిల్లాలకు రెడ్ వార్నింగ్ జారీ చేసింది వాతావరణశాఖ. జమ్మికుంట-45.6, మంథని-45.2, నిడదమానురు-45.2, కోల్వాయి-45.1, మాడుగలపల్లి-45.1, మర్యాల-45.1, వీణవంక-45.1, వెల్గటూరు-45.1, భద్రాచలం-44, హైదరాబాద్-42 గా నమోదైంది.. తెలంగాణలో మరో మూడు రోజులపాటు ఎండలు మండిపోనున్నాయి. వృద్దులు, పిల్లలు, వీధి వ్యాపారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు. వీలయినంతవరకూ ఓర్ఎస్, చలువ చేసే ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.

ఏపీలోనూ భానుడి ప్రతాపం రోజురోజుకూ పెరుగుతోంది. ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు కొనసాగుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పులతో జనం అల్లాడిపోతున్నారు. ఇవాళ 58 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 148 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇక నిన్న ఏపీలోని నంద్యాలజిల్లా చాగలమర్రిలో 45.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. తిరుపతిజిల్లా రేణిగుంటలో 45.7, కడపజిల్లా ఖాజీపేట, పార్వతీపురంమన్యం జిల్లా సాలూరులో 45.7, విజయనగరంజిల్లా గజపతినగరం, కర్నూలుజిల్లా కోడుమూరులో 44.8, అనంతపురంజిల్లా తాడిపత్రిలో 44.4, పల్నాడుజిల్లా మాచెర్లలో 44.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ప్రజలు వీలైనంతవరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని విపత్తుల సంస్థ అధికారులు సూచించారు. వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## తెలంగాణలో 3 పార్టీలు.. 51 మంది.. మహిళలు 12 శాతమే..

మొదటి పేజి తరువాయి

పట్నం సునీత తొలిసారి పోటీ చేస్తున్నారు. డీకే అరుణ 2019లో బరిలో దిగి ఓడిపోయారు. గతం కంటే తగ్గారు 2014లో 12 మంది మహిళలు తెలంగాణ నుంచి లోక్ సభకు పోటీచేశారు. వీరిలో బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత (నిజామాబాద్) ఉన్నారు. మిగిలిన వారు బీఎస్పీ, స్వతంత్రులు. ఇక 2019లో కల్వకుంట్ల కవిత సహా 25 మంది బరిలో దిగారు. మాలోత్ కవిత, రేణుకా చౌదరి (ఖమ్మం-కాంగ్రెస్), డీకే అరుణ (మహబూబ్ నగర్ - కాంగ్రెస్), బంగారు శ్రుతి (నాగర్ కర్నూల్) పోటీ చేశారు. ఇతర పార్టీలు, స్వతంత్రులను కలుపుకొంటే మొత్తం 25 మంది పోటీ చేశారు. కానీ, ఇప్పుడు ప్రధాన పార్టీల నుంచి ఆరుగురు లక్ ను పరీక్షించుకుంటున్నారు. నామినేషన్ల ఉప సంహరణ తర్వాత అసలు ఎందరు బరిలో ఉన్నారనేది తెలుస్తుంది. కొసమెరుపు: జాతీయ స్థాయిలో చూస్తే.. బీజేపీ 16 శాతం మహిళలకు, కాంగ్రెస్ 13 శాతం మహిళలకు టికెట్లిచ్చాయి. ఏపీలో ఈ రెండు పార్టీలు ఇద్దరేసి మహిళలను పోటీకి నిలిపాయి. తెలంగాణలో బీజేపీ ఇద్దరికి, కాంగ్రెస్ ముగ్గురికి టికెట్లిచ్చాయి.

### చంద్రబాబులాగా నేనేమీ బడాయిలు చెప్పడంలేదు...

# మీరే మార్కులు వేయండి

మొదటి పేజి తరువాయి

కొత్తగా ఏడు వ్యవస్థలు అందుబాటులోకి తీసుకురాగలిగాడు అని వివరించారు. గ్రామ/వార్డు సచివాలయాలు, 60-70 ఇళ్లకు ఒక వాలంటీరు, నాడు-నేడు పథకంతో రూపురేఖలు మారిన ప్రభుత్వ పాఠశాల, అందులో ఇంగ్లీషు మీడియం చదువులు, రైతన్నల కోసం ఆర్బీకే వ్యవస్థలు, విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య సురక్ష సేవలు, మహిళా పోలీస్, ఓ డిజిటల్ లైబ్రరీ, ఫైబర్ గ్రిడ్ వంటివి ఈ 58 నెలల కాలంగా సాకారం చేశాం అని సీఎం జగన్ వివరించారు. ఈ వ్యవస్థలన్నీ ఇలాగే కొనసాగాలంటే, నా పాలన బాగుందంటే మన పార్టీకి ఓటేయండి అని పిలుపునిచ్చారు. ఇప్పుడు అందిస్తున్న అమ్మఒడి, ఆసరా, చేయూత, పెన్షన్ పథకాలన్నీ అందాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని అన్నారు. "మనది ఇంటింటా కనిపించే అభివృద్ధి. మరి చంద్రబాబుది కేవలం ఈనాడు, ఈటీవీ, ఏబీఎన్, టీవీ5లో మాత్రమే కనిపిస్తుంది. అందరూ ఆలోచించాలి. చంద్రబాబుకు ఓటేస్తే ప్యాకేజి స్టార్ కు ఇంత, ఈనాడు రామోజీరావుకు ఇంత, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణకు ఇంత, టీవీ5 నాయుడికి ఇంత... వీళ్లందరికీ నేరుగా డీబీటీ! దత్తపుత్రుడికి ఇంత, వదినమ్మకు ఇంత అంటూ వీరందరికీ మనీ ట్రాన్స్ ఫర్!... జన్మభూమి కమిటీలకు పేటీఎం! దీనిపై అందరూ ఆలోచించమని కోరుతున్నా. మీ జగన్ బటన్ నొక్కితే నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాలోకి నగదు చేరుతుంది. అదే చంద్రబాబు నొక్కితే తన పెత్తందారీ మిత్రుల ఖాతాల్లోకి చేరుతుంది. ఇదే రాష్ట్రం... ఇదే బడ్జెట్! అప్పులు కూడా అప్పటికన్నా ఇప్పుడే తక్కువ... గ్రోత్ రేట్ కూడా పెరిగింది. మీ బిడ్డ ఎలా బటన్లు నొక్కగలిగాడు... కనీవినీ ఎరుగని విధంగా మీ బిడ్డ ఇన్ని స్కీములు ఎలా ఇవ్వగలిగాడు... నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి రూ.2.70 లక్షల కోట్లు ఎలా వేయగలిగాడు అని ఆలోచించమని ప్రజలను కోరుతున్నా. ఈ డబ్బంతా చంద్రబాబు పాలనలో ఎవరి జేబుల్లోకి వెళ్లిందో ఓసారి గమనించాలి. ప్రలోభాలు, మోసాలతో వస్తున్న చంద్రబాబుకు ఓటేసి ప్రజలు మోసపోవద్దని కోరుతున్నా" అంటూ సీఎం జగన్ ప్రసంగించారు.

### ఢిల్లీలో కాంగ్రెస్‌కు భారీ షాక్..

## ఎన్నికల వేళ ఢిల్లీ చీఫ్ అర్విందర్ సింగ్ లవ్లీ రాజీనామా

పార్టీలో తాను 'దివ్యాంగుడి'లా మారానని లవ్లీ ఆవేదన

పార్టీ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి దీపక్ బబారియాతో విభేదాలే కారణం

ఆప్‌తో పొత్తుపై రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత ఉందని వ్యాఖ్య

రాజీనామా లేఖను పార్టీ చీఫ్ ఖర్గేకు పంపిన లవ్లీ

ఢిల్లీ: కేంద్రంలో ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని సర్వశక్తులు ఒడ్డుతున్న కాంగ్రెస్‌కు ఢిల్లీలో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ ఢిల్లీ చీఫ్ అర్విందర్ సింగ్ లవ్లీ పదవికి రాజీనామా చేశారు. పార్టీ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి దీపక్ బబారియాతో పొసగకపోవడమే ఇందుకు కారణమని తెలిసింది. తన రాజీనామా లేఖను పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు పంపారు. పార్టీలో తాను 'దివ్యాంగుడి'లా మారానని, పార్టీ ఢిల్లీ చీఫ్‌గా కొనసాగలేనని పేర్కొన్నారు. తన రాజీనామాకు పలు కారణాలు ఉదహరించిన ఆయన ఢిల్లీ వ్యవహారాల్లో బబారియా జోక్యాన్ని చాలామంది నేతలు వ్యతిరేకిస్తున్నట్టు చెప్పారు. బబారియాను వ్యతిరేకిస్తున్న అసంతృప్త నేతలను బహిష్కరించాలన్న ఒత్తిడి తనపై విపరీతంగా ఉందని లవ్లీ పేర్కొన్నారు. అలాగే, ఆప్‌తో పొత్తుపై రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్టు చెప్పారు.

## గోమాంసం వినియోగాన్ని అనుమతించడమే కాంగ్రెస్ లక్ష్యం..



ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో లక్ష్యంగా ఉత్తరప్రదేశ్ సీఎం, బీజేపీ అగ్రనేతల్లో ఒకరైన యోగి ఆదిత్యనాథ్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గోమాంసం వినియోగాన్ని అనుమతించడమే లక్ష్యంగా పెట్టుకుందని సీఎం ఆరోపించారు. విపక్షాల ఇండియా కూటమి గోమాంసాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఆవును పవిత్రంగా భావిస్తున్న దేశంలోని హిందూ సమాజం గోమాంస వినియోగానికి పూర్తిగా దూరం జరిగిందని యోగి అన్నారు. ఈ విషయంలో ముస్లింలకు మినహాయింపులు ఇవ్వాలనే కాంగ్రెస్ ప్రయత్నం అందరికీ ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం యోగి ఆదిత్యనాథ్ మీడియాతో మాట్లాడారు. అంతకుముందు శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో కూడా గోమాంసం వినియోగంపై ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీలకు గొడ్డు మాంసం తినే హక్కును కల్పించాలని కోరుకుంటోందని అన్నారు. జంతు వధకు సంబంధించి ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికే కఠినమైన చట్టాలు ఉన్నాయని, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.5 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని ఆయన ప్రస్తావించారు. కాగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 2020లో గోవధను నిషేధిస్తూ ఆర్డినెన్స్‌ను రూపొందించింది. అనంతరం దానిని చట్టంగా మార్చిన విషయం తెలిసిందే.

# నిన్న సీఎం జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోపై విపక్షాల విమర్శలు...

మొదటి పేజి తరువాయి



మేనిఫెస్టోకు కట్టుబడి ఉండడం జగన్ కు మాత్రమే సాధ్యమని అన్నారు. మేనిఫెస్టో ప్రకటించడమే కాకుండా, అందులో 99 శాతం అమలు చేయడం సాధారణమైన విషయం కాదన్నారు. దాంతో ఈసారి ఎన్నికల మేనిఫెస్టోపై చాలా అంచనాలు ఉన్నాయని తెలిపారు. జగన్ కొత్తగా ఏం చెబుతారు అని కూడా చాలామంది ఎదురుచూశారని వివరించారు. నిన్న జగన్ విడుదల చేసిన వైసీపీ మేనిఫెస్టోపై రాష్ట్రంలో చర్చలు జరుగుతున్నాయని సజ్జల పేర్కొన్నారు. "మేం అధికారంలోకి రాగానే ఈ తాయిలాలు ఇస్తాం అంటూ హామీలు కుమ్మరించే పత్రం మేనిఫెస్టో అనిపించుకోదు. ఆ మాత్రం దానికి ఓ పత్రికా ప్రకటన ఇచ్చినా సరిపోతుంది. ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం ఏ విధంగా ముందుకు పోతుంది అనే దాంట్లో మాకు ఉన్న స్పష్టతను చెప్పడమే మేనిఫెస్టో లక్ష్యం. ఆ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది కాబట్టే ఇవాళ అందరి చేతుల్లో వైసీపీ మేనిఫెస్టో ఉంది. జగన్ ఎన్నికలకు ముందు ఏం చెప్పారో, అధికారంలోకి వచ్చాక అదే చేయడంతో ఇది కదా మేనిఫెస్టో అని ప్రజల్లో వైసీపీపై ఓ నమ్మకం కలిగింది. అందుకే నిన్నటి మేనిఫెస్టోకు ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, నిన్నటి మేనిఫెస్టోలో కొత్తగా ఏమీ లేకపోవడం పట్ల పలువురు పలు రకాలుగా అనుకోవచ్చు. అసలు ఈ మేనిఫెస్టోలో ఏమీ లేదు, అంతా డొల్ల అని తీసిపారేసే చంద్రబాబునాయుడు వంటి వారు కూడా ఉంటారు. నిన్న మేనిఫెస్టో ప్రకటిస్తుండగానే, మొక్కుబడిగా ఏమేం తిట్టాలో అన్నీ తిట్టారు. చంద్రబాబు తాను సభ్యసమాజంలో ఉన్నాడో లేదో తెలియదు కానీ, జగన్ మోహన్ రెడ్డీ... నిన్ను చంపేస్తే ఏమవుతుంది అంటున్నాడు. మొన్న ఓ మీటింగ్ లో రాయి తీసుకుని కొట్టండి అనగానే, అదే రోజు సాయంత్రం జగన్ పై రాయితో కొట్టారు. చంద్రబాబు మాట్లాడే మాటలు సభ్యసమాజంలో ఉండదగిన విధంగా లేవు. రేపు ఎన్నికల్లో ప్రజలు దీనిపై తీర్పునిస్తారు. వందలకొద్దీ హామీలు గుప్పించిన చంద్రబాబు... జగన్ 750 హామీలు ఇచ్చాడని అంటున్నారు... ఆయనకు తలలో చిప్ ఉందో, పోయిందో అర్థం కావడంలేదు. 2014కి ముందు మేనిఫెస్టో పేరుతో 600కి పైగా హామీలు ఇచ్చింది చంద్రబాబే. 10 నిమిషాల్లోనే ఆ మేనిఫెస్టోను వెబ్ సైట్లోంచి తీసేశారు. ఎవరితో అయితే పొత్తు పెట్టుకున్నాడో, ఆ రోజు కూడా వాళ్లతోనే పొత్తుపెట్టుకున్నాడు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ప్రజలంతా చూశారు. రూ.87 వేల కోట్ల రుణమాఫీ అని చెప్పి ఆయన చేసింది ఐదేళ్లలో రూ.13 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల మధ్యనే. ఇక్కడే చంద్రబాబుకు జగన్ కు ఉన్న తేడా స్పష్టమవుతుంది. జగన్ ఏం చెబితే అంతవరకు కచ్చితంగా చేస్తారు... అంతకంటే ఎక్కువగా చేసే అవకాశం ఉంటే తప్పకుండా చేస్తారు. మేనిఫెస్టో అంటే ఇలా ఉండాలా...? లేక, ఎన్నికలకు ముందు మూడ్నాలుగు నెలల నుంచి ఊదరగొట్టి, మిమ్మల్ని అందలం ఎక్కిస్తామనేలా మేనిఫెస్టోలు ఉండాలా? ఎవరేంటనేది రేపు ఎన్నికల్లో ప్రజలు నిర్ణయిస్తారు" అంటూ సజ్జల వ్యాఖ్యానించారు.

# 400 స్థానాల్లో గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర



హైదరాబాద్: 400 లోక్ సభ స్థానాల్లో గెలిస్తే ఎవరి అవసరం లేకుండా రిజర్వేషన్లను రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. 2025తో ఆరెస్సెస్‌ను స్థాపించి వందేళ్లవుతుందన్నారు. ఈలోగా భారత్‌ను రిజర్వేషన్ రహిత... హిందూదేశంగా మార్చాలని ఆరెస్సెస్ ఎప్పుడో చెప్పిందన్నారు. ఇందుకోసమే బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బలహీనవర్గాలపై మోదీ, అమిత్ షా సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. అరెస్సెస్ భావజాలం... మనువాదభావజాలం కోసం బీజేపీ 400 సీట్లు కోరుతోందని మండిపడ్డారు. రిజర్వేషన్లను రద్దు చేసి హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుటిలయత్నమన్నారు. బీసీ రిజర్వేషన్లు పెరగాలంటే జనాభా లెక్క కావాలని... అందుకు కాంగ్రెస్ సిద్ధమన్నారు. కానీ ఏదో రకంగా రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కాంగ్రెస్ ప్రశ్నలకు మోదీ, అమిత్ షాలు సమాధానం చెప్పడం లేదన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. కేసీఆర్ కూడా రిజర్వేషన్ల రద్దు అంశంపై మాట్లాడటం లేదన్నారు. జైల్లో ఉన్న బిడ్డ కోసం బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి, పోవాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి సాక్షిగా చెబుతున్నానని... పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తానని పునరుద్ఘాటించారు. హరీశ్ రావులాంటి వ్యక్తులు రాజీనామా చేస్తే పీడ పోతుందన్నారు.

### ఫార్మా కంపెనీ అగ్నిప్రమాదంలో ఆరుగురి ప్రాణాలు కాపాడిన బాలుడికి సీఎం రేవంత్ రెడ్డి సన్మానం

గత శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని ఓ ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం

ప్రమాద సమయంలో కంపెనీలో 50 మంది కార్మికులు

కొందరు కిటికీల్లోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్న వైనం

ధైర్యంగా భవనంపైకి ఎక్కి తాడు కట్టిన బాలుడు సాయిచరణ్

తాడు పట్టుకుని బయటికి వచ్చిన మిగిలిన కార్మికులు



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా నందిగామలో గత శుక్రవారం నాడు ఓ ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో 50 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. వారిలో చాలామంది కిటికీల్లోంచి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. కొందరు బయటికి రాలేక చిక్కుకుపోగా, ఓ బాలుడి సమయస్ఫూర్తి వారిని కాపాడింది. నందిగామకు చెందిన సాయిచరణ్ అనే బాలుడు ఎంతో సాహసోపేతంగా ఫార్మా కంపెనీ భవనంపైకి ఎక్కి తాడు కట్టడంతో, ఆ తాడును పట్టుకుని ఆరుగురు కార్మికులు సురక్షితంగా బయటికి రాగలిగారు. బాలుడు సాయిచరణ్ ను పోలీసులు, అగ్నిమాపకసిబ్బంది, ఇతరులు ఎంతగానో అభినందించారు. కాగా, సాయిచరణ్



సాహసానికి సంబంధించిన సమాచారం తెలంగాణకు సీఎంవోకు కూడా చేరింది. నేడు ఆ బాలుడ్ని తన కార్యాలయానికి పిలిపించిన రేవంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. బాలుడి తల్లిదండ్రులతోనూ రేవంత్ మాట్లాడారు. కార్మికులను కాపాడడంలో ప్రదర్శించిన తెగింపు వివరాలను రేవంత్ రెడ్డి బాలుడు సాయిచరణ్ ను అడిగి తెలుసుకున్నారు. బాలుడి ధైర్యసాహసాల పట్ల సీఎం ముగ్ధుడయ్యారు.

## జగన్ కు భాస్కర్ అవార్డు ఇవ్వాలి

సీఎంను తాకిన గులకరాయి చాలా స్పెషల్ అంటూ వ్యంగ్యం

అలాంటి రాళ్లతో రోడ్లు వేస్తే అద్భుతంగా ఉంటాయన్న యువనేత

మంగళగిరి మండలంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో వ్యాఖ్యలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అద్భుతమైన నటుడని, సినిమాల్లో నటిస్తే ఆయనకు భాస్కర్ అవార్డు కచ్చితంగా వస్తుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. ఈమేరకు ఆదివారం మంగళగిరి మండలంలోని నీరుకొండలో యువనేత రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. జగన్ నటన గురించి రాజమౌళికి ఫోన్ చేసి చెబుతానని, భాస్కర్ అవార్డు అందుకునే స్థాయిలో నటిస్తున్న జగన్ తో ఓ సినిమా చేయాలని కోరతానని అన్నాడు. దీంతో అక్కడున్న జనంలో నవ్వులు విరిసాయి. జగన్ ను తాకిన ఆ గులకరాయికి మ్యాజిక్ వచ్చని వ్యంగ్యంగా విమర్శించారు. తొలుత జగన్ ను తాకిన ఆ గులకరాయి అక్కడితో ఆగక పక్కనే ఉన్న వెల్లంపల్లికి తాకిందని, ముందు ఎడమ కంటికి తాకి ఆపై తలచుట్టూ తిరిగి కుడికన్నును కూడా గాయపరచడం మ్యాజిక్ కాక మరేమిటని ప్రశ్నించారు. ఈ ఘటనలో సీఎం జగన్ తో పాటు వైసీపీ నేతలు బిల్డప్ ఇచ్చారంటూ లోకేశ్ సెటైరికల్ గా స్పందించారు.

రచ్చబండలో ప్రజల సమస్యలు వింటూ..

నీరుకొండలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో యువనేత లోకేశ్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తమకు కౌలు డబ్బులు సక్రమంగా అందడంలేదని రైతులు వాపోయారు. రాజధానిలో పింఛన్ డబ్బులు కూడా సకాలంలో అందడంలేదన్నారు. దీంతో లోకేశ్ స్పందిస్తూ.. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజధానిలో పేదలకిచ్చే రూ.5 వేల పింఛన్ పథకం కొనసాగిస్తామని, ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న అసైన్డ్ రైతుల పింఛన్ ను వడ్డీతో సహా చెల్లిస్తామని లోకేశ్ వివరించారు.

## పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏ సాంబ, కార్యవర్గ సభ్యునిగా జె గణేష్ ఎన్నిక



ఇల్లందు **(గౌతమ్ న్యూస్ ):** శనివారం రోజు కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ (కా...జార్జి, జేసిఎస్ నగర్) నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్యు) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో 15 మందితో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గంలోకి ఇద్దరికి చోటు దక్కింది. జిల్లా నుండి రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఏ సాంబ కార్యవర్గ సభ్యునిగా జె గణేష్ ఎన్నికైనారు. కౌన్సిల్ లో గత ఉద్యమ కార్యక్రమాలను చర్చించి భవిష్యత్ కార్యక్రమలకై కౌన్సిల్ పలు తీర్మానాలు ఆమోదించింది.

## రెచ్చిపోతున్న మట్టి మాఫియా





నల్లబెల్లి **(గౌతమ్ న్యూస్ ):** చెరువులో మట్టి అక్రమ రవాణా వందలాది ట్రాక్టర్లతో తరలింపు పట్టించుకోని అధికారులు మండలంలో ఈ ఏడాది వర్షాలు ఆశించినంత లేకపోవడంతో చెరువుల్లో నీరు చేరలేదు ఇదే అదునుగా స్థానిక అధికారులు ట్రాక్టర్ల యజమానులు కుమ్మక్కై చెరువుల్లో మట్టి తవ్వకాలు చేస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా యంత్రాలతో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు చేపట్టి వందలాది ట్రాక్టర్లతో తరలిస్తున్నారు ట్రాక్టర్ లోడ్ 1000కి మించి సొమ్ము చేసుకుంటున్నారు మట్టి తవ్వకాలతో చెరువులు ధ్వంసం అవుతున్నాయి దీనివల్ల సాగునీటికి రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు అటువైపుగా చూడకపోవడం పై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టి అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతి లేకుండా తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మట్టి మాఫియా బరితెగించింది ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రాత్రి సమయాల్లో జోరుగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు ఇప్పటికే లక్షల విలువైన మట్టిని తవ్వేశారు ఈ తతంగం అధికారులకు తెలిసే జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో భావనుకుంట చెరువు రేలకుంట చెరువు హర్షణ పల్లి రేలగుంట మట్టిని అక్రమంగా తరలిస్తే రెవెన్యూ ఇరిగేషన్ మైనింగ్ అధికారులు ఎవరు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు . కొందరు మట్టి మాఫియా రెచ్చిపోయి ట్రాక్టర్ ద్వారా మట్టిని తరలించి పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి మట్టి తవ్వకాలను ఎవరైనా అడ్డుకుంటే వారిని బెదిరించి భయాందోళనకు గురి చేస్తున్నారు. రెవెన్యూ ఇరిగేషన్ మైనింగ్ అధికారులు ఎవరు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు చెరువు పై యాజమాన్యం ఉన్న ఇరిగేషన్ అధికారులు అక్రమ తవ్వకాలను అడ్డుకోవాల్సిన మైనింగ్ అధికారులు సైతం అక్రమార్కులు అడిగినంత ముట్టు చెప్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది అందుకే వారు అటువైపు రావడంలేదని ఆరోపణలు ఉన్నాయి.

## గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా వస్తున్నాయని జాగ్రత్తలు పాటించాలని రానున్న నెల రోజులు జాగ్రత్తలు పాటించకపోతే అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉంటుంది అంటున్నా

### వైద్యులు డాక్టర్ ప్రియాంక



అన్నపురెడ్డిపల్లి, **(గౌతమ్ న్యూస్ ):** కొద్ది రోజులుగా మండల వ్యాప్తంగా భానుడు భగ భగ మంటున్నాడు. ఉదయం 10:30 గంటలు దాటితే రోడ్డుపై జనసంచారం పలచబడుతోంది. 12.30 గంటలు దాటితే వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. కొద్ది రోజులుగా మండలం లో రోజు వారీ ఉష్ణోగ్రత 40 నుంచి 42 డిగ్రీలు రోజువారీ వేడి గాలులు మాత్రం తగ్గడంలేదు. వడదెబ్బకు గురై ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య రోజు రోజు కూ పెరుగుతోంది. మండల కేంద్రం లో మధ్యాహ్నం అయితే చాలు జనసంచారం లేక వెలవెలబోతున్నాయి. మొత్తంమీద ఎండ వేడికి సాధారణ జనం అల్లాడిపోతున్నారు. రానున్న నెల రోజులు జాగ్రత్తలు పాటించకపోతే అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉంటుంది అంటున్న వైద్యులు గత కొన్ని రోజులుగా ఎండలు తీవ్రంగా వస్తున్న వేల మండల వైద్యా అధికారి డాక్టర్ ప్రియాంక మిడియ తో మాట్లాడుతూ. ప్రజలు అత్యవసరమైతేనే తప్ప ఇంటి నుంచి బయటకు రాకుండా ఉండాలని ఒకవేళ తప్పని పరిస్థితుల్లో రావలసి వస్తే తలకు టోపీ లేదా కండువ లాంటివి పెట్టుకొని రావాలని సూచించారు. అలాగే ఒక మనిషి రోజు కీ వచ్చేసి ఆరు లిటర్ల నీరు త్రాగాలి అని తెలియపరిచారు. ముఖ్యంగా రోగులు, చిన్నపిల్లలు, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు బయటకు రాకుడదు అని చెప్పారు. సాధ్యమైనంత వరకు కొబ్బరి నీరు మజ్జిగ తాగుతూ ఉండాలి అని పేర్కొన్నారు. వడ దెబ్బ కు గురైనా రోగుల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్రగుంట లో ప్రతేక బెడ్లు, మందులు ఏర్పాటు చేయడం జరిగింది. అని సూచించారు.



## కోలా అర్పిత ర్యాంకు తూప్రాన్ మండలంకు గర్వకారణం...

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుడ్డ భాగ్యరాజ్...





మెదక్, **(గౌతమ్ న్యూస్ ):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం నర్సంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లిబియా నాయక్ తాండ లో ఐఏఎస్ సాధించిన కోలా అర్పిత 639 రాష్ట్ర ర్యాంకు సాధించిన ఘనత మన తూప్రాన్ మండలం కు చాలా గర్వకారణం ఈరోజు కోలా అర్పితను ఆర్ఎంపీల పీఎంపీల అధ్యక్షులు డాక్టర్ అప్సర్ మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ గ ఆధ్వర్యంలో ఐఏఎస్ కోలాఅర్పిత ను ఘనంగా సన్మానించుకోవడం మరియు శుభాకాంక్షలు తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో అర్పిత తండ్రి అమర్ సింగ్, ఎస్సీ ఎస్టీ ఓబీసీ స్టేట్ అధ్యక్షుడు నరసింహులు నాయక్,విశ్వనాథ్. మహేష్ యాదవ్,బిక్కునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎన్నికల సమన్వయకర్తగా రొండా మల్లారెడ్డి



నర్సాపూర్**(గౌతమ్ న్యూస్ ):** మెదక్ పార్లమెంట్ పరిధి నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ లోక్ సభ ఎన్నికల సమన్వయకర్త ( కోఆర్డినేటర్ ) గా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ సేవకుడు, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ రొండా మల్లారెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపిక చేసి నియమించారు. ఈ సందర్భంగా రొండా మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం తన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లు తనను నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించినందుకు రొండా మల్లారెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి, మహేష్ కుమార్ గౌడ్ లకు ఆదివారం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో అందరి నాయకులను కలుపుకొని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మల్లారెడ్డి తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు ఆ పార్టీ అధిష్టానం పావులు కదుపుతోంది. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, యువకిశోరం, రాహుల్ గాంధీ ఆదేశాలతో టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి తెలంగాణ ప్రజలకు 6 గ్యారంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఈ 6 గ్యారంటీ హామీలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేయగా, మరో గ్యారెంటీ అయిన రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కాగా, పార్లమెంటు ఎన్నికల కోడ్ అడ్డువచ్చి రుణమాఫీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ ఆరో గ్యారెంటీ అమలు ఎందుకు ఆగిపోయిందో అనే విషయాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు విడమర్చి చెప్పి, వివరించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర మొత్తం కాంగ్రెస్ నాయకగణంపై ఉన్నదని ఈ అంశాన్ని ప్రజల్లోకి చొచ్చుకుపోయేలా చేయాలని కాంగ్రెస్ ఢిల్లీ హైకమాండ్ రాష్ట్ర నేతలకు గుర్తు చేసినట్లు సమాచారం. అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికలలో పార్టీలో ఎక్కడ కూడా అంతర్గత విభేదాలకు తావు లేకుండా, ఎన్నికల్లో నాయకులకు, కేడర్ కు సమన్వయ లోపం రాకుండా తెలంగాణ రాష్ట్రం మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమన్వయకర్తలను నియమించారు.

# మాయమైపోతున్న మానవ హక్కులు!!

## నేటికీ వీడని జాడ్యం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** భూమిపై పుట్టిన ప్రతి మనిషి స్వతంత్రంగా జీవించేందుకు కొన్ని హక్కులు ఉంటాయి కానీ అనేక సందర్భాల్లో రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ మానవుని హక్కులను మంట కలుపుతున్నారని విమర్శలు వస్తున్నాయి, దీనివల్ల మానవుని హక్కులు రోజురోజుకు మాయమైపోతున్నాయని చెప్పవచ్చు, శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేటికీ కుల, మత, వర్గ ,లింగ ,జాతి, వెంటాడుతుంది, 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసింది అప్పటినుంచి ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న జాతీయ మానవ హక్కుల దినోత్సవం మొక్కుబడిగా జరుపుకోవడం చేతులు దులుపుకోవడం సర్వసాధారణమైంది ఈ నేపథ్యంలో మానవ హక్కుల చట్టానికి 1993 అక్టోబర్ 12న ఆనాటి భారత ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు మానవ హక్కుల పరిరక్షణ చట్టాన్ని ఆమోదించారు, కానీ ఆనాటి నుంచి నేటి వరకు దేశంలో రాష్ట్రాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో సాటి మనిషిని మనిషిలా చూడకుండా వివక్షత చూపిస్తున్నారని విమర్శలు




వస్తున్నాయి, శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందిన ఈ దేశంలో ఈ ఆధునిక యుగంలో నిరంకుశ పాలకులు ప్రభుత్వాలు తమ ప్రజల మానవ హక్కులను హరించడం పరిపాటిగా మారింది జరుగుతున్న దురాగాతాలను అరికట్టడానికి మానవ హక్కుల రక్షణ చట్టం ఉన్నప్పటికీ అలాంటి చట్టాలు హక్కులు చుట్టాలుగా మారిపోతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు, దేశంలో ఏ వ్యక్తి




అయినా స్వేచ్ఛగా బతికే హక్కు ఉన్నప్పటికీ అతని హక్కులను భంగం కలిగించే విధంగా వివిధ రకాల హింసలతో మానవుని చిత్రహింసలకు గురి చేస్తున్నారు , తప్పు చేసిన వ్యక్తికి చట్ట ప్రకారంగా శిక్షించాలి కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడిన జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసే హక్కు ఉంది వెంటనే కమిషన్ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలి అత్యాచార ఘటనలు కులం మతం, జాడ్యం వెంటాడుతుంది సంఘసంస్కర్తల కృషి వల్ల మానవ హక్కుల ఉద్భవించాయి, వెట్టి చాకిరి బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ నిర్బంధం లేని జీవితం స్వేచ్ఛగా పర్యటించే హక్కు భావా ప్రకటన స్వాతంత్రపు హక్కు ఒంటి అంశాలలో మనుషులకు నష్టం జరిగితే అవమానం జరిగిన జాతీయ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించవచ్చు ప్రపంచంలో అన్ని ప్రాంతాలకు చెందిన చట్టపరమైన అంశాలలో సాంస్కృతిక వ్యవహారాలలో వేరువేరు నేపథ్యంలో ప్రతినిధులు కలిసి రెండు సంవత్సరాల కాలంలో మానవ హక్కులను రూపొందించారు, మానవ హక్కులను పరిరక్షించడం జైలలో మగ్గుతున్న ఖైదీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, మనిషి హక్కులను కాల రాస్తే జరిగే పరిణామాలు ప్రతి ఒక్కరు తెలుసుకునే ఆవశ్యకత ఎంతైనా ఉంది ఇప్పటికైనా మానవ హక్కుల చట్టం పైన ప్రజలకు పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని అప్పుడే ప్రతి మనిషి స్వేచ్ఛగా జీవించే అవకాశాలు ఉంటాయని పలువురు కోరుతున్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు ఆంధ్ర ప్రదేశ్ మనోహక్కుల కమిషన్ గా ఉన్న కార్యాలయం 2019లో తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కార్యాలయంగా రూపాంతరం పొందింది రెండు రాష్ట్రాల పునర్విభజన చట్టంలోని అంశం ప్రకారం రాష్ట్రాల విభజన జరిగిన తర్వాత తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక మానవ హక్కుల కమిషన్ ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు వెట్టిచాకిరితోపాటు కుల వివక్షత చిత్రహింసలకు, అవమానాలకు గురవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ముఖ్యంగా మానవ హక్కుల కమిషన్ తక్షణమే ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అప్పటివరకు ఈ వివక్షత వర్గ




బేధం , కులం బేధం ప్రాంతం దేశం వంటి అనేక అవమానాలకు గురికాక తప్పదని పలువురు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు,

# మండలంలో చర్చనీయాంశంగా భూభాగోతం



నల్లబెల్లి**(గౌతమ్ న్యూస్ ):** డబ్బులు ఇవ్వకుండా పట్టా చేసుకున్న భూ కబ్జా పట్టాదారుల బాగోతం రోజుకో మలుపు తిరగడంతో తిరిగి పట్టా చేసేందుకు సిద్ధమైన నకిలీ పట్టాదారులు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి మండలంలోని శనిగరం శివారు నల్లబెల్లి గ్రామానికి చెందిన సాదం ఐలుకొమురు కు వారసత్వంగా 2018లో రెవెన్యూ అధికారులు 37 గుంటలకు గాను సర్వేనెంబర్ 33/%ఖ%/3 లో 17 గుంటలకు పట్టాదారు పాస్ పుస్తకం %ు% 2207010664 ఖాతా నెంబరు 807 గల పట్టా పొందియున్నాడు .పట్టాదారుడైన సాదం ఐలు కొమురు సోదరుడైన సాదం కుమారస్వామి భార్య మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాధ కాకూడదనే ఉద్దేశంతో నల్లబెల్లి గ్రామపంచాయతీలో 2020 జూన్ మాసంలో ఐలు కోమురు చెందిన భూమి ముగ్గురు పిల్లలకు చెందేటట్లు గ్రామ సర్పంచ్ సమక్షంలో ఐలు కొమూరుతో పాటు తల్లి సాధం లచ్చమ్మలు కాగితం రాసి ఇచ్చినారని ప్రచారం సాగిందని తెలిపారు. కానీ భూమిపై కన్నేసిన నల్లబెల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులైన చింతకింది శ్రీహరి వైనాల వీరాస్వామి దుగ్గొండి మండలంలోని చంద్రాయపల్లి గ్రామానికి చెందిన గోపగాని కుమారస్వామి తొ ముగ్గురు కలిసి మూడు భాగాలుగా ఎలాంటి కొనుగోలు పత్రాలు లేకుండానే రెవెన్యూ కార్యాలయంలో పట్టా చేసుకున్నారు. సర్వే నెంబరు 33/ఎ /3 లో గొపగాని కుమారస్వామి 12 గుంటలు వై నాల వీరస్వామి ఎనిమిది గుంటల భూమి సర్వే నెంబర్ 35 /ఎ/2 లో చింతకింది శ్రీహరి 10.50 గుంటల భూమిని వారి పేర్లపై పట్టాలు చేసుకున్నారు పట్టాలు చేసుకున్న సంగతి తెలుసుకున్న తల్లి లేని ముగ్గురు పిల్లలు కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డు మీదకి రావడంతో అసలు విషయం మండలంలో వెలుగు చూసింది .అప్పటికే నకిలీ పట్టాదారులు కొంతమందికి పట్టాలు చేసి సొమ్ము చేసుకుని చేతులు దులుపుకున్నారని గ్రామస్తులు వాపోయారు భూకబ్జాల బాగోతంపై అధికారులు విచారణ చేపట్టడంతో అక్రమంగా పట్టాలు చేసుకున్న ముగ్గురు వ్యక్తులు చింతకింది శ్రీహరి, వైనాల వీరస్వామి ,గోపగాని కుమారస్వామి అధికారుల ముందు అప్రూవల్ గా మారి ఐ లు కొమూరు భూమిని ఎలాంటి డబ్బులు ఇవ్వకుండానే పట్టా చేసుకున్నామని ఒప్పుకొని తిరిగి పట్టా చేస్తామని ఒప్పుకున్నట్లు మండలంలో జోరుగా ప్రచారం సాగుతుంది. అక్రమంగా పట్టా చేస్తున్న ముగ్గురు వ్యక్తులు మరి కొంతమంది పట్టాలు చేసుకునే వారి దస్తావేజులు ఎలా చెల్లుబాటు అవుతాయని పలురు. చర్చించుకుంటున్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆర్. రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

### సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం విద్యానగర్ కాలనీ రాష్ట్ర రెవెన్యూ శాఖ, సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి మిత్రపక్షాల ఉమ్మడి బహిరంగ సభలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు తాళ్లూరి బ్రహ్మయ్య అధ్యక్షత వహించిగా సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి





ఎస్.కే సాబీర్ పాష పాల్గొని మాట్లాడుతూ సిపిఐ సిపిఎం టీజేఎస్ బలపరిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘు రామ్ రెడ్డి (ఆర్ ఆర్ ఆర్) కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, లేనియెడల దేశంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ, అమిత్ షాల నాయకత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ పౌర హక్కులను కాలరాస్తూ దళితుల పట్ల మరీ ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పరిరక్షణ కోసం భారత రాజ్యాంగ పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని, అది ప్రతి పౌరుడు తమ హక్కుగా భావించి తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పోదేం వీరయ్య, జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు,ఆళ్ళమురళి, తూము చౌదరి, ఎడవల్లి కృష్ణ, కోనేరు చిన్ని, బాలసాని లక్ష్మి నారాయణ, దేవి లక్ష్మి ప్రసన్న,జె.వి.ఎస్ చౌదరి, ఎండి రజాక్ సిపిఐ జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, గనిగల వీరస్వామి, వి మల్లికార్జున్ రావు,కె. జములయ్య, కె. రత్నకుమారి, ఎస్.కె ఫయుం, బరిగెల భూపేష్, ఎస్.కె ఖయ్యూం, రసూల్, అన్నవరం సిపిఎం జిల్లా నాయకులు కాసాని ఐలయ్య, అన్నవరపు వెంకటేశ్వర్లు, లిక్కి బాలరాజు, రమేష్ టీజేఎస్ జిల్లా నాయకులు మల్లెల రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని డిజిల్ ఆటో సంఘ సభ్యుల తీర్మానం...

**తీర్మాన పత్రాన్ని కాంగ్రెస్ నాయకుడు షాకీర్ కు అందించిన ఆటో సంఘ సభ్యులు..**



మెట్టుపల్లి **(గౌతమ్ న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని కోరుకుంటూ ఆదివారం పాత బస్టాండ్ డీజిల్ ఆటో సంఘ యూనియన్ 100 మంది సభ్యులు తీర్మానం చేస్తూ తీర్మాన కాపీని కాంగ్రెస్ నాయకుడు అయిన ఆటో సంఘ గౌరవ అధ్యక్షుడు షాకీర్ కు వారు తీర్మాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో సంఘం తరపున సంఘ సభ్యులతో పాటు కుటుంబ సభ్యులం కూడా జీవన్ రెడ్డి గెలుపు కొరకు అహర్నిశలు కృషి చేసి గెలిపిస్తామని షాకీర్ కు వారు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆటో సంఘం గౌరవ అధ్యక్షుడు షాకీర్ మాట్లాడుతూ టీ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే ఆటో సంఘం సభ్యుల కష్టాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. భారీ మెజార్టీతో గెలిపించాలని ఆటో సంఘం సభ్యులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీజిల్ ఆటో సంఘం అధ్యక్షుడు నవాబ్ తో పాటు ఆటో సంఘ అడ్వైజర్ జనార్ధన్, సుధాకర్, రమేష్, నితిన్, అరుణ్ లతో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మంచినీటి సరఫరాలో అంతరాయం

### మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ సురేందర్

మరిపెడ **(గౌతమ్ న్యూస్ ):** మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పరిధిలో సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోతుందని మహబూబాబాద్ జిల్లా మిషన్ భగీరథ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సురేందర్ తెలిపారు. మరిపెడ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు నీటిని అందించే పాలేరు రిజర్వాయర్ వద్ద ప్రధాన పైప్ లైన్లకు సంబంధించి మరమ్మతు పనులు నెలకొన్న నేపథ్యంలో నీటి సరఫరా నిలిచిపోనుందని చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాలతో పాటు వరంగల్ జిల్లా పరిధిలోని రాయపర్తి, నర్సంపేట డివిజన్ లో అన్ని గ్రామాలు, ఆవాసాలకు సోమవారం మంచినీటి సరఫరా నిలిచిపోనుందన్నారు. అన్ని పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని స్థానికంగా నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## మే డే ను జయప్రదం చేయండి

### కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి:ఐఎఫ్టీయూ



టేకులపల్లి**(గౌతమ్ న్యూస్ ):** 138వ మే డే ను జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని హిందూ పాసుజానికి వ్యతిరేకంగా పోరాడాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) టేకులపల్లి ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి రాయండ్ల కోటిలింగంపిలుపు నిచ్చారు.టేకులపల్లి లో 138వ మే డే పోస్టర్స్ ని ఆదివారం ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం రాయండ్ల కోటిలింగం మాట్లాడుతూ శ్రామికుల శ్రమ దోపిడీ చేస్తున్న పెట్టుబడి దారి సామ్రాజ్యవాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించి ఎనిమిది గంటల పని విధానం కై కొట్లాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి ఎర్రజెండాను చేతికి అందించిన అమరవీరుల ఆశయాలకై ఈ 138 మే డే గ్రామ గ్రామాన ప్రతి కార్మిక కారా?నాలలో జరపాలని వారన్నారు.కార్మిక హక్కుల కోసం కొట్లాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన అమరవీరుల ఆశయాలని తుంగలో తొక్కి నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన కార్మిక చట్టాలను నూతన అటవీ సంరక్షణ నియమాలను రైతాంగ వ్యతిరేక విధానాలను తీసుకువస్తూ కార్మికులను బానిసలుగా మార్చడం కోసం నూతన చట్టాలను తీసుకొస్తుందని అందులో భాగంగానే 44 లేబర్ చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడు లాగా విభజించి కార్మికుల హక్కులను కాల రాస్తుందని ఆయన అన్నారు.నూతన యాంత్రికరణ పేరుతోటి మ్యాన్ పవర్ ని తగ్గిస్తూ యాంత్రికరణం చేసుకోస్తూ యంత్రాలతో పనిచేపిస్తున్నారని మానవ శ్రమ లేకుండా యాంత్రికరణ శ్రమను తెరమీదకి తీసుకురావడం కోసం కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి కార్మిక వర్గాన్ని అణచి వేస్తుందని ఆయన అన్నారు గిట్టుబాటు ధర అడిగినందుకు అనేకమంది రైతులని ఈ నరేంద్ర మోడీ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని ఇదేనా ప్రజా సంక్షేమ పాలనని వారన్నారు.నల్లధనం మొత్తం బయటకు తీసి పేద మధ్యతరగతి ప్రజలకు పంచుతానని ప్రగల్బాల్ పలికి ఉన్న ప్రభుత్వ సంస్థలు మొత్తం ప్రైవేటుపరం చేశాడని నూతన ఉద్యోగాలు లేకుండా చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చేస్తుందని హిందూ ముస్లిం ల మధ్య కులమత చిచులు పెట్టి కాలాన్ని గడుపుతున్నారని దేవుళ్ళ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే ఈ ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టే పరిస్థితిలో లేదని వారన్నారు.రక్తం .ఈ కార్యక్రమంలో డేగటి లాలయ్య జి శంకర్,కృష్ణ,వీరన్న, రామదాసు,భీమరాజు,దశరద్,పాష,నరసయ్య, శ్రీనివాసు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రమేష్ కు మద్దతు



అనకాపల్లి ప్రతినిధి పెందుర్తి **(గౌతమ్ న్యూస్ ):** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ కు వేపగుంట సింహగిరి కాలనీ సంక్షేమ సంఘం వారు తమ మద్దతు ప్రకటించారు. పెందుర్తి పర్యటనలో భాగంగా సిఎం రమేష్ ఆదివారం తొలుత సింహాచలం శ్రీ వరాహాలక్ష్మి నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వేపగుంట సింహగిరి కాలనీ సంక్షేమ సంఘం వారు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో సిఎం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా తమకు మద్దతు ప్రకటించినందుకు సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో అనకాపల్లి ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి గా తనను,పెందుర్తి శాసనసభ ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేస్తున్న పంచకర్ల రమేష్ బాబును గెలిపించాలని కోరారు.కేంద్రం లో ఎన్డీయే,రాష్ట్రంలో టిడిపి,జనసేన,బీజేపీ ల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. అధికారంలోకి రాగానే ఈ ప్రాంత ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ పివిఎన్ మాధవ్, గండి బాబ్జీ...తదితరులు పాల్గొన్నారు

## అగ్ని బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** చోడవరం ఏప్రిల్ 28 చోడవరం మండలం కన్నంపాలెం గ్రామంలో బుదిరెడ్డి సత్యవతి ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైంది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ధర్మ శ్రీ కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి స్థానిక నాయకుల ద్వారా ఐదు వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ప్రభుత్వపరంగా అందాల్సిన సాయం కోసం అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే చెప్పారు. వేసవికాలంలో అతి నిరుపేద కుటుంబానికి ఈ పరిస్థితి ఎదురవడం విచారకరమన్నారు. 27వ తేదీ సాయంత్రం ప్రమాదవశాత్తు ఈ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది అయితే స్థానికులు చొరవ చూపడంతో కొంత నష్టం తగ్గింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బైనా ఈశ్వరరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ ప్రచార జోరు

### మల్లు రవికి బ్రహ్మారథం!!

### జూపల్లి సుడిగాలి పర్యటనలు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతుంది, ఈ పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీ





రిజర్వుగా ఉంది ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ పార్లమెంటు సభ్యుడు తెలంగాణ పిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మల్లు రవి రంగంలో ఉన్నారు, టిఆర్ఎస్ పార్టీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిజెపి పార్టీ నుంచి మాజీ ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు భరత్ పోటీలో ఉన్నారు, నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లోని కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట, కల్వకుర్తి, గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గం ఉన్నాయి, ఇందులో కేవలం రెండు నియోజకవర్గాలు తప్ప మిగతా ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు, ముఖ్యంగా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం జూపల్లి కృష్ణారావు శక్తి వంచన లేకుండా సుడిగాలి పర్యటనలు చేస్తూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కూడా రెండు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఆయన చేస్తున్న కృషి అంతా ఇంతా కాదు, ఒకపక్క మంత్రి జూపల్లి కృష్ణారావు అన్ని నియోజకవర్గాలను ఇప్పటికే చుట్టుముట్టి ప్రచారాన్ని ముమ్మరం చేశారు, అదేవిధంగా వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మెగ్గారెడ్డీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి నియోజకవర్గంలో పల్లె పల్లె తిరుగుతూ మల్లు రవి గెలుపు కోసం హోర్నికలు కృషి చేస్తున్నారు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల రాజేష్ రెడ్డి ఎవరి నియోజకవర్గంలో వారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రెండు లక్షల రుణమాఫీని ప్రజల్లోకి బలంగా తీసుకుపోతున్నారు, కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీల మధ్య నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారం హోరెత్తింది, ఎక్కడ చూసినా డీజే పాటలతో మహిళలు డాన్సులు చేస్తూ ఈ ఇల్లు తిరిగి తమ తమ అభ్యర్థులను గెలిపించాలని వేడుకుంటున్నారు, ఏది ఏమైనా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ , నాగర్ కర్నూల్ రెండు పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి రాహుల్ గాంధీకి గిఫ్ట్ ఇస్తామని కాంగ్రెస్ శ్రేణులు కంఠాపదంగా చెబుతున్నారు, మరోపక్క మోడీ అస్త్రాన్ని ఉపయోగించి ఈ దేశానికి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఉండవలసిన అవశ్యకత ఉందని ఈ దేశం సురక్షితంగా ఉండాలంటే తిరిగి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాలని రామమందిర నిర్మాణం వంటి విషయాలను బిజెపి శ్రేణులు ప్రజలకు వివరిస్తున్నారు, మరోపక్క టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ బిజెపి పార్టీలను విమర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన మోసపూరితమైన హామీలను విస్మరించిందని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు, ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేయకుంటే వదిలిపెట్టే



ప్రసక్తే లేదని కారాఖండిగా ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పట్ల ప్రజల దృష్టికి టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీసుకపోవడంలో నిమగ్నమయ్యారు, మొత్తం మీద పార్లమెంటు ఎన్నికలు దగ్గర సమీపిస్తున్న సందర్భంలో రోజురోజుకు ప్రచారం వేడెక్కుతుంది ఒకపక్క ఎండ వేడెక్కుతున్న ప్రచారం మాత్రం ఉదయం సాయంత్రం వేళలో నిర్వహిస్తూ వడదెబ్బకు గురికాకుండా రాజకీయ నాయకులు ముందు జాగ్రత్తగా ఏసీ కార్లలో పర్యటిస్తున్నారు ,సామాన్య కార్యకర్తలు ఎండల్లో మగ్గి ఎండకు వాడు పట్టిపోతున్నారని విమర్శలు వస్తున్నాయి, అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ భారిన పడి ప్రాణాలను పోగొట్టుకోకుండా ప్రతి కార్యకర్త కూడా జాగ్రత్తతో ప్రచారాన్ని కొనసాగించాలని ప్రాణాలను కాపాడుకోవాలని పలువురు కోరుతున్నారు,

# అట్టహాసంగా 82 వ వార్డు లో భరత్ ఎన్నికల ప్రచారం

### భరత్ వెంట నడిచిన అశేష జనం

### భరత్ కుమార్ ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన

అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** అనకాపల్లి 82 వ వార్డు లో భరత్ కుమార్ విస్తృత ప్రచారం ఫ్యాన్ గుర్తుకే మా ఓటు అంటూ జై కొట్టిన జనం అనకాపల్లి ఏప్రిల్ 28:- అనకాపల్లి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ కి అనకాపల్లి ప్రజలు సంఘీభావం తెలియజేస్తున్నారు... ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు నేతృత్వంలో వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారం ఘనంగా జరిగింది..అనంతరం విజయరామరాజుపేట వినాయకుడి గుడి మొదలుకొని ప్రచారంలో పాల్గొన్నారు. రోజు రోజుకు భరత్ వెంట నడిచేందుకు పెద్ద ఎత్తున జనం తరలివస్తున్నారు ప్రచార స్థలానికి చేరుకోగానే మహిళలు, స్థానిక నాయకులు భరత్ కు ఘన స్వాగతం పలికారు ప్రచారంలో భాగంగా భరత్ గడప గడపకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు ఈ ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించాలంటూ అభ్యర్థించారు గడప గడపలో మహిళలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి భరత్ కు హారతులు పట్టారు మార్గ మధ్యలో ప్రజలను పలకరిస్తూ వారి యోగ క్షేమాలని అడిగి తెలుసుకుని తనను దీవించాలని భరత్ విజ్ఞప్తి చేశారు. విద్యావంతుడైన నన్ను దీవించి ఎమ్మెల్యేగా చేస్తే అనకాపల్లి ని అభివృద్ధి చేస్తానని, ప్రజలందరికి అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని చెప్పారు.తామంతా మీకు సహకరిస్తామంటూ భరత్ కు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు, మరీ ముఖ్యంగా మహిళలకు చేసినంత



మేలు మరే ముఖ్యమంత్రి చేయలేదు అన్నారు.ఎన్నికలలో వైసీపీ విజయం సాధించి, జగన్మోహన్ రెడ్డి ని మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని సూచించారు అప్పుడే రాష్ట్రంలో అభివృద్ధి సుస్థిరమవుతుందని ఆయన చెప్పారు. మే 13 న జరగబోయే సార్వాత్రిక ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి గా బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గా మలసాల భరత్ కుమార్ ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయం డైరెక్టర్ డాక్టర్ జి రామ్మూర్తి, పలకా రాము, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి,పలకా సత్యనారాయణ, అప్పికొండ వెంకటరావు, ఉగ్గిన నర్సింగరావు,నూకంబిక దేవస్థానం డైరెక్టర్ ఆడారి శ్రీను, ఉగ్గిన శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి అల్లు త్రినాథ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు ఆడారి స్వామి, పసుపులేటి అప్పారావు, దాడి గణేష్, ఉగ్గిన శ్రీనివాసరావు, పలక వాసు, పొలమరశెట్టి మోహన్, జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయం డైరెక్టర్ మున్నూరు శ్రీను,పల్లా శ్రీనివాసరావు,రెడ్డి చంటి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# నెల 30వ తారీకున కెసిఆర్ రోడ్ షో విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపుకై

### కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని పథకాలు

### మిషన్ భగీరథ గొప్పదనం కేసీఆర్ దే

టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపుకై ఇల్లందు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలోసమావేశం ఏర్పాటు చేశారు.టేకులపల్లి అధ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పాల్గొని, ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదీన కొత్తగూడెం లో కెసిఆర్ రోడ్ షో విజయవంతం చేయండి. అలాగే మానుకోట ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని టేకులపల్లి మండల ముఖ్య నాయకులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటి



పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారని రేగా కాంతారావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మానుకోట ఎంపీ అభ్యర్థి ప్రస్తుత ఎన్నికల టైం లో మాత్రమే బయటికి కనబడుతాడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసమై కలవకుంట్ల చంద్రశేఖర రావు కష్టపడి తెలంగాణ కైవాసం చేసుకున్నాడుఅని అన్నాడు.ఆడపడుచులకు తులం బంగారం ఇస్తానని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. మహిళలకు ఫ్రీ బస్ వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్సులలో రోజు ఆడపడుచులు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకుంటున్న విషయం వెలుగులోకి వస్తున్నాయి. రైతు రుణమాఫీ మర్చిపోయాడు. రైతును మోసం చేస్తున్నాడని అన్నారు. మిషన్ భగీరథ వల్ల కొన్ని వేల కుటుంబాలకు తాగునీటిన అందిస్తున్న ఘనత ముమ్మాటికీ కేసీఆర్ దే అని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదుఅని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఉద్యోగాలను నేనే ఇచ్చా అని చెప్పుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వానికి ఇగ చెక్ పడుతుందని రేగా కాంతారావు అన్నారు.రైతులకు,పేద ప్రజలకు ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్క పథకమేనా వారికి అందేలా, చేరెలా ప్రతిపక్ష హోదాలో బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుంది అన్ని అన్నారు. కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్, దిండిగల రాజేందర్, పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, మండల అధ్యక్షుడు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడాబాలు, బర్మావత్ శివ, లక్కినేని శ్యామ్, కిషన్, రామ, వెంకట్, భూక్య లాలు నాయక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అటవీ అధికారులు రహదారిపై పెట్టిన బ్యారికేడ్లను వెంటనే తొలగించాలి

### కాంగ్రెస్ జిల్లా నాయకులు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.

### కొత్వాల చొరవతో రహదారి పునరుద్ధరణ.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** పాల్వంచ : పాల్వంచ ఫారెస్ట్ ఆఫీస్ రోడ్డుకు ఇరువైపులా రహదారిపై పెట్టిన బ్యారికేడ్లను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధికారులను కోరారు. ఈ మేరకు కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు శనివారం మునిసిపల్ కమీషనర్ ఏ.స్వామి ని, ఫారెస్ట్ ఎఫ్ డి ఓ దామోదర్ రెడ్డిని కలిసి బ్యారికేడ్లను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఆ రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారని, రహదారిని మూసివేయడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారన్నారు. వెంటనే రహదారి సౌకర్యాన్ని



ఏర్పాటు చేయాలనీ కొత్వాల కోరారు. కొత్వాల చొరవతో సమసిన రహదారి వివాదం రహదారి సౌకర్యాన్ని పునరుద్దరించాలనే కొత్వాల చొరవతో, మున్సిపల్, అటవీ శాఖాధికారులతో సమన్వయంగా చర్చించి, రాకపోకలను పునరుద్ధరణకు చర్యలు చేపట్టడంతో వివాదం ముగిసింది. కొత్వాలకు అభినందనలు అధికారులను సమన్వయ పరిచి రహదారి సౌకర్యాన్ని కలిగించేలా కృషి చేసిన కొత్వాల ను ప్రజలు, పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్ పి టి సి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్ డి ఎం కో-ఆర్డినేటర్ బద్ది కిషోర్, శిరసాని రమణ, ఎస్.కె.చాంద్ పాషా, హెచ్ మధు, ఎస్.కె.నజీర్, మస్తాన్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ అసోసియేషన్ సమావేశం

16 టైర్ల లారీలను తెస్తే అడ్డుకుంటాం.

యూనియన్ అధ్యక్షుడు నెలవెల్లి నరసింహారావు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్ ): టేకులపల్లి మండలంలోని టిప్పర్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో అత్యవసరంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిప్పర్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు నెలవెల్లి నరసింహారావు మాట్లాడుతూ కే ఓ సి నుంచిఇల్లందు సి హెచ్ పి కి అతి తక్కువ రేటు టెండర్ పొందిన కాంట్రాక్టర్ 16 టైర్ల లారీల ద్వారా బొగ్గు రవాణా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. స్థానికంగా ఉన్న 14 టైర్ లారీల పై ఆధారపడి ఉన్న 10 వేల మందిని రోడ్డున పడేసేందుకు ఒక్క కాంట్రాక్టర్ కోసం 10 వేల ఆధారపడి జీవనం సాగిస్తున్న వ్యవస్థను నిర్వీర్యం చేయాలనుకోవడం చాలా దుర్మార్గమన్నారు. లారీలను, డ్రైవర్లను, క్లీనర్ లను, మెకానికులను వివిధ సంబంధిత వర్కర్లను రోడ్డునా పడతారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 16 టైర్ల లారీలు వస్తే, మాకు చావే శరణమని అంటున్నారు. స్థానిక లారీలను యూనియన్ను నిర్వీర్యం చేసే కాంట్రాక్టర్కు సింగరేణి అధికారులు టెండర్లు ఇవ్వద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్, సురేష్, నరేష్, మోహన్, హక్కు, రామారావు,వీరన్న, రవి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మిడిల్ - లాంగ్ డిస్టన్స్ అథ్లెటిక్స్ లో జిల్లా అథ్లెట్స్ కు 7 పతకాలు

భద్రాద్రి కొత్తగూడెం అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మహేందర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో సూర్యపేట , ఎస్ వి ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ , లో ఈ నెల 27 వ తేదీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర మిడిల్ - లాంగ్ డిస్టన్స్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో బద్రాద్రి జిల్లా అథ్లెట్లు 7 పతకాలు గేలుపొందారని ఇందులో 1 బంగారు పతకం , 2 రజిత పతకాలు 4 కాంశ్య పతకాలు గేలుపొందారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె .మహిధర్ తెలిపారు .భద్రచలం కు చెందిన వర్స రాజు ,400 మీటర్ల పరుగుపందెం లో బంగారు పతకం ,కొత్తగుడెం కు చెందిన ఎం.ఇందు 2000 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,పాల్వంచ కు చెందిన సిహెచ్ .వినయ్ ,800 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,కొత్తగుడెం కు చెందిన ఎం .సంగీత 400 మీటర్ల పరుగుపందెం లో కాంస్యపతకం ,ఎం.అఖిల్ ,2000 మీటర్ల పరుగుపందెం లో కాంస్యపతకం ,పాల్వంచ కు చెందిన డి .లోకేశ్ ,100 మీటర్ల పరుగుపందెం లో కాంస్యపతకం ,పి .మనోజ్ కుమార్ ,100 మీటర్ల పరుగుపందెం లో కాంస్యపతాకం గేలుపొందారని ,ఈ సందర్బముగా క్రీడాకారులను మరియు కోచ్ లు పి .నాగేందర్ ,ఎం.నరేశ్ ,శివ ల ను జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం .పరంధామ రెడ్డి , రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.సారంగపాణి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ జీవీకే మనోహర రావు , అధ్యక్షులు గొట్టపు రాధాకృష్ణ ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కోశాధికారి రాసపల్లి రాజేంద్ర ప్రసాద్ తదితరులు అభినందించారు .

# మున్సిపల్ జవాన్ కొమ్ము దేవయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



హన్మకొండ(గౌతమ్ న్యూస్ ): విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన మున్సిపల్ జవాన్ కొమ్ము దేవయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఏఐటియుసి నాయకులు కోరారు . శనివారం కాజీపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సూపరింటెండెంట్ అనిల్ కుమార్ కు వినతిపత్రం అందజేసి, 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రముఖ చిట్ ఫండ్ సంస్థపై కేసు నమోదు




హన్మకొండ(గౌతమ్ న్యూస్ ): హనుమకొండ నగరం లోని భవిత శ్రీ చిట్ ఫండ్ సంస్థపై శనివారం కేసు నమోదైంది. హనుమకొండ పోలీసుల కథనం ప్రకారం.. పరకాల కు చెందిన మాధవి తన కుమార్తెల వివాహం కోసం 2018లో భవిత శ్రీ చిట్ ఫండ్ లో రూ. 50 లక్షల చిట్టి వేశారు. 2021 లో చిట్టి పూర్తయిందని యాజమాన్యాన్ని డబ్బులు అడుగగా బెదిరించారు. దీంతో మాధవి పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటర్ బైపీసీ రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించిన నాగపురి హాసిని





హన్మకొండ(గౌతమ్ న్యూస్ ): హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శనివారం హాసన్ పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన నాగపురి హాసిని ఈ సంవత్సరం ఇంటర్ బైపీసీలో రాష్ట్రం లో మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. మన వర్ధన్నపేట నియోజకవర్గం హాసన్పర్తి మండల పరిధి నుంచి మొదటి స్థానం సంపాదించటం చాలా గర్వ కారణం అని అలాగే రాబోయే రోజుల్లో మరింత ఉన్నంత విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున నా తరపున ఉన్నత విద్యా కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో సాధించడానికి కృషి చేసిన గౌతమి జూనియర్ కళాశాల యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# నాయకుడే.. సేవకుడిలా..!

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

వర్ధన్నపేట నియోజకవర్గంలో రోజు రోజుకి పెరుగుతున్న కాంగ్రెస్ పార్టీ బలం

నాయకుడే ఒక సేవకుడి లాగా పని చేస్తున్న తరుణంలో ప్రజలందరూ ఆకర్షితులై...

సబ్బండ వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకే మద్దతు

కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరిన సుమారు 100మంది నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు





హన్మకొండ (గౌతమ్ న్యూస్ ): ఐనవోలు మండల పరిధిలోని కొండపర్తి గ్రామ బిఆర్ఎస్,బీజేపీ పార్టీల మరియు సబ్బండ వర్గాల నుంచి సుమారు 100 మందిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల సుమన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా వర్ధన్నపేట శాసనసభ్యులుకేఆర్ నాగరాజు ఆహ్వానించారు.అనంతరం



ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పాత కొత్త అనే విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు కష్టపడి మన అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతాంగం సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు .పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ సుల్తాన్, వెంకన్న, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, మదాసు బాబు, యేసుబ్, మెరుగు వెంకన్న, పులిగేరు వెంకన్న, జల్లీల్ పాషా, మంద బాబు తదితరులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావటం జరిగింది. ఈ సమావేశంలో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, కంటెస్టెడ్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి, ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య, రుద్వేగ్ రెడ్డిపాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. 14 డివిజన్ ఎస్సార్ నగర్, బాలాజీ నగర్ వాసులు కాంగ్రెస్ లో చేరిక గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎస్ఆర్ నగర్ నుంచి ముచ్చర్ల స్టాలిన్,ఎస్ కే హాఫీజ్ లో ఆధ్వర్యంలో సుమారు 150 మంది మరియు బాలాజీ నగర్ నుంచి పురాణం రవి ఆధ్వర్యంలో సుమారు 50 మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీకృష్ణ రూఫింగ్ ఇండస్ట్రీ ప్రారంభం లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండో డివిజన్ వంగపహాడ్ గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ రూఫింగ్ ఇండస్ట్రీ ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే అసంపర్తి మండల పరిధిలో ని పెద్దనాగారం గ్రామంలో ముదిరాజు సంఘం కులదైవం శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మరియు బోనాల కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో పాటు జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గుండెపోటుతో మరణించిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే హసన్పర్తి మండల పరిధిలోని సుదనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కల్లపు శ్రావణ్ ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు.

# జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు



అనకాపల్లి (గౌతమ్ న్యూస్ ): కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధి వలాబు గ్రామ సమీపంలో పోలీసులు పేకాట ఆడుతున్న వారిపై రైడ్ చేసి ఒక కేసు నమోదు చేసి, 6గురు నిందితులను అరెస్టు చేసి,రూ.950/- నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 164 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.37,190/- లు విధించారు. ప్రజలకు దిశా??యాప్ పట్ల అవగాహన కల్పించి, 4గురుతో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,789 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,901 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 28 కేసులు నమోదు చేసి, 20 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 29 లీటర్ల అక్రమ మద్యం, 36 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, 6,300 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు. ఎస్పీ ఆదేశాలతో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు.



# రాజకీయ పరిణీతి చెందిన నందిగామ

ప్రస్తుత రాజకీయాలలో అధికార పార్టీ మరియు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఇంకా స్వాతంత్ర అభ్యర్థులలో ఎందరో

నందిగామ (గౌతమ్ న్యూస్ ): భారతదేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్లో కూడా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల 18 నుంచి నామినేషన్లు దాఖలాలు 25 తో నామినేషన్ల పర్వం ముగిస్తున్న ఈ తరుణంలో వివిధ రాజకీయ పార్టీలలో ఇప్పటికే కొందరు నామినేషన్ దాఖలు చేసిన వారు కొందరు చేయబోవటానికి రెడీ అవుతున్న వారు కొందరు. ఈ నేపథ్యంలో ప్రతిష్టాన అధికార పార్టీల్లో సీట్ల చేర్పులు మార్పుల మహాగట్టం ముగిసినవి. ఇకపోతే రోజురోజుకు పార్టీలలో వేడి పుంజుకుంటున్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పార్టీలలో ఇటు వారిని అటు. అటు వారిని ఇటు. నగదు బదిలీ పథకంలో మాదిరిగా వస్తే ఎంత పోతే ఎంత అన్న రీతిగా కొనసాగుతున్నవి ఈనాటి రాజకీయాలు పార్టీలు మారే ఆశావాదులకు పార్టీ మారాక వారు నగదు తోపాటు గా విలువ సపరివార మర్యాదలకు భంగం వాటిలినప్పుడు చొక్కా విడిచి తొడిగినంత ఈజీగా పార్టీలను సైతం మారుస్తున్నారు. ఈ ఆశవాదులు ఈనాటి నాయకులు మరియు వారి కింద కార్యకర్తలు. మరికొందరైతే మాత్రం పార్టీ మారటానికి వచ్చినవారు సినీ గే రచయిత దాసరి పాడినట్లుగా సంచి కూడా చూపించిన యూరియా దొంగలు అన్నట్లుగా మొఖం ను చూపించకుండా. ముఖం కనబడితే డబ్బులు రావేమో నాన్న భయంతో. మొఖం చూపించకుండా మాస్కులతో కవర్ చేస్తున్నారు ఈనాటి పార్టీలు కండువాలు కప్పుకుంటున్న కార్యకర్తలు. నిజంగా పార్టీలు మారే వాళ్ళు అవతల పార్టీలో న్యాయం జరగలేదు అన్యాయం జరిగింది %శీని%. అందుకేగా పార్టీలు మారడానికి వచ్చారు. ధైర్యంగా మారండి ఇందుకు మాస్కులు ఎందుకు మొఖం కనిపించకుండా దాచుకోవడం ఎందుకు. ధైర్యంగా మారండి లేదా పనికి మణిగి ఆ పార్టీలోనే ఉండండు నీకు గుర్తింపు అనేది నీ అరాతను బట్టి పార్టీలో నీ గుర్తింపు అదే నీ ముంగిటికొస్తుంది. అంతవరకు వేచి ఉండు లేదా ధైర్యంగా మారు అంతేగాని మొఖం కనబడకుండా ఫోటోలు తీసినప్పుడు వెనకాల దాగడం అనేది కేవలం ధనాపేక్ష డబ్బులు కోసం మాత్రమే వచ్చినట్లుగా ఉంది వీరి వాలకం అని ఒక సుదీర్ఘ రాజకీయ నిపుణుల ఆలోచనలు మాత్రమే.

# తనిఖీల్లో14 కోట్ల విలువైన 66 కేజీల బంగారం వెండి పట్టివేత



నందిగామ (గౌతమ్ న్యూస్ ): కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామ 65వ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలలో భాగంగా ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ టీం14 కోట్లు విలువైన 66 కేజీల బంగారు వెండి ఆభరణాలను పట్టుకున్నారు... హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న బీవీసీ లాజిస్టిక్స్ వాహనాన్ని తనిఖీ చేయగా భారీగా బంగారు వెండి ఆభరణాలు పట్టుబడ్డాయి... బివిసి లాజిస్టిక్ వాహనంలో విజయవాడ లోని మలబార్, కళ్యాణ్, లలిత తదితర జ్యువెలరీ దుకాణాలకు అందజేసేందుకు వెళ్తున్నట్టు సమాచారం... ఇన్కమ్ టాక్స్, జీఎస్టీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు..

# పార్టీలను, పార్టీజెండాలను భుజంపై మోస్తుంది ఎవరు?

అట్టడుగు జాతులుఅయిన దళిత బడుగు బలహీన వర్గాల జాతులే కదా?

నందిగామ (గౌతమ్ న్యూస్ ): భుజాలపై మోసి మోసి జెండాల వెనుకున్న పార్టీలను తారాస్థాయికి తీసుకువెళుతుంది ఎవరు? బడుగు బలహీన దళితులే కదా? ఉన్నత వర్గాల వారు పైన ఉండటం కేవలం ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలు మాత్రం తమ భుజాలపై జెండాలు మోసేది వీరు మాత్రమేనా . అగ్రవర్ణాల వారు పాలించటానికి మాత్రమే సృష్టించబడ్డారా? వీరు ఒక్కరు కూడా జెండాలు పట్టుకొని తమ భుజాలపై మోసి చిందులు వేసిన వారి ని మీలో ఎవరైనా చూశారా? వీరు మాత్రం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలపైన పెత్తనం సెలా యిస్తూ ఉండడానికి మాత్రమేనా వీరు. ఒక ఊర్లో అగ్రవర్ణాల వర్గంలో పది కుటుంబాలు ఉంటే ఆ పది కుటుంబాలు వారే అన్ని పార్టీల వైపు గా ఉండడం మనం చూస్తున్నాం. ఈరోజు నందిగామ లో జరిగిన ఉమ్మడి టిడిపి అభ్యర్థి నామినేషన్ లో నందిగామ నియోజకవర్గ వ్యాప్తంగా అగ్రవర్ణాల స్త్రీలు గాని పురుషులు గాని ఎవరైనా వారి సామాజిక వర్గం నుండి ఏ పార్టీకి సంబంధించిన జెండా నైనా పట్టుకొని జేజేలు కొట్టిన సందర్భాలు ఎవరైనా విన్నారా?చూసిన సందర్భాలు ఉన్నాయా? ఇక్కడ ఉన్నది దళిత వర్గాలు కాబట్టి జై అధిష్టానం వర్గాల పేర్లు అను నినాదం తప్ప మరి ఏ ఇతర నినాదాలు వినిపించిన సందర్భాలు ఉన్నాయా ఓ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలారా మరొక్కసారి మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి ఇంకా ఎంత కాలం అగ్రవర్ణాల చేత దళితులు పీడింపబడుతారు ఇకనైనా మేలుకోండి అగ్రవర్ణాలవారు మాత్రం తెల్లచొక్కా పచ్చ కండువా వేసి వారు మాత్రం హుందాగా వ్యవహరిస్తూ అంతేకాకుండా వారు స్త్రీలు మాత్రం బయటకు వచ్చిన సందర్భాలు లేవు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆడ మగ తేడా లేకుండా ఎర్రటి ఎండలో తలకు టోపీలు భుజాల పై జెండాలు దానికి తోడు మైక్ శబ్దాలలో చిందులు వేస్తున్నది. ఎవరు ఆలోచించి మేలుకో. వడదెబ్బకు జరగ కూడనిది ఎవరికైనా ఏదైనా జరిగి తే ఏ నాయకుడు మీ కుటుంబాన్ని పోషించడు.దళిత సహోదరీ సహోదరులారాఆలోచించు.

# రాష్ట్ర యసి.సెల్ నాయకులు జూపూడి ప్రభాకరరావు వారిని మర్యాదపూర్వకంగా కలిసిన నందిగామ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలగలేటి బాబు,పిల్లి జయరాజు





నందిగామ (గౌతమ్ న్యూస్ ): అమరావతి సెక్రటేరియట్ సచివాలయం లో యస్.సి.సెల్ రాష్ట్ర నాయకులు జూపూడి ప్రభాకరరావు వారిని మర్యాదపూర్వకంగా కలిసిన యన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కంచికచర్ల మండలం రైతు సంఘం నాయకులు వెలగలేటి బాబు, సీనియర్ యసి.సెల్.నాయకులు పిల్లి జయరాజు, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి తీసుకుని రావడానికి అనుసరించాల్సిన విధానాలపై చర్చలు జరిపారు.

# బలరాం నాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



బయ్యారం, (గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కాంక్షిస్తు బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ లో , కాకతీయ నగర్ లో నాలుగవ రోజు మహిళా కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మే 13న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలిపియాలని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నేతలు మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తగిర నిర్మలా రెడ్డి బయ్యారం ఎంపీటీసీ 2 తమ్మిశెట్టి కుమారి,ఆర్ సి పురం ఎంపీటీసీ భూక్యా లక్ష్మి జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,ఉప్పలపాడు మాజీ ఉపసర్పంచ్ మూల ఉషారాణి,మాలోత్ పార్వతి,బయ్యారం మండల మహిళ ప్రధాన కార్యదర్శి మండా రేణుక, జయమ్మ నందిపాటి బావాని, బయ్యారం పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## విజయవాడ పోలీస్ కమిషనర్ రామకృష్ణ ఆకస్మిక తనిఖీలు



నందిగామ (గౌతమ్ న్యూస్ ): పట్టణంలోని కెవిఆర్ కాలేజీలో గల స్ట్రాంగ్ రూమ్ , నందిగామ జిల్లాపరిషత్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను, నందిగామ పోలిస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన విజయవాడ పోలిస్ కమిషనర్ పి. హెచ్. డి రామకృష్ణ

## గిరిజనుడిపై అబ్కారీల దాడి అమానుషం

**అమాయక గిరిజనున్ని మాటుగాసి పట్టుకుని దారుణంగా చితక బాదడం ఊర పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లు ఉందని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి మండిపడ్డారు.**



హుస్నాబాద్(**గౌతమ్ న్యూస్ ):** హుస్నాబాద్ ఆబ్కారిశాఖ అధికారులు ఇటీవల తరిగొప్పుల మండలం బొత్తలపర్రెకు చెందిన భూక్య రవి అనే అమాయక గిరిజన యువకుడ్ని చిత్రహింసలకు గురిచేసి, చితకబాదిన ఘటన పట్ల పలువురు దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కల్తీ మద్యం ఏరులై పారుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ వాళ్ళు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. గుడుంబా తరలిస్తున్నారనే నెపంతో నిరుపేదలైన గిరిజనులను చిత్రహింసలకు గురి చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల విలువ చేసే అక్రమ మద్యాన్ని విక్రయిస్తున్న దళారులను కూడా పట్టుకోవాలని సూచించారు. గుడుంబా విక్రయిస్తున్నారని చిత్రహింసల గురిచేయడం సరైనది కాదని, అలా దొరికితే వెంటనే కోర్టులో హాజరు పరచాలని సూచించారు. విచక్షణ మరచి దాడులకు పాల్పడితే, దళిత సంఘాల పక్షాన, గిరిజనులకు మద్దతుగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, మండల ఇంచార్జ్ కొలుగూరి అశోక్, జనజాగృతి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ పాల్గొన్నారు

## 300 సీట్ల తో అధికారంలోకి రానున్న ఇండియా కూటమి

**ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్...**



హుస్నాబాద్ **(గౌతమ్ న్యూస్ ):** 300 సీట్లతో ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి రాబోతుందని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. ఆదివారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు కంకణ బద్ధులై ఇండియా కూటమి గెలుపు కు కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్రంలో 10 సంవత్సరలు అధికారంలో ఉన్న బిజెపి సాధించింది ఏమిటి అప్పులు తప్ప అని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వ కాలంలో 113 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. 60 లక్షల కోట్ల విలువ చేసే వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను 6 లక్షల కోట్లకే ప్రైవేటు సంస్థలకు అమ్మి వేయడం జరిగిందన్నారు. ఇదేనా దేశభక్తి అంటే అని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ బీసీ లను ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాల నుంచి నివారించే కుట్ర నే ప్రైవేటీకరించడం అన్నారు. విద్య ,వైద్యం పరిశ్రమలు, ఉపాధి రంగాలు ఈ పది సంవత్సరాల కాలంలో దెబ్బతిన్నాయని ఆర్థిక వేత్తలు చెబుతున్నారని తెలిపారు. దీన్ని కవర్ చేయడానికి ప్రజలను మతం, దేవుడు ,ధర్మమనే పేరు మీద మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్ పార్లమెంటు స్థానాల్లో బిజెపి ,బి ఆర్ ఎస్ లను నివారించి కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని ప్రజామిత్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ పిలుపునిచ్చారు.

## అక్రమ నగదు మద్యం పట్టివేతకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు ట్రైనింగ్

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం పట్టివేతకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు ట్రైనింగ్ ఆదివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నియోజకవర్గ మరియు మండల స్థాయి ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి మరియు పోలీస్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ అన్ని చెక్పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలన చేయాలని ఆమె తెలిపారు.ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిరంతరంగా పరిశీలించాలని ఆమె తెలిపారు. ఎం సి సి లో ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి లో మోడల్ కండక్ట్ కోడ్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలను నివేదికల అందించాలని ఆమె తెలిపారు.ఎటువంటి సంఘటననైనా సీసీ కెమెరాలు ద్వారా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు మద్యం తదితర వస్తువులు పట్టుబడిన సందర్భంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలని ఆమె తెలిపారు. రాజకీయ పార్టీలు మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వే లైన్స్ టీం రికార్డు చేయాలని ఆమె తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉందని, 50 వేలకు పైబడి నగదుకు ఆధారాలు చూపించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్,ఎన్నకల లైజన్ అధికారి సంజీవరావు ,మరియు ఎస్ ఎస్ టి టీములు, ఎఫ్ ఎస్ టి టీములు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడు దుర్మరణం




మరిపెడ **(గౌతమ్ న్యూస్ ):** గుర్తు తెలియని లారీ ఢీకొట్టడంతో యువకుడు దుర్మరణం చెందిన ఘటన మరిపెడ పట్టణ శివారులోని నేతావత్ తండా సమీపంలో చోటుచేసుకుంది. నర్సింహులపేట మండలంలోని జయపురం గ్రామానికి చెందిన గంగుల సతీష్(25)ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.సంఘటన స్థలానికి చేరుకున్న మరిపెడ పోలీసులు విచారణ చేపట్టారు.

## హీట్ స్ట్రోక్ ఎండాకాలంలో ఈ లక్షణాలు కనిపిస్తే డేంజరే.. ప్రాణానికే ప్రమాదమంటున్న నిపుణులు.. బీఅలెర్ట్..



మెట్టుపల్లి(**గౌతమ్ న్యూస్ ):** దేశంలోని పలు రాష్ట్రాల్లో మండుతున్న ఎండలు పాత రికార్డులను బద్దలు కొడుతున్నాయి. ఎండల తీవ్రతతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే చాలా ఇబ్బందిగా మారింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 45 డిగ్రీలకు చేరుకుంది. దీంతో ప్రజలు ఎండ ప్రభావం నుంచి నివారించడానికి అనేక మార్గాలను అవలంబిస్తున్నారు. చాలా మందికి వడ దెబ్బ గురించి సరైన అవగాహన ఉండదు. అందువల్ల వడ దెబ్బ అంటే ఏమిటి, దాని లక్షణాలు ఏమిటి , ఇంటి చిట్కాలతో వడ దెబ్బ నుండి బయటపడటానికి ఏమైనా మార్గాలు ఉన్నాయా. వంటి విశేషాలను తెలుసుకుందాం.

### వడ దెబ్బ అంటే ఏమిటి ?

వడ దెబ్బను సన్ స్ట్రోక్ అని అంటారు. మీ శరీరం దాని ఉష్ణోగ్రతను నియంత్రించలేనప్పుడు ఇది జరుగుతుంది. సన్ స్ట్రోక్ సంభవించినప్పుడు, శరీర ఉష్ణోగ్రత వేగంగా పెరుగుతుంది. ఎవరైనా వడ దెబ్బను అనుభవించినప్పుడు, వ్యక్తికి అస్సలు చెమట పట్టదు. వడ దెబ్బ తగిలిన 10 నుండి 15 నిమిషాలలోపు శరీర ఉష్ణోగ్రత 106ఖీ%ఖీ% లేదా అంతకంటే ఎక్కువ పెరుగుతుంది. ఇది సకాలంలో చికిత్స చేయకపోతే మరణం లేదా అవయవ వైఫల్యం కూడా సంభవించవచ్చు.

హార్ట్ హెల్త్ : మీ ఆహారంలో వీటిని చేర్చుకుంటే గుండె సమస్యలు దూరం.. అవేంటో తెలుసుకోండి

సమ్మర్ టిప్స్ : వడదెబ్బ, ఎండ వేడికి మీ వంట గదిలో లభించేవాటితో చెక్ పెట్టండి.. వీటి ప్రభావం ఎలా ఉంటుందంటే.. ఫ్రెష్ చికెన్ : మీరు కొనే చికెన్ ఫ్రెష్‌దేనా?.. ఈ 5 చిట్కాలతో ఈజీగా గుర్తుపట్టండి.. ఆరోగ్యంగా ఉండండి..

### వడ దెబ్బ , లక్షణాలు:

వడదెబ్బ లక్షణాలు గుర్తిస్తే, సకాలంలో చికిత్స చేయవచ్చు. అందుకే వడ దెబ్బ , అన్ని లక్షణాలను గుర్తించడం అవసరం. తలనొప్పి. చిత్తవైకల్యంతీవ్ర జ్వరం. స్పృహ పోవటంమానసిక స్థితి క్షీణించడం. వికారం , వాంతులుచర్మం ఎరుపు. పెరిగిన హృదయ స్పందన. చర్మం మృదువుగా. పొడి బారిన చర్మం.

### వడదెబ్బ కారణాలు:

చాలా వేడి ప్రదేశంలో ఎక్కువసేపు ఉండడం వల్ల వడదెబ్బ లేదా వడ దెబ్బ రావచ్చు. ఎవరైనా అకస్మాత్తుగా చల్లని వాతావరణం నుండి వేడి ప్రదేశంలోకి వెళితే, అప్పుడు వడ దెబ్బ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. వేడి వాతావరణంలో ఎక్కువ వ్యాయామం చేయడం కూడా వడ దెబ్బకి ప్రధాన కారణం. వేసవిలో విపరీతంగా చెమటలు పట్టినా సరిపడా నీళ్లు తాగడం లేదు. ఎవరైనా ఆల్కహాల్ ఎక్కువగా తీసుకుంటే, శరీరం తన ఉష్ణోగ్రతను సరిచేసుకునే శక్తిని కోల్పోతుంది. ఇది కూడా వడ దెబ్బకి కారణం కావచ్చు.. మీరు వేసవిలో చెమట , గాలిని వెళ్లని అటువంటి దుస్తులను ధరిస్తే, అది వడ దెబ్బ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

### వడ దెబ్బ నుండి ఉపశమనం పొందడానికి నివారణలు:

ఎవరైనా వడదెబ్బ కు గురై, సమయానికి చికిత్స చేయకపోతే, అవయవ వైఫల్యం, మరణం, బ్రెయిన్ డెడ్ వంటి కొన్ని తీవ్రమైన సమస్యలు ఉండవచ్చు. ఎవరైనా వడ దెబ్బతో బాధపడుతుంటే, వెంటనే కింద పేర్కొన్న ప్రాథమిక పద్ధతులను అనుసరించండి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని ఎండలో ఉంచవద్దు. బట్టలను తీసివేసి గాలి తగిలేలా చేయండి. శరీరాన్ని చల్లబరచడానికి కూలర్ లేదా ఫ్యాన్‌లో కూర్చోబెట్టండి.చల్లటి నీటితో స్నానం చేయించండి. చల్లటి నీటి గుడ్డతో శరీరాన్ని తుడవండి. తలకు ఒక ఐస్ ప్యాక్ లేదా చల్లటి నీటితో తడిపిన గుడ్డను ఉంచండి. తల, మెడ, చంకలు , నడుముపై చల్లటి నీటిలో ముంచిన టవల్ ఉంచండి.ఈ ప్రారంభ చర్యల తర్వాత కూడా, శరీర ఉష్ణోగ్రత తగ్గకపోతే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి

## హుస్నాబాద్ నుండి హైదరాబాద్ వరకు రోజు సూపర్ లగ్జరీ బస్సులను ఎందుకు నడిపించడం లేదో డిపో మేనేజర్ ప్రజలకు జవాబు చెప్పాలి

హుస్నాబాద్ **(గౌతమ్ న్యూస్ ):** గోదావరిఖని,మంథని డిపోల నుంచి కాలం చెల్లిన బస్సులు డిపోకు వచ్చింది నిజం కాదా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఎక్కడలేని విధంగా నిబంధనలకు విరుద్ధంగా ఓడిలలో సీనీయర్ ఉద్యోగుల, అనారోగ్యం బాధితుల మరిచి, జూనియర్ డ్రైవర్,కండక్టర్ లను డిఎం నియమించుకున్నది నిజం కాదా డిఎం జవాబు చెప్పాలి. రాష్ట్ర రావాణా శాఖ మంత్రి పొన్నం ప్రభకర్ ను తప్పుతోవ పట్టించి బదునామ్ చేస్తున్న డిపో మేనేజర్. డిపో మేనేజర్ అబద్ధాలకోరు అసత్యపు ఆరోపణలు మానుకోవాలి. డిఎం ఆర్టిసి కార్మికులపై కక్షపూరితంగా కిలోమీటర్ల దూరం పెంచి మానసికంగా ఇబ్బందులు పెడుతున్నది నిజం కాదా డిఎం సమాధానం చెప్పాలి. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఒకగానొక ఆర్టిసి బస్ డిపో నుంచి సూమారు ఏటు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్నా బస్ డిపో లైన కరీంనగర్,హుజురాబాద్ వరంగల్,సిద్దిపేట,జనగాం బస్ డిపోల మధ్య ఉన్న హుస్నాబాద్ నుండి ప్రతి రోజు హైదరాబాద్ కు రోజు ఉదయం 5 గంటలకు,మధ్యాహ్నం 2 గంటలకు సూపర్ లగ్జరీ బస్ సర్వీసులను నాలుగు ట్రిప్పులు నడిపించకుండా గత 20 రోజులుగా హుస్నాబాద్ నుండి జూబ్లి బస్టాండ్ వరకే నడిపిస్తున్నది మధ్యహనం 2 గంటలకు జెబిఎస్ వరకు వెళ్లాల్సిన సూపర్ లగ్జరీ బస్ సర్వీసును డిఎం రద్దు చేసింది నిజం కాదా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ప్రశ్నించారు. హుస్నాబాద్ నుండి నిత్యం విద్యార్థినీ,విద్యార్థులు తల్లిదండ్రులు,ఉద్యోగులు, వర్తక వ్యాపారులు ప్రయాణిస్తారు. హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన సూపర్ లగ్జరీ బస్ సర్వీసులను జూబ్లి బస్టాండ్ నుండి కరీంనగర్ వరకు నడుపుతు కరీంనగర్ తిరిగి జెబిఎస్ వరకు నడుపుతు డిపో మేనేజర్ డ్రైవర్లుకు వందలాది కిలోమీటర్ల పని భారం పెంచి తీవ్రమైన ఎండలో మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని డ్రైవర్లను వెదించడం డిపో మేనేజర్ కు తగదని డియం వైఖరి మార్చుకోవాలని గడిపె మల్లేశ్




సూచించారు. ఆదివారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ బస్ డిపో మేనేజర్ గా వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టిన నాటి హుస్నాబాద్ ప్రాంతంపై ఏమాత్రం అవగాహన లేకపోవడం ఏరూట్లలో బస్ సర్వీసులు నడిపితే ఆర్టిసికి ఆదాయం వస్తుందో తేలియక కొన్ని రూట్లను తనకు నచ్చినట్లు వెంటనే అగమేఘలమీద రద్దుచేసి ఆర్టిసి సంస్థకు నష్టం వాటిల్లే పనులను చేస్తున్న సంబంధిత రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు పట్టించు కోకపోవడం వల్లే డిపో మేనేజర్ ఆడిందే ఆటగా సాగుతోందని అందువల్ల హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ను సైతం తప్పుతోవ పట్టించి మంత్రికి చెడ్డపేరు తెస్తు ప్రజల్లో మంత్రి పోన్నం ప్రభకర్ నియోజకవర్గ ప్రజల విశ్వాసం కొల్పోయే పనులు డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు చేస్తున్నారని గడిపె మల్లేశ్ విమర్శించారు. ప్రభుత్వ ప్రైవేట్ బస్సులు ఏ ఒక్క రోజు కూడా చెకింగ్ చేసి బస్ సిట్లు,కిటికీలు అద్దాలు,క్లినింగ్,రోజు వాషింగ్ మిర్రర్, బస్సుల కండిషన్ బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులతో మాట్లాడి వివిధ రూట్లలొ సర్వే చేసి డిపోకు ఆదాయం పెంచేదుకు చర్యలు చేపట్టకుండా డిపో కార్యాలయం నుంచి అప్పుడప్పుడు బస్టాండ్ వెళ్లి రూంకే పరిమితమైనరే తప్పరూట్ సర్వే చేయడంలో డిఎం పూర్తిగా విఫలమయ్యాడని డిపోలో కంట్రోలర్స్ సరిపడా లేరనే సాకుతో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆర్టిసి సంస్థలో చాలా కాలంగా పనిచేస్తున్న సినీయర్లను అనారోగ్యంతో బాధపడుతు డ్యూటి చేస్తున్నా వారిని పక్కన బెట్టి డిఎం వెంకటేశ్వర్లు తనకు నచ్చిన డ్రైవర్,కండక్టర్ లను ఏరి కోరుకోని ఓడిలలో నియమించుకోవడం ఏమిటని సంస్థ నిబంధనలు అతిక్రమించినట్లేనని డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు ఇక్కడ ఇంకా ఇలాగే పనిచేస్తే బస్ డిపో మూసివేత దిశగా అడుగులు వేయడం ఖాయమని హుస్నాబాద్ ప్రాంత ప్రజలు ప్రయాణీకులుకు రావాణా సౌకర్యం మెరుగు పరచడానికి విధులు నిర్వహించాల్సిన డిఎం వెంకటేశ్వర్లు రాజాకీయాలు చేస్తున్నారని ఆర్టిసి యండి సర్జనార్,ఈడి,ఆర్ఎం, జిల్లా విజిలెన్స్ అధికారులు సమగ్రంగా పూర్తి విచారణ జరిపించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.

## మున్నూరు కాపుల ఐక్యతకు కృషి చేద్దాం

**జిల్లా అడా కమిటీ కన్వీనర్ ఆది కోటేశ్వరరావు.....:**



అన్నపురెడ్డిపల్లి / చంద్రుగొండ(**గౌతమ్ న్యూస్ ):** చంద్రుగొండ మండల కేంద్రంలో జరిగిన మున్నూరు కాపు సంఘ విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా భద్రాది కొత్తగూడెం జిల్లా కన్వీనర్ ఆది కోటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పూర్తిస్థాయిలో జిల్లా మున్నూరు కాపు సంఘం కమిటీ వేసేందుకు మండల కమిటీ నుండి అభిప్రాయాలను సేకరించారు. గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు మండల ,అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ,కోశాధికారులకు పోటీల్లో అనగా జిల్లా కమిటీ ఎన్నికలు పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు కార్యదర్శి వల్లాల ప్రసాద్, జిల్లా అడా కమిటీ కోకన్వీనర్ లంక నరసింహారావు,చుంచుపల్లి మండల అధ్యక్షులు బత్తిని నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు గణేష్, మనోహర్, చంద్రుగొండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామిశెట్టి సైదయ్య ,వెలగల మధు, కోశాధికారి అంచ కృష్ణ, సహాయ కార్యదర్శి కూసాల లక్ష్మీపతి, శెట్టిపల్లి కృష్ణయ్య, భూపతి రమేష్, ఆకుల శ్రీనివాసరావు, పులి సత్యం, రాంగిశెట్టి నరేష్, కాసిని రవికుమార్, భోగి కృష్ణ, గోరంట్ల శ్రీను, ఆకుల రాంబాబు, పసుపులేటి మంగయ్య, భూపతి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ -ఐఐటి, ఎన్.ఐ.టి పూర్వ విద్యార్థులతో ఐఐటి జెఇఇ పరీక్ష ప్రేపరషన్ స్ట్రాటెజీ, గైడెన్స్, మెంటార్షిప్ ఆన్లైన్ సెషన్స్ నిర్వహిస్తున్న

**స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్ ఇండియన్**



మహబూబాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్-మిషన్ విద్య విజ్ఞాన్ చారిటీ ప్రోగ్రాంలో భాగంగా ఐఐటి జెఇఇ అడ్వాన్స్ పరీక్ష ప్రేపరషన్ స్ట్రాటెజీ, గైడెన్స్, ఉచిత ఆన్లైన్ సెషన్స్, కౌన్సిలింగ్, తమ ఫౌండేషన్ ఐఐటి, ఎన్.ఐ.టి, ఐఐఐటి పూర్వ విద్యార్థులచే, అనుభవజ్ఞులచే సెషన్స్ నిర్వహిస్తునట్టు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ముడావత్ మోహన్ ఇండియన్, సీనియర్ టెలీకామ్ రీసెర్చ్ ఇంజనీర్, ఎన్.ఐ.టి వరంగల్ పూర్వ విద్యార్థి ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలో ఇంజనీరింగ్ విభాగంలో ప్రసిద్ధిగాంచిన ఐఐటి, ఎన్.ఐ.టి, ఐఐఐటిలో ప్రతిభగల పేద విద్యార్థులు అడ్మిషన్ అవ్వాలని, అందుకు కావాల్సిన సలహా, సూచనలు, కౌన్సలింగ్, మెంటార్షిప్ సెషన్స్, తమ ఫౌండేషన్ చూసుకుంటున్నట్లు తెలిపారు. ఉచిత ఐఐటి, జెఇఇ మెంటార్షిప్ సెషన్స్ రిజిస్ట్రేషన్ కొరకు తమ ఫౌండేషన్ వాట్సాప్ నంబర్ 78927 82387 కి సంప్రదించాల్సింగ కోరారు. తమ ఫౌండేషన్ పేద ప్రతిభగల విద్యార్థులకు ఎప్పుడు చేయూతగా ఉంటుంది. ప్రతి గ్రామాల్లో కనీసం 5-6 మంది ఐఐటి, ఎన్.ఇ.టి అడ్మిషన్ పొందేలా తమ గైడెన్స్, సపోర్ట్ సిస్టం ఏర్పాటు చేస్తున్నట్లు మోహన్ ఇండియన్ తెలిపారు.

## నా ఖమ్మం జిల్లాలో ప్రజాసేవే లక్ష్యం..

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి**

**గొల్లగూడెం ఈద్గా గ్రౌండ్ లో వాకర్లతో ఆత్మీయ ముచ్చట**

**కూరగాయల మార్కెట్ లో ప్రచారం**





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ **(గౌతమ్ న్యూస్ ):** నా సొంత ఊరు అయిన ఖమ్మం జిల్లాలో ప్రజా సేవ చేయడమే లక్ష్యమని, అందుకే ఎంపీ గా పోటీ చేశానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచారం చేపట్టారు. తొలుత 14వ డివిజన్ లోని గొల్లగూడెం ఈద్గా మైదానంలో వాకర్లతో కలిసి నడిచారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ముచ్చటించారు. స్థానికంగా కమతం రామకృష్ణ నివాసానికి వెళ్లి..తేనీరు స్వీకరించారు. వ్యాపారం ఎలా సాగుతోంది.. అంటూ రాపర్తి నగర్ లోని కూరగాయల మార్కెట్ సందర్శనలో వ్యాపారులను అడిగారు. దుకాణం.. దుకాణానికి తిరిగి హస్తం గుర్తుపై ఓటేసి .. భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రాంగణంలో మాజీ కార్పొరేటర్ తోట రామారావు షాప్ నకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వ్యాపారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తన స్వగ్రామం కూసుమంచి మండలం చేగొమ్మ అని, ఖమ్మంలో గృహం ఉందని అన్నారు. ఎంపీ గా జిల్లా ప్రజలకు నేరుగా ప్రజా సేవ చేసుకుంటానని తెలిపారు. అంతకుముందు పూలు జల్లుతూ.. కోలాటం నృత్యాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దొబ్బల సౌజన్య, మాజీ కార్పొరేటర్ దీపక్ చౌదరి, రైట్ ఛాయిస్ అధినేత మెండెం కిరణ్, నాయకులు మియా భాయ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, మల్లేపల్లి సర్పంచ్ బండి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, సాయికిరణ్, తోట ప్రసాద్, షరీఫ్, యోగా గురువు బోస్, వడ్డేబోయిన శ్రీనివాసరావు, తాళ్లూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉండి నా పాలనేంటో చూపిస్తా

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

## దమ్మపేట, అశ్వారావుపేట కార్నర్ సమావేశాలకు విశేష జనాదరణ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ **(గౌతమ్ న్యూస్ ):** నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ..ప్రజా సేవ చేస్తా అని, జన సంక్షేమమే నా ధ్యేయమనేది ఆచరణలో చూపుతామని కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి దమ్మపేట, అశ్వారావుపేట ల్లో నిర్వహించిన కార్నర్ సమావేశాలకు ప్రజలు విశేషంగా తరలివచ్చారు. ప్రధాన కూడళ్లు జనమయం గా మారాయి. వీరిని ఉద్దేశించి రఘు రాం రెడ్డి ప్రసంగిస్తూ.. తనది కూసుమంచి మండలం చేగొమ్మ అని.. విపక్షాల వారు నాన్ లోకల్ అని అంటే ఊరుకునేది లేదని తెలిపారు. తనకు భారీ మెజార్టీని అందించి గెలిపించాలని చేతులెత్తి మొక్కుతూ విజ్ఞప్తి చేశారు.

### అశ్వారావుపేట ఎమ్మెల్యే ..



జారే ఆదినారాయణ మాట్లాడుతూ..50 వేల మెజారిటీ తన నియోజక వర్గం నుంచి అందిస్తామని అన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే .. కోరం కనకయ్య మాట్లాడుతూ.. శ్రీనన్న, రఘురాం రెడ్డి కుటుంబాలపై అమిత అభిమానం తో.. తన నియోజక వర్గ పరిధి లేకున్నా ఇక్కడికి వచ్చి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. విద్యా, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్.. మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ.. బీ ఆర్ ఎస్ ను చిత్తు చిత్తు గా ఒడిద్దామని కోరారు.ఈ కార్యక్రమాల్లో.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్, టీ డీ పీ, సీ పీఎం, సీ పీఐ నాయకులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కామ్రేడ్లతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి భేటీ




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ **(గౌతమ్ న్యూస్ ):** సీ పీ ఐ, సీ పీ ఎం బలపర్చిన కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం నగరంలోని సీ పీ ఎం జిల్లా కార్యాలయానికి వెళ్ళారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులందరినీ కలిసి కరచలనాలు చేశారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, కల్యాణం వెంకటేశ్వ రావు తదితరులతో కలిసి సమావేశమయ్యారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. కమ్యూనిస్టుల సహకారం మరువలేనదని అన్నారు. తుమ్మల యుగేంధర్, కాంగ్రెస్ నగర కార్యదర్శి మహ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలో ప్రజలతో ఏకం కావాలి

## కార్యకర్తల సమావేశాల్లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ **(గౌతమ్ న్యూస్ ):** నాయకులు కార్యకర్తలు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రతి గడపగడపకు వెళ్లి తలుపు తట్టి ప్రజలను కలిసి వారితో మమేకమై కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి తన విజయానికి కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కార్యకర్తలను కోరారు. ఆదివారం రాత్రి తల్లాడ ,కల్లూరు, చంద్రుగొండ మండలం తుంగారం లో జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాల్లో నామ పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త ఎక్కడివారక్కడ తమ గ్రామాల్లో పని చేయాలని అన్నారు. బూతు స్థాయిలో యూనిట్ గా చేసుకుని తన విజయానికి కృషి చేయాలని చెప్పారు .ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు ఆశీర్వదించి పార్లమెంటుకు పంపడంతో పెద్దఎత్తున అభివృద్ధి చేయడం జరిగింది అని చెప్పారు. మళ్లీ ఆశీర్వదించి పార్లమెంటుకు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. పార్లమెంటుకు ఎక్కువ రోజులు హాజరై అధిక ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు సాధించి ఖమ్మం జిల్లా ప్రజల గౌరవాన్ని దేశస్థాయిలో ఇనుమడింపజేశానని చెప్పారు. జిల్లాలో జాతీయ రహదారులు వెనక తన కృషి చాలా ఉందన్నారు. కేంద్ర మంత్రులకు లేఖలు రాయడం ,మాట్లాడటం, పార్లమెంట్ సాక్షిగా కొట్లాడి జిల్లాకు జాతీయ రహదారులు తీసుకురావడం జరిగిందని చెప్పారు. ప్రతి కార్యకర్త ఒక నామ గా భావించి క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు ఈ సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, రేగా కాంతారావు,సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పార్టీ ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో కేసీఆర్ రోడ్ షో



హన్మకొండ (గౌతమ్ న్యూస్) ఏప్రిల్ 28: బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం హనుమకొండలో పర్యటించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి చౌరస్తా వరకు బస్సు యాత్ర నిర్వహించారు. చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ వద్ద కళాకారుల ఆటపాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సభ ప్రాంగణమంతా జై తెలంగాణ నినాదాలతో హోరెత్తింది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. వరంగల్ గడ్డతో విడదీయలేని సంబంధం ఉందని అన్నారు. తెలంగాణ చరిత్రకు, వైభవానికి ప్రతీక వరంగల్ అని, ఉద్యమ సమయంలో ఓరుగల్లు పోరుగల్లుగా మారితేనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. వరంగల్ ప్రజలు చైతన్యవంతులని, వరంగల్ పేరు చెప్పగానే మహనీయులు కాళోజి నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ గుర్తుకొస్తారన్నారు. మరో మూడు నెలల్లో స్టేషన్ ఘన్పూర్ లో ఉప ఎన్నిక రాబోతుందని డాక్టర్ తాటికొండ రాజయ్య ఎన్నికవ్వడం ఖాయమని కెసిఆర్ అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసామని, గతంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధి పథంలో నడిచిందని ఈ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆయన అన్నారు.



# రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందాం

## అప్పుడే కేంద్రంలో సుపరిపాలన సాధ్యం

## ఖమ్మం ఎంపీ గా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపిద్దాం

## కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ సమావేశంలో మంత్రి పొంగులేటి





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్**(గౌతమ్ న్యూస్ ):** ఈ సారి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని గె లిపించుకుందాం అని, అందుకోసం అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం సత్తుపల్లి లోని మాధురి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. బీ జే పీ పాలనలో దేశ పరువు, ప్రతిష్టలను విదేశాలకు తాకట్టు పెట్టారని విమర్శించారు. ఎనిమిది వందల మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్ర విభజన హామీలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. మన మేనిఫెస్టో పై బీ జే పీ దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఏ నాడూ ప్రజలను, ఎమ్మెల్యే లను, కనీసం మంత్రులను కూడా పట్టించుకో లేదని తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పులు కుప్పగా మార్చారనీ.. ఇకపై ఆయన్ను జనం నమ్మ బోరని అన్నారు.



### అర్హులందరికీ పథకాలు..

ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ జరుగుతుందని, పేదలందరికీ ఇందిరమ్మ ఇళు ఇస్తామని, రేషన్ కార్డులు, పింఛన్లు ఇతర హామీలన్నీ ప్రభుత్వం చిత్తశుద్ధి తో అమలు చేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు.

### రఘురాం రెడ్డిది సేవా కుటుంబం..

దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కి రామ సహాయం రఘురాం రెడ్డి కుటుంబం సేవ చేస్తోందని అన్నారు. నా సొంతూరు నారాయణపురం సత్తుపల్లి పరిధిలోనే ఉందని, ఈ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పవాళ్ళ దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు మువ్వా విజయ బాబు, మద్దినేని స్వర్ణ కుమారి, సీపీఐ, సీపీఎం శ్రేణులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మలేరియా కట్టడిలో మనం



ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు ఏప్రిల్ 25న 'ప్రపంచ మలేరియా దినం' నిర్వహిస్తున్నాయి. ప్రపంచ దేశాలు 2000 సంవత్సరం నుంచి మలేరియా నిర్మూలన, రోగ నిర్ధారణ, వైద్య రంగాల్లో గుణాత్మక ఫలితాలను సాధించి పిల్లలతో పాటు పెద్దలనూ మలేరియా నుంచి కాపాడుకుంటున్నాయి. ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 106 దేశాల్లో 330 కోట్ల మంది మలేరియా అంచున ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. 2021లో విశ్వవ్యాప్తంగా 6.27 లక్షల మలేరియా కారణ మరణాలు సంభవించడం విచారకరం. ప్రపంచ దేశాలు మలేరియా నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని, కొన్ని దేశాలు 'మలేరియా రహిత దేశాలు'గా ప్రకటించబడ్డాయని ఐక్యరాజ్యసమితి అభినందన పూర్వకంగా హర్షాన్ని వ్యక్తం చేసింది. వరుసగా మూడేళ్ల పాటు మలేరియా కేసులు నమోదుకాని దేశాలను 'మలేరియా రహిత దేశాలు'గా ఐరాస ప్రకటిస్తున్నది. 2007లో యూఏఈ, 2016లో శ్రీలంక లాంటి 9 దేశాలు, నేడు 43 దేశాలను ఐరాస జీరో మలేరియా దేశాలుగా ప్రకటించింది. 2025 నాటికి మరి కొన్ని దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు పరుస్తున్నాయి. 2019లో మలేరియా కేసులు బయటపడుతున్న 87 దేశాల్లో 46 దేశాలు 10 వేల కన్నా తక్కువ కేసులను నమోదు చేశాయని, 2000లో 26 దేశాలు మాత్రమే ఉన్నాయని ఐరాస గుర్తుచేసింది. 2020 నాటికి మరో 24 దేశాలు గత మూడేళ్లుగా మలేరియా కేసులు నమోదు కాలేదని, వీటిలో 11 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరాయని వివరించింది. చైనా, ఇరాన్, మలేషియా లాంటి మరో 8 దేశాలు 2020 నాటికి 'జీరో మలేరియా' దేశాలుగా గుర్తింపు పొందాయి. భూటాన్, కోస్టారికా, నేపాల్‌లు ఏడాదికి 100 లోపు కేసుల నమోదుతో మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి. 2027 నాటికి ఇండియా 'మలేరియా రహిత దేశం'గా వుండాలన్నది మన లక్ష్యం. మలేరియాకు కారణమైన దోమ కాటును నివారించడం ప్రథమ కర్తవ్యంగా బావించాలి. దోమ కాటు నివారణకు దోమ తెరలు, దోమలను వికర్షించే క్రీమ్‌లు/ద్రవాలు/కాయిల్స్/మ్యాట్స్ వాడటం, శరీరాన్ని కప్పేలా దుస్తులు ధరించడం, తలుపులు కిటికీలకు ఇనుప నెట్లు అమర్చుకోవడం లాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మురికి నీటి నిల్వలు లేకుండా స్వచ్ఛ భారత్ నిర్వహించడం లాంటివి మలేరియా నిర్మూలనకు దోహదపడతాయి. మలేరియా నివారించదగిన వ్యాధి. సరైన అవగాహనతో అడ్డుకట్ట వేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. మలేరియా సోకినా భయపడకుండా అందుబాటులో ఉన్న సరైన చికిత్సతో సకాలంలో వైద్య సలహాలు తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుంది. కరోనా విపత్తు విజృంభణతో మలేరియా లాంటి వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి రావచ్చని మరువరాదు. మలేరియాను సమర్థవంతంగా కట్టడి చేయడానికి దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిర్ధారణ, సరైన చికిత్సల పట్ల ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవడంతో పాటుగా అవసర నిధుల కేటాయింపు సమయానుకూలంగా జరగాలి. మలేరియాకు చికిత్స కన్న నివారణే సులభమని గమనిస్తూ, మలేరియా రహిత భారతదేశ నిర్మాణంలో మనందరం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని సుసాధ్యం చేద్దాం.

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి సవాళ్లు




భారత రాజ్యాంగం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు 1973లో కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రాజ్యాంగ మౌలిక స్వరూప లక్షణంగా పేర్కొన్నది. రాజ్యాంగ పరిషత్‌లో భారత రాజ్యాంగాన్ని రూపొందించే సమయంలో భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వుండాలా? లేక అధ్యక్ష తరహా ప్రజాస్వామ్యం వుండాలా? అనే అంశంపై లోతైన చర్చ జరిగింది. మునాయిదా కమిటీ సభ్యులు కె.ఎం. మున్షి వంటి కొంతమంది ప్రముఖులు మన దేశంలో అమెరికా తరహా అధ్యక్ష పాలనా విధానం వుండాలని భావించారు. కాని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ తదితరులు అధ్యక్ష పాలనా విధానంలో నియంతృత్వ అధికారాలకు అవకాశం ఉంటుందని, భారతదేశానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే మేలైనదని వాదించారు. ఫలితంగా భారతదేశంలో పార్లమెంటరీ విధానం కొనసాగుతూ ఇప్పుడు పద్దెనిమిదవ సాధారణ ఎన్నికలు జరుగుతున్నాయి. బిజెపి గతంలో కూడా అనేక సందర్భాలలో దేశంలో అధ్యక్ష పాలన అవసరం గురించి తెలిపింది. నరేంద్ర మోడీ గత దశాబ్ద కాలంగా పార్లమెంటరీ విధానంలో అధ్యక్ష తరహా పద్ధతులను అనుసరిస్తూ, పరోక్షంగా దేశాన్ని అధ్యక్ష తరహాలోనే పాలిస్తున్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

రాజ్యాంగ నిబంధనలు

భారత రాజ్యాంగంలోని 5వ భాగంలో రాజ్యాంగ నిర్మాతలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని స్పష్టంగా పొందు పరిచారు. రాష్ట్రపతి భారత రాజ్యాధినేతగా వ్యవహరిస్తూ నామమాత్ర అధికారాలు కలిగి వుంటారు. ప్రధాన మంత్రి నాయకత్వాన గల మంత్రిమండలి సమిష్టిగా నిర్ణయాలు చేస్తూ, పార్లమెంట్‌కు బాధ్యత వహించాలి. లోక్‌సభ, రాజ్యసభలు పార్లమెంట్‌గా వ్యవహరిస్తూ లోక్‌సభ నుండి 543 మంది, రాజ్యసభలో 250 మంది సభ్యులు వుంటారు. మంత్రిమండలి సభ్యులందరూ లోక్‌సభ లేదా రాజ్యసభ సభ్యులై ఉండాలి. లోక్‌సభలో మెజారిటీ ఉన్నంత కాలమే మంత్రిమండలి అధికారంలో ఉంటుంది. దీని అర్థం మంత్రిమండలి సమిష్టిగా పని చేస్తూ దేశానికి సంబంధించిన నిర్ణయాలు చేయాలి. గత పదేళ్లుగా భారత దేశంలో సమిష్టి నిర్ణయాలు, సమిష్టి బాధ్యతా సూత్రాలు అమలు జరగకుండా నరంద్ర మోడీ ఏకపక్ష నిర్ణయాలు అమలు చేస్తూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసే విధంగా పని చేస్తున్నారు. పెద్ద నోట్ల రద్దు విషయం కనీసం క్యాబినెట్ మంత్రులకు కూడా తెలియకపోవడం దీనికి ఉదాహరణ.

సాంప్రదాయాలు పాటించని ప్రధాని

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో సాంప్రదాయాలు ఒక భాగం. ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోడీ కనీస సాంప్రదాయాలు పాటించడం లేదు. పార్లమెంట్ సమావేశాలలో నరేంద్ర మోడీ తక్కువ రోజులు మాత్రమే హాజరవుతున్నారు. ఒకవైపు పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగా నరేంద్ర మోడీ అనేక సార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారు. మణిపూర్‌లో జరిగిన మారణహోమం సమస్యలపై కూడా అయన పార్లమెంట్‌లో మాట్లాడ్డానికి ఇష్టపడలేదు. ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిన తరువాత మాత్రమే సభలో సమాధానం చెప్పారు. వ్యవసాయ చట్టాలు వంటి అనేక బిల్లులను చర్చ లేకుండానే పార్లమెంట్‌లో ఆమోదింపచేశారు. మూజువాణి ఓటుతో చర్చ లేకుండానే బిల్లులను ఆమోదించడం పరిపాటిగా మారింది. భారత రాష్ట్రపతి భారత రాజ్య అధిపతిగా వ్యవహరిస్తారు. ఆ పదవిని గౌరవించడం ప్రధానమంత్రి కనీస బాధ్యత. రాజ్యాంగంలో 79వ నిబంధన ప్రకారం పార్లమెంట్ అంటే "రాష్ట్రపతి, రాజ్యసభ మరియు లోక్‌సభ". అంటే రాష్ట్రపతి పార్లమెంట్‌లో రాష్ట్రపతి భాగంగా ఉంటారు. నూతన పార్లమెంట్ భవన ప్రారంభం రాష్ట్రపతి చేత చేయించాలి. నరేంద్ర మోడీ ప్రారంభించిన నూతన పార్లమెంట్ భవన ఉత్సవానికి రాష్ట్రపతిని కనీసం ఆహ్వానించలేదు. ఇటీవల ఎల్.కె అద్వానీకి "భారత రత్న" అవార్డు ప్రదాన సమయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిలబడి అద్వానీకి (వృద్ధాప్య కారణంగా) అందించగా, ఆ సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ నిలబడకుండా కూర్చొని వుండడం ఆయన వ్యక్తిగత అహంభావ ధోరణిని తెలుపుతున్నది. నరేంద్ర మోడీ ధోరణులు సమిష్టి బాధ్యతతో వ్యవహరించే ప్రధానమంత్రి వలే కాకుండా, ఏకపక్ష ధోరణితో వ్యవహరించే అధ్యక్ష పాలన తరహాలో వుంటున్నది.

కార్పొరేట్ రాజకీయాలు – కేంద్రీకరణ

భారతదేశంలో విస్తృతంగా పెరిగిన కార్పొరేట్ రాజకీయాలు కూడా రాజకీయ అధికార కేంద్రీకరణకు దారితీశాయి. 1991లో ప్రారంభమైన ఆర్థిక సంస్కరణలు గత మూడు దశాబ్దాలుగా అన్ని రంగాలలో పెద్ద ఎత్తున ప్రైవేటీకరణకు దారితీసి, కార్పొరేట్ సంస్థలు పెద్ద ఎత్తున పెరిగాయి. కొర్పొరేట్ రంగ ప్రభావం రాజకీయ రంగంపై కూడా పడింది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత 4 దశాబ్దాల పాటు ఎన్నికలలో ప్రజాసేవ దృక్పథం కలవారు, సామాజిక కార్యకర్తలు, రాజకీయాల ద్వారా ప్రజాసేవ చేయాలనే ఆలోచన కలవారు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై ప్రజలకు సేవలు అందించారు. నిజాయితీగా పని చేశారు. కాని గత మూడు దశాబ్దాలలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలు తెచ్చిన మార్పులు రాజకీయ రంగంపై 'పెద్ద ప్రభావాన్ని చూపాయి. ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులుగా వ్యాపారవేత్తలు, ఎన్నారైలు వివిధ సంస్థల అధిపతులను నిలబెట్టి రూ. వేల కోట్లు ఖర్చు చేయటం ప్రారంభమైనది. వారు గెలిచిన తరువాత "క్రోనీ క్యాపిటలిజం" విధానాల ద్వారా లబ్ధి పొందటం, తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవటం జరుగుతున్నది. "క్రోనీ క్యాపిటలిజం" విధానాల ద్వారా భూములు, మైనింగ్ (ఖనిజ దోపిడి), ఇసుక, సెజ్‌లు మొదలగు వాటి ద్వారా ప్రజాప్రతినిధులు లబ్ధి పొందుతున్నారు. అటవీ సంపద, సహజ వనరులు పెద్ద ఎత్తున దోపిడి జరుగుతున్నాయి.

గత పదేళ్లుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ రాజకీయాలను పెంచి ప్రోత్సహిస్తున్నది. దాదాపు రూ.15 లక్షల కోట్లు కార్పొరేట్లను రాయితీగా ఇచ్చారు. గౌతమ్ అదానీ, అంబానీ వంటి వారి సంస్థలు కార్పొరేట్ విధానాల ద్వారా బలోపేతమైనాయి. గౌతమ్ అదానీ ఆస్తుల విలువ 2014లో రూ.50 వేల కోట్లు ఉండగా, 2023 నాటికి రూ.11 లక్షల కోట్లకు చేరాయి. ఓడరేవులు, బొగ్గు, విమానాశ్రయాలు, విద్యుత్ మొదలగు రంగాలలో గౌతమ్ అదానీ కంపెనీలు పూర్తిగా లబ్ధి పొందే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలు కొనసాగాయి. మన రాష్ట్రంలో కూడా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అదానీ కంపెనీలకు లాభం చేకూరే విధంగా నిర్ణయాలు చేసింది. దేశంలో కార్పొరేట్ రాజకీయాలు నిజాయితీగల వ్యక్తులకు, సామాజిక కార్యకర్తలకు, సామాజిక నిబద్ధత గలవారికి స్థానం లేకుండా చేశాయి. లోక్‌సభకు పోటీ చేయాలంటే రూ.100 కోట్లు, శాసనసభకు పోటీ చేయాలంటే కనీసం రూ.20 కోట్లు ఖర్చు చేసే అభ్యర్థుల కోసం ప్రధాన రాజకీయ పార్టీలు అన్వేషిస్తున్నాయి. ఈ ధోరణులు సాధారణ కార్యకర్తల పాత్ర తగ్గించటమే కాకుండా, రాజకీయ పార్టీలు కార్పొరేట్ స్వభావాన్ని సంతరించుకున్నాయి. కార్పొరేట్ రాజకీయాలలో జరిగే రాజకీయ అధికార కేంద్రీకరణకు నరేంద్ర మోడీ నిలువెత్తు ఉదాహరణగా చెప్పవచ్చు. కార్పొరేట్ సంస్థలు, కార్పొరేట్ మీడియా నరేంద్ర మోడీని ఆకాశం ఎత్తులో నిలబెడుతున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కార్పొరేట్ సంస్థలకు కూడా ఇష్టం లేదు.

భిన్న పార్టీలను సహించని ధోరణి

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో భిన్నమైన రాజకీయ పార్టీలు వుంటాయి. భారత దేశంలోగల భిన్నత్వానికి అనుగుణంగా దేశంలో బహు పార్టీ విధానం రూపు దిద్దుకున్నది. ప్రాంతీయ ఆకాంక్షలకు అనుగుణంగా అనేక పార్టీలు ఏర్పడ్డాయి. కేంద్రంలో ఒక పార్టీ అధికారంలో వుంటే రాష్ట్రంలో భిన్నమైన పార్టీలు అధికారంలో వుంటున్నాయి. వాస్తవంగా 1989 నుండి 2014 మధ్య కేంద్రంలో కూడా సంకీర్ణ ప్రభుత్వాలే కొనసాగాయి. ఇప్పుడు కేంద్రంలో బిజెపి అధికారంలో వుంటే కేరళలో ఎల్‌డిఎఫ్, తమిళనాడులో డిఎంకె, బెంగాల్‌లో తృణముల్ కాంగ్రెస్, ఒడిషాలో బిజు జనతాదళ్, తెలంగాణలో, కర్ణాటకలో కాంగ్రెస్ మొదలైన పార్టీలు అధికారంలో వున్నాయి. ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్య లక్షణం. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి గాని, దాని నాయకులైన నరేంద్ర మోడీ, అమిత్ షా లకు ఇది నచ్చటం లేదు. అన్ని రాష్ట్రాలలో తమ ప్రభుత్వాలు గాని, తమకు అనుకూలంగా ఉండే ప్రభుత్వాలు గాని వుండాలని వారు కోరుకుంటున్నారు. దీని కోసం రాష్ట్రాలలో తమకు నచ్చని ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేసి జైలులో పెట్టడం పెద్ద ఉదాహరణగా చెప్పవచ్చు. మహారాష్ట్రలో శివసేనను చీల్చివేసి, ఒక భాగంతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాంతీయ పార్టీలను తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలను గవర్నర్ల ద్వారా అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నారు. తాము దారిలోకి తెచ్చుకోవలసిన రాజకీయ నాయకుల పైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కంటాక్స్, ఎన్ఐఎ, ఐడబ్ల్యుఐ కేంద్ర దర్యాప్తు, నిఘా సంస్థలను ఉసిగొల్పుతున్నాయి. తమకు నచ్చని రచయితలు, పాత్రికేయులు, మీడియా సంస్థలను వేధిస్తున్నారు. న్యూస్‌క్లిక్‌కు చెందిన ప్రముఖ పాత్రికేయులు ప్రబీర్ పురకాయస్థను అరెస్ట్ చేసి అక్టోబర్ నుండి జైలులో వుంచారు. ఈ విధంగా భిన్నమైన రాజకీయ పార్టీల నాయకులను, వ్యక్తులను వేధించటం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పూర్తి విరుద్ధం.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం!

భారత ప్రజాస్వామ్యానికి పార్లమెంటరీ విధానమే ప్రాణప్రదమైనది. 2024 ఎన్నికలలో బిజెపికి, కూటమికి 400 స్థానాలు వస్తే రాజ్యాంగంలో అనేక మార్పులు చేస్తామని, జమిలి ఎన్నికలు తెస్తామని, 'లౌకిక విధానాన్ని' తొలగిస్తామని బిజెపి పార్లమెంట్ సభ్యులు బాహాటంగానే ప్రకటిస్తున్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్థానంలో అధ్యక్ష పాలనా విధానం తేవటం బిజెపి ఆలోచనా విధానాలలో వున్నదని అనేకమంది రాజ్యాంగ నిపుణులు, మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికే రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు చేస్తున్నది. రాష్ట్రాల హక్కులు హరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తున్నది. ప్రజల మధ్య మత విభజన చేస్తూ మతతత్వాన్ని రెచ్చగొడుతున్నది. న్యాయ వ్యవస్థ స్వతంత్రతపై దాడి చేస్తున్నది. న్యాయమూర్తుల నియామకంలో నిబంధనలు పాటించడం లేదు. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే దిశలో పౌర సమాజం, మేధావులు, విద్యావేత్తలు, ప్రజలు కృషి చేయవలసి ఉంది.

# టీడీపి మేనిఫెస్టో సూపర్ హిట్..!



ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు సైతం ఈసారి హోరాహోరీగా ఉండనున్నాయి.. ముఖ్యంగా కూటమిలో భాగంగా టిడిపి బిజెపి జనసేన పార్టీలు మూకుమ్మడిగా వైసిపి పార్టీని ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. నిన్నటి రోజున వైసీపీ మేనిఫెస్టో విడుదల చేయడం జరిగింది జగన్.. అయితే ఈ మేనిఫెస్టో కంటే మా మేనిఫెస్టోని బెటర్ అంటూ టిడిపి నేత చంద్రబాబు వ్యాఖ్యానిస్తున్నారు.. అయితే గతంలో ఇచ్చినటువంటి హామీలను సైతం 99% నెరవేర్చామంటూ సీఎం జగన్ తెలియజేశారు. వాటిని మరింత రూపుదిద్దుకొని ఈసారి ముందుకు తీసుకువెళ్లాలని చూస్తున్నామంటూ వెల్లడించారు. అయితే కూటానికి సంబంధించి మేనిఫెస్టో సూపర్ సిక్స్ అన్నట్టుగా తెలుస్తోంది. అయితే ఇందులో ఏమి యాడ్ చేస్తారనే విషయం ఇంకా తెలియలేదు.. తాజాగా జగన్ గారు విడిచినటువంటి మేనిఫెస్టో తర్వాత చంద్రబాబు మాట్లాడడం జరిగింది. ఎన్నికలకు ముందే జగన్ అస్త్ర సన్యాసం చేశారని కూటమి మేనుపోస్టో సూపర్ హిట్ వైసిపిపార్టీ మేనిఫెస్టో ఫట్ అన్నట్టుగా తెలియజేశారు. ఆల్రెడీ మాది సూపర్ హిట్ అయిపోయింది అన్నట్టుగా తెలిపారు. టిడిపి మేనిఫెస్టోలో అద్భుతాలు చూపెట్టడానికి ముఖ్యంగా పెన్షన్ 4000.. వికలాంగులకు 6000 రూపాయల పింఛన్ పెంపు. రైతులకు 20వేల రూపాయలు.. 18 ఏలు నిండిన మహిళలకు 1500 రూపాయలు.. ఇలాంటి వాటితో పాటుగా భారీ మేనిఫెస్టోతో సిద్ధమవుతున్నారు టిడిపి పార్టీ. సూపర్ సిక్స్ కి అదనంగా యాడ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. సూపర్ హిట్ అయ్యేటువంటి కోణంలోనే మేనిఫెస్టోను రూపొందించేలా కూటమి ప్లాన్ చేస్తోంది.. ఈ విషయాలను పార్టీ నేతలు కూడా తెలియజేస్తున్నారు. మరి ఏ మేరకు కూటమి మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుంటుందో చూడాలి మరి.. అయితే గతంలో కూడా చంద్రబాబు నాయుడు చెప్పినటువంటి హామీలను నెరవేర్చలేదని రూమర్ కూడా ఉన్నది.. మరి ఇలాంటి సమయంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు చూడాలి మరి. ఒకవేళ తీసుకున్న ప్రజలు వీటిని నమ్ముతారా లేదా అనే విషయం పైన కూడా ఆధారపడి ఉంది.

# వైకాపా పాలనలో ముస్లింలపై దాడులు, దౌర్జన్యాలు



నెల్లూరు: తెదేపా హయాంలోనే ముస్లింలకు న్యాయం జరిగిందని ఆ పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. నెల్లూరులోని షాదీ మంజిల్‌లో ఆయన ముస్లింలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పరిపాలన అంటే ప్రజారంజకంగా ఉండాలన్నారు. స్వార్థం కోసం దోపిడి చేసి మోసం చేస్తే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. "మా హయాంలో హైదరాబాద్‌లో ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేశాం. హజ్ హౌస్ నిర్మించి పలువురిని మక్కా పంపించాం. కడప, విజయవాడలో హజ్‌హౌస్‌లు నిర్మించాం. రూ.8 కోట్లు ఖర్చు పెట్టి షాదీ మంజిల్ కట్టించాం. ఐదేళ్ల వైకాపా పాలనలో ఒక్క భవనమైనా నిర్మించారా? మీకు రూ.10 ఇచ్చి రూ.100 దోచుకున్నారు. నిత్యావసరాలు సహా అన్నింటి ధరలు పెరిగాయి. నాసిరకం మద్యంతో కిడ్నీలు పాడై చనిపోతున్నారు. తెదేపా హయాంలో రొట్టెల పండుగను రాష్ట్ర స్థాయి పండగ చేశాం. అబ్దుల్ కలాం నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేశాం. వైకాపా పాలనలో ముస్లింలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయి" అని చంద్రబాబు అన్నారు.

# జలం.. గరళం

## జోరుగా నీటి దందా- పుట్టగొడుగుల్లా వెలిసిన వాటర్ ప్లాంట్లు

## విచ్చలవిడిగా రసాయనాల వాడకం

## కోట్లల్లో వ్యాపారం

## రోగాల బారిన పడుతున్న ప్రజలు

## ఎక్కడ కనిపించని తనిఖీలు

జగిత్యాలటౌన్: జలమే జగతికి మూలం.. అలాంటి జలం గరళమవుతోంది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా తాగునీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. వేసవి కాలం కావడంతో 'మూడు ప్లాంట్లు%ౌ% ఆరు క్యాన్లు' అనే తరహాలో దినదినాభివృద్ధి చెందు తోంది. పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వాహకులు లక్షలు సంపాదిస్తూ ప్రభుత్వ



ఆదాయానికి గండి కొడుతున్నారు. నీటి శుద్ధిలో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించ కుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమడుతున్నారు. క్యాన్ నీటికి అలవాటుపడిన ప్రజలు రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. పేరుకే మినరల్ వాటర్ కాని తాగి చూస్తే అంతా జనరల్ అని తెలుస్తోంది. జిల్లాలో వందలాది వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. వాటిలో ప్రమాణాలు పాటిస్తున్నవి కొన్ని మాత్రమే. ఇంత జరుగుతున్నా అటు అధికారులు గాని, ఇటు పాలకులు గాని పట్టించుకోకపోవడం గమనార్హం.

### పది రకాల అనుమతులు..

నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయలంటే పది రకాల అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అనారోగ్యాలకు ప్రధాన కారణం తాగు నీరేనని వైద్యులు చెబుతుంటారు. నీటిని కాచి, వడబోసి తాగమని సలహా ఇస్తుంటారు. అయితే అందుకు భిన్నంగా మినరల్ వాటర్ పేరుతో సాధారణ జలాన్ని క్యాన్ల ద్వారా ప్రజలకు అందిస్తున్నారు. కలుషితమైన నీటిలో బ్యాక్టీరియా చేరడం వల్ల వాటిని తాగిన వారు అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి. మినరల్



వాటర్ పేరుతో జరుగుతున్న విక్రయాల్లో ఫంగస్ చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. జిల్లాలో వాటర్ ప్లాంట్లు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

### నెలకు రూ. కోట్లలో నీటి అమ్మకాలు..

వేసవి కాలంలో వాటర్ ప్లాంట్ల ద్వారా జోరుగా నీటి వ్యాపారం జరుగుతుంది. జిల్లాలో 75 శాతం మంది వాటర్ ప్లాంట్లకు సంబంధించిన నీటినే తాగు తున్నారు. దీంతో వాటర్ ప్లాంట్లకు మరింత డిమాండ్ పెరిగింది. 20 లీటర్ల క్యాన్ ధర ఇంటికి వస్తే రూ.10 నుంచి రూ.15 వరకు తీసుకుం టున్నారు. సగటున వాటర్ ప్లాంట్ల ద్వారా రోజుకు లక్ష పైచిలుకు నీటి క్యాన్లు సరఫరా అవు తున్నాయి. ఈ లెక్కన ఒక్క రోజులోనే రూ.15 లక్షల పైచీలుకు నీటి వ్యాపారం సాగుతోంది. వేసవిలో ఒక్కొక్క ప్లాంటు నిర్వాహకులు ప్రతీ రోజు 200 నుంచి 250 క్యాన్ల వరకు అమ్ముతున్నారు. జిల్లాలో ఉన్న వాటర్ ప్లాంట్ల ద్వారా నెలకు సుమారు రూ.5 కోట్లకు పైగా నీటి వ్యాపారం సాగుతోంది. ఇక ఎండా కాలం కావడంతో చల్లని తాగు నీటి పేరిట 15 లీటర్ల కూల్ క్యాన్కు రూ.50 వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు.

### నిబంధనలకు నీళ్లు

ఆధునిక యంత్రాల సహాయంతో బోరు నీటిని మూడు దశల్లో మినరల్ వాటర్గా తయారు చేయాల్సి ఉంటుంది. ముందుగా నీటిని క్లోరినేషన్ చేయాలి. క్లోరినేషన్ చేసిన నీటిని ప్రత్యేకమైన శాండ్ ఫిల్టర్ ద్వారా వడబోసి, కార్బన్, మైక్రాన్ ఫిల్టర్ల ద్వారా శుభ్రం చేయాల్సి ఉంటుంది. తర్వాత మరో కంపార్ట్మెంట్లోకి నీటిని పంపి అల్ట్రా వైలెట్, ఓజోనైజేషన్ ప్రక్రియ ద్వారా ఎటువంటి బ్యాక్టీరియా లేకుండా మార్చాల్సి ఉంటుంది. చివరి దశలో ఆక్సిజన్ పంపడం ద్వారా ఆక్సీకరణ జరిపి రంగు, రుచి, వాసన లేకుండా శుద్ధి చేయాలి. ఈ నీటిని వారం రోజుల లోపు వినియోగించాలి. కానీ అందుకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు వేసవి సీజన్ కావడంతో క్యాన్లలో బోరు నీటిని పట్టి వినియోగదారులకు అనుమానం రాకుండా రుచి కోసం మితిమీరిన రసాయనాలను కలుపుతూ నిబంధనలకు నీళ్లు వదులుతున్నారు. మిషన్ భగీరథ నీటిలో 150 మినరల్స్ ఉంటే వాటర్ ప్లాంట్ నీటిలో అతి తక్కువ మినరల్స్ మాత్రమే ఉంటాయి.

### అనుమతులు తప్పనిసరి..

ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్కు బిఎస్ఐ అనుమతి పొందని వాటిపై జిల్లా ఆహార కల్తీ నియంత్రణ శాఖ అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి. కానీ వారు వారీ కార్యాలయాల్లో అగుపించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేయరు. ఆ శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా విధులు నిర్వ హిస్తున్నారు. కనీసం ఫోన్లో కూడా స్పందించరు. నాన్ బీఎస్ఐల వాటిపై మున్సిపల్ పరిధిలో మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలి. వాటర్ ప్లాంట్ల నిర్వహణకు సంబంధించిన సమస్యలను మున్సిపల్ పరిధిలో ఆర్డీవోకు నివేదిస్తే ప్రభుత్వ నిబంధనలను పాటించని వాటర్ ప్లాంట్లను సీజ్ చేసే అధికారం ఆర్డీవోకు, గ్రామ పంచాయతీల పరిదిలో నిబంధనలను పాటించని వాటర్ ప్లాంట్లను సీజ్ చేసే అధికారం ఆయా మండలాల తహసీల్దార్లకు ఉంది. వాల్టా చట్టం 133 ప్రకారం లోకల్ అధికారులు నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి. రసాయనాలు వాడే వారిపై చర్యలు తీసుకోవాలి : గడ్డం రమేష్, వినియోగదారుడు నీటి శుద్ధి కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటిం చడం లేదు. వాటిలో రుచి కోసం అనవసర రసాయనాలు వాడుతున్నారు. వీటి వల్ల ఆరోగ్యం పాడయ్యే అవకాశం ఉంది. వాటర్ ప్లాంట్లపై అధికారుల తనిఖీలు లేకపోవడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డబ్బులు కూడ ఎక్కువగా తీసుకోని ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారు. వాటర్ ప్లాంట్లపై పట్టణాలలో అయితే మున్సిపల్, గ్రామాల లోనయితే పంచాయతీ అధికారుల పర్యవేక్షణ ఉండాల్సిన అవసరం ఉంది.

# చేపలు ఎలా మాట్లాడుకుంటాయి వాటి రహస్య ప్రేమ భాష ఎలా ఉంటుంది



ల్యాబ్‌లోని చేపల తొట్టెలో అంతుచిక్కని క్లిక్‌మనే శబ్దాల నుంచి.. హ్యాడాక్ ఫిష్‌ల లయబద్ధమైన ధ్వనులు, టోడ్‌ఫిష్‌ల పాటల వరకూ నీటిలో అసలు చేపలు ఎలా మాట్లాడుకుంటాయనే అంశంపై శాస్త్రవేత్తలు దృష్టిసారిస్తున్నారు. అసలు చేపలు ఒకదానితో మరొకటి ఎలా మాట్లాడుకుంటాయని మీరు చేపల తొట్టిపై దృష్టిసారించినప్పుడు, నీటిలో దాదాపు ఎలాంటి శబ్దమూ లేదని అనిపించే చాలా చిన్న శబ్దాలు, చిన్నచిన్న నీటి బుడగలు మీరు గమనించొచ్చు. కానీ, నిజానికి సముద్రాలు శబ్దాలతో కళకళలాడుతుంటాయని న్యూయార్క్‌లోని కార్నెల్ యూనివర్సిటీ రీసెర్చర్ ఆరన్ రైస్ చెప్పారు. క్లిక్‌మనే శబ్దాలు, గుర్రుపెట్టడం, నీటిలో అలజడి సృష్టించినప్పుడు వచ్చే శబ్దాలు, చిన్నచిన్న అరుపులతో నీటిలో ఒకచేప మరొక చేపకు సంకేతాలు పంపిస్తుంటుంది. టోడ్‌ఫిష్ లాంటి కొన్ని చేపలు మరొక చేప కోసం పాటలు కూడా పాడుతుంటాయి. మరికొన్ని చేపలైతే హెర్రింగ్ చేస్తాయి. అంటే తమ జీర్ణనాళాల నుంచి వచ్చే శబ్దాలతో ఎదుటి చేపలకు సంకేతాలు పంపిస్తాయి. వీటి గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం. భిన్నమైన అవసరాల కోసం ఈ సంకేతాలను చేపలు ఉపయోగిస్తుంటాయి. ప్రత్యర్థులు వస్తున్నప్పుడు హెచ్చరించేందుకు, అప్రమత్తం చేసేందుకు, శృంగారానికి ఆహ్వానించేందుకు కూడా ఇలాంటి శబ్దాలను ఉపయోగిస్తుంటాయి. అరిస్టాటిల్ రచనల నుంచి సంప్రదాయ మత్స్యకార జానపదాల వరకూ గమనిస్తే, చేపలు మనం అనుకున్నదానికంటే ఎక్కువగానే మాట్లాడుకుంటాయని తెలుస్తుందని రైస్ చెబుతున్నారు. చేపలు చేసే శబ్దాలను నీటిలో ఏర్పాటుచేసిన పరికరాల సాయంతో మనం వినొచ్చు. 1930ల నుంచి నీటిలో శబ్ద తరంగాల పర్యవేక్షణలో చాలా పురోగతి కనిపించింది. ప్రస్తుతం హైడ్రోఫోన్స్‌గా పిలిచే అండర్‌వాటర్ మైక్రోఫోన్ల సాయంతో నీటిలో జీవజాతుల శబ్దాలను గమనిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో జలాంతర్గాములను పసిగట్టేందుకు అభివృద్ధిచేసిన టెక్నాలజీ సముద్రం అడుగున, నదులు, సరస్సుల్లో చేపలు ఎలా మాట్లాడుకుంటున్నాయో గమనించేందుకు సాయం చేస్తోంది. కాడ్, ట్యూనా, ట్రౌట్, సాల్మన్ లాంటి 'రే ఫిన్నిడ్ ఫిష్' జాతుల్లో ప్రస్తుతం గుర్తించిన 34,000 నుంచి 35,000 జాతుల్లో కేవలం 4 శాతం వాటిపై మాత్రమే శబ్ద తరంగాల ఉత్పత్తి విషయంలో పరిశోధకులు అధ్యయనం చేయగలిగారు. అయితే, ఇప్పటివరకు అంతుచిక్కని ఈ చేపల కమ్యూనికేషన్ వ్యవస్థలో కేవలం పైపై సంగతులపై మాత్రమే దృష్టి సారించగలిగామని రైస్ చెప్పారు. మూడింట రెండొంతుల చేపలు నీటి అడుగున శబ్దాలు చేస్తూ ఉండొచ్చని ఆయన అన్నారు. 2024 ఫిబ్రవరిలో జర్మనీలోని పరిశోధకులు డానియోనెల్లా సెరెబ్రమ్‌గా పిలిచే ఒక చిన్న పారదర్శకమైన చేపను సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయం కనుక్కొన్నారు. తన శరీరంతో పోల్చినప్పుడు ఈ చేప చాలా పెద్ద శబ్దం చేస్తుందని పరిశోధకులు గుర్తించారు. తమ ల్యాబొరేటరీలోని ఫిష్ ట్యాంక్‌లలో క్లిక్‌మనే శబ్దాలను విశ్లేషించిన అనంతరం వారు ఈ అవగాహనకు వచ్చారు. 12 మి.మీ.ల పొడవైన ఈ చేప 140 డిసిబెల్స్ శబ్దాలను ఉత్పత్తి చేసేందుకు "స్విమ్ బ్లాడర్"గా పిలిచే అవయవాన్ని ఉపయోగిస్తోంది. అయితే, ఈ శబ్దం దేని కోసం చేస్తోందో పరిశోధకులకు అంతుచిక్కలేదు. కేవలం, మగ చేపలు మాత్రమే ఈ శబ్దం చేస్తున్నాయని, బహుశా గుంపులో తమ స్థానాన్ని నొక్కి చెప్పేందుకే ఈ శబ్దాలు చేస్తూ ఉండొచ్చని కొందరు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. పునరుత్పత్తి, చోటుల గురించి సాధారణంగా చేపలు గొడవలు పడుతుంటాయి. సాధారణంగా చెప్పుకోవాలంటే ఆహారం, గూడు, సెక్స్ కోసం చేపలు కొట్లాడుకుంటాయని రైస్



చెబుతున్నారు. ఈ శబ్దాలు మనకు స్పష్టంగా వినిపించకపోయినప్పటికీ, చేపలకు బానే అర్థం అవుతూ ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "నీటి అడుగున శబ్దాలు గాలిలో కంటే ఐదు రెట్ల వేగంతో కదులుతుంటాయి" అని ఫ్లోరిడా యూనివర్సిటీలోని ఎకాలజిస్టు ఆడ్రే లూబీ చెప్పారు. "మీరు చేపల తొట్టెలో తలపెట్టి శబ్దం ఎక్కడి నుంచి వస్తోందో దృష్టి సారిస్తే, దాని మూలాలను కనుక్కోవడం చాలా కష్టం. అదే సమయంలో చేపలు ఈ విషయాన్ని ఇట్టే కనుక్కోగలవు" అని ఆయన తెలిపారు. లూబీ ఇప్పటివరకూ 1,200కుపైగా చేపల శబ్దాలను సేకరించారు. ఫిష్‌సౌండ్స్ అనే లైబ్రరీలో వీటిని పొందుపరిచారు. ఈ శబ్దాల్లో గుర్రు పెట్టడాలు, కిచకిచలు.. ఇలా చాలా శబ్దాలు కనిపిస్తాయి. వీటిలో కొన్ని ఎదుటి చేపలకు సంకేతాలు పంపే శబ్దాలను స్పష్టంగా గుర్తించొచ్చు.

### ప్రేమ భాషలు...

టోడ్‌ఫిష్ చూడటానికి చాలా సన్నంగా, కొట్లాటకు దిగేలా కనిపిస్తుంటాయి. కానీ, ఇవి అద్భుతంగా పాటలు పాడగలవని లూబీ చెప్పారు. ప్రస్తుతం ఫ్లోరిడాలోని గల్ఫ్ టోడ్‌ఫిష్‌పై ఆయన అధ్యయనం చేపడుతున్నారు. ప్రత్యుత్పత్తి సమయంలో నదీ ముఖద్వారాలు, నీళ్లలోని కొండ అంచులు, సముద్రపు నాచు ఉండేచోట తమ గూళ్ళ సమీపంలో ఈ మగ చేపలు ఆడవాటిని ఆకర్షించేందుకు గుంపులుగుంపులుగా పాటలు పాడుతుంటాయని లూబీ చెప్పారు. ఇవి గుర్రు పెడుతున్నట్లుగా పాటలను మొదలు పెడతాయి, ఆ తర్వాత 'బూప్' శబ్దాలు చేస్తాయి. అయ్‌స్టర్ టోడ్‌ఫిష్ లాంటి ఇతర టోడ్‌ఫిష్‌లు బోటు విజిల్ తరహా శబ్దాలు ఉత్పత్తి చేస్తుంటాయి. మేల్ బియర్డెడ్ టోడ్‌ఫిష్ అయితే, ఆడ చేపలను ఆకర్షించేందుకు హాంక్ శబ్దాన్ని చేస్తుంది. రంగురంగుల్లో కనిపించే ఉప్పునీటి చేపలైన డామ్‌సెల్ఫిష్‌లు కూడా మంచి పాటలు పాడుతాయి. పశ్చిమ పసిఫిక్‌లోని పగడపు దిబ్బల్లో జీవించే అంబోన్ డామ్‌సెల్ఫిష్‌లోని మగ చేపలు ఆడ చేపలను ఆకర్షించేందుకు మరో అడుగు ముందుకువేస్తున్నాయి. తైవాన్‌లోని ఒక పగడపు దిబ్బలోని ఈ జీవులపై అధ్యయనం చేసినప్పుడు.. ఒక హైపిచ్ సౌండ్లను గుర్తించారు. ఇక్కడ ఆడ చేపలను ఆకర్షించేందుకు కారు అద్దంపై నీళ్లను తుడిచేటప్పుడు రబ్బరు చేసే శబ్దాలను మగ చేపలు చేస్తున్నట్లు గమనించారు. తమ గూళ్లను రక్షించేందుకు కొన్ని డామ్‌సెల్ఫిష్‌లు నోటి పళ్లను కొరుకుతూ శబ్దాలు కూడా చేస్తున్నట్లు కనిపెట్టారు. మగ హ్యాడాక్ చేపలు కూడా కొన్ని పాటలు, లయబద్ధమైన శబ్దాలతో ఆడ చేపలను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తుంటాయి. ఈ శబ్దాలే ఆడ చేపల్లో ఉద్రేకానికి కారణం అవుతాయి.

### స్నేహితులకు సంకేతాలు..

హెర్రింగ్, షేడ్స్, సార్డీన్‌లాంటి చేపల కుటుంబమైన క్లూపీడేలోని కొన్ని జాతులైతే ఇతర చేపలతో మాట్లాడేందుకు చేసే శబ్దాలపై ఎన్నో జోకులు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఈ చేపలు జీర్ణ నాళాల్లోని శబ్దాల సాయంతో ఇతర చేపలకు సంకేతాలు పంపిస్తుంటాయి. "ఈ చేపలపై శాస్త్రవేత్తలు జోకులు వేసుకుంటారు. ఈ చేపల శబ్దాలను మొదట గుర్తించినవారు వీటికి 'ఫాస్ట్ రిపిటీటివ్ టిక్స్' అని పేరు పెట్టారు. వీటినే ఫార్ట్ సౌండ్స్ అని కూడా జోకులు వేసుకునేవారు" అని లూబీ అన్నారు. పసిఫిక్ హెర్రింగ్‌పై జరిపిన ఒక అధ్యయనంలో ఈ శబ్దాలకు.. ఆ చేపలు ఏ ఆహారం తీసుకుంటున్నాయి? అవి గాల్చి పీల్చుకుంటున్నాయా? లాంటి అంశాలతో సంబంధంలేదని తేలింది. దీంతో జీర్ణ సమయంలో వచ్చే గ్యాస్ లేదా నోటి ద్వారా పీల్చుకునే గాలే ఈ శబ్దాలకు కారణమనే వాదన తప్పని రుజువైంది. సాధారణంగా ఈ చేపలు వాటి మలద్వార ప్రాంతంలోని గ్యాస్‌ను కడుపు లేదా స్విమ్ బ్లాడర్ ద్వారా బయటకు పంపిస్తూ ఈ జీర్ణాశయ శబ్దాలను చేస్తుంటాయి. కొన్ని సెకన్ల పాటు వినిపించే ఈ శబ్దాలు ఎక్కువగా రాత్రిపూట సంకేతాలను పంపించేందుకు ఉపయోగిస్తూ



ఉండొచ్చని లాబీ అన్నారు.

### వేటాడే జంతువుల నుంచి తప్పించుకునేందుకు..

కొన్ని చేపలు ఇతర చేపలను ఆకర్షించడానికి కాకుండా, దూరంగా ఉంచేందుకు కూడా ఇలాంటి శబ్దాలను చేస్తుంటాయి. ఉదాహరణకు స్క్వీకర్ క్యాట్‌ఫిష్‌ను తీసుకోండి. ఇది తన ప్రత్యర్థులను భయపెట్టేందుకు కరకరమనే శబ్దం చేస్తుంటుంది. మరొక జాతి అయిన బ్లాక్‌బార్ ట్రిగ్గర్‌ఫిష్ అయితే, ఇతర జాతులు బెదిరించినప్పుడు, చిన్న డప్పు కొట్టే తరహా శబ్దాలను చేస్తుంది. ఇది దాదాపు 85 మిల్లీ సెకండ్లపాటు మాత్రమే ధ్వనిస్తుంది. సొర చేపల కుటుంబానికి చెందిన స్టింగేస్ చేపలు కూడా శబ్దాలను చేస్తుంటాయని స్వీడిస్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్‌కు చెందిన శాస్త్రవేత్తల తాజా పరిశోధనలో తేలింది. ఇదివరకు పిల్లలకు ఆహారం ఇచ్చేటప్పుడు సొర చేపలు, ఆ కుటుంబానికి చెందిన మరికొన్ని మాత్రమే శబ్దాలు చేస్తాయని గతంలో భావించేవారు. కానీ, ఇప్పుడు రేస్ చేపలు కూడా ఆహారం ఇచ్చిన తర్వాత శబ్దాలు చేస్తాయని తాజాగా తేలింది. అయితే, మాన్‌గ్రూవ్ విప్రేస్, కౌటెయిల్ స్టింగ్‌రేస్ కూడా ఏదైనా ముప్పుకు గురైనప్పుడు హైఫ్రీక్వెన్సీ శబ్దాలు చేస్తాయని పరిశోధకులు గమనించారు.

### గూడును కాపాడుకునేందుకు

కొన్ని సందర్భాల్లో చేపలు చేసే శబ్దాలు చాలా సంక్లిష్టంగానూ ఉంటాయి. యూరప్, మధ్యధరా, ఏడ్రియాటిక్ సముద్ర ప్రాంతాల్లో కనిపించే కార్క్‌వింగ్ రాసే చేపలు నాలుగు భిన్న రకాల శబ్దాలను చేస్తుంటాయి. వీటిలోని ఆడ కర్క్‌వింగ్ చేపలపై అధ్యయనం అనంతరం ఈ శబ్దాలను గుసగుసలు, తీవ్రమైన గుసగుసలు, క్లిక్‌లు, ఫ్లాప్‌లుగా వర్గీకరించారు. కార్క్‌వింగ్ రాసెస్ వేగంగా తమ నోర్లను మూసి తెరుస్తూ, దవడలతో క్లిక్‌మనే శబ్దాలు చేస్తుంటాయి. ఇతర చేపలపై దాడి చేసేటప్పుడు లేదా దాడిని తిప్పికొట్టేటప్పుడు, ఈ శబ్దాలు కాస్త గట్టిగా వినిపిస్తాయి. ఫ్లాప్ శబ్దాల విషయానికి వస్తే, మగ చేపలు ఆహారం లేదా గూడుకట్టుకునే పదార్థాలు తీసుకొచ్చినప్పుడు ఆడ చేపలకు వినిపించేలా ఈ శబ్దాలు చేస్తుంటాయి.

### మహా సముద్రాల్లో శబ్దాలు

చేపలు తమతో తాము మాట్లాడుకునేందుకు ఉపయోగించుకునే సంకేతాల గురించి కొత్త విషయాలు తెలిసేకొద్దీ కొత్త కొత్త సమస్యలు కూడా బయటకు తెలుస్తున్నాయి. షిప్పింగ్, చమురు, గ్యాస్ అన్వేషణతోపాటు తీరాల్లో పవన విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో నీటిలోని చేపల కమ్యూనికేషన్ వ్యవస్థలు ప్రభావితం అవుతున్నాయని, వీటి వల్ల చేపలు మాట్లాడుకోవడం కష్టం అవుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రద్దీగా ఉండే రోడ్డు పక్కన నిలబడి ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకోవడానికి ప్రయత్నించినట్టే ఇది ఉంటుందని రైస్ చెప్పారు. "పక్క నుంచి ఒక ట్రక్ వెళ్తే ఎదుటివారు చెప్పేది వినడం ఎంతో కష్టం అవుతుంది కదా. ఎదుటివారు చెప్పేది మనకు సరిగా వినపించదు. ఒక్కోసారి తప్పుగా అర్థం చేసుకుంటాం" అని ఆయన అన్నారు. పెరుగుతున్న ఈ శబ్దాలతో చేపలపై ఒత్తిడి పెరిగి, కొన్ని శారీరక దుష్ప్రభావాలు కూడా రావచ్చు. నౌకల వల్ల వచ్చే శబ్దాలతో తిమింగలాల మధ్య కమ్యూనికేషన్ దెబ్బతింటోందని ఇప్పటికే అర్థమైంది. శబ్దాలు మరీ ఎక్కువైనప్పుడు చేపల ఇంద్రియాల పనితీరులోనూ మార్పు వస్తుందని అధ్యయనాల్లో తేలింది. డస్కీ డామ్‌సెల్ఫిష్‌పై చేపట్టిన ఒక అధ్యయనంలో విపరీతమైన శబ్దంతో సంగీతం లేదా ధ్వనులకు వీటిని గురించేసినప్పుడు వీటిలో ఆందోళన పెరుగుతోందని, మతిమరుపు కూడా వస్తోందని వెల్లడైంది. ఇప్పటికీ చాలావరకూ చేపల కమ్యూనికేషన్ వ్యవస్థ అంతుచిక్కకుండా ఉన్నప్పటికీ, వీటి గురించి మరింత తెలుసుకునేందుకు వీటి రికార్డులను సేకరించడం చాలా ముఖ్యం. "దీనిలో చాలా అంతుచిక్కని విషయాలు ఉన్నప్పటికీ, అసలు చేపలు ఎలా జీవిస్తున్నాయి? ఇతర జీవులతో ఎలా కమ్యూనికేట్ అవుతున్నాయి? లాంటివి తెలుసుకోవడానికి ఇది చాలా ముఖ్యం. ఈ విషయంలో తెలుసుకోవాల్సింది చాలా ఉంది" అని రైస్ అన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రఘునందన్ రావు కౌంటర్..



మెదక్ లో మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. బీజేపీపై సీఎం రేవంత్ రెడ్డి దుష్ప్రచారం ప్రారంభించారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేసే కుట్ర చేస్తుందని 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మోడీ మారుస్తాడని రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. దేశంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలపై సర్జికల్ స్ట్రైక్ జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు.. అంబేడ్కర్ మళ్ళీ పుట్టి వచ్చి రాజ్యాంగాన్ని మార్చాలని చూసినా.. మార్చడం జరగదు అని ప్రధాని మోడీ స్పష్టంగా చెప్పారని రఘునందన్ రావు పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నా రాజ్యాంగం మార్చలేదు.. మళ్ళీ అధికారంలోకి వచ్చినా రాజ్యాంగం మార్చమని రఘునందన్ రావు తెలిపారు. ఇప్పటికీ 106 సార్లు రాజ్యాంగ సవరణ జరిగింది.. అందులో మెజారిటీ సార్లు కాంగ్రెస్ హయాంలో జరిగిందన్న విషయం సీఎం గుర్తుపెట్టుకోవాలని గుర్తు చేశారు. సెక్యులరిజం అనే పదం రాజ్యాంగంలో లేకున్నా.. ఇందిరాగాంధీ ఆనాడు రాజ్యాంగంలో చేర్చిందన్నారు. అంబేడ్కర్ ని ఎన్నికల్లో ఓడించింది కాంగ్రెస్ పార్టీ.. ఆయనికి భారత రత్న ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీకి మనసు రాలేదని తెలిపారు. సీఎం రేవంత్ మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని దుయ్యబట్టారు. మరోవైపు.. బీఆర్ఎస్ పై రఘునందన్ రావు విరుచుకుపడ్డారు. జై శ్రీ రామ్ అంటే కేసీఆర్, కేటీఆర్ కి నొప్పి ఎందుకు అని ప్రశ్నించారు. జై శ్రీ రాం కాకుండా.. జై కేసీఆర్ అనాలా అని విమర్శించారు. కేసీఆర్ వంద అబద్ధాలు ఆడితే.. రేవంత్ వెయ్యి అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చాడని పేర్కొన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి అబద్ధాల్లో అవిభక్త కవలలని తీవ్ర విమర్శలు గుప్పించారు.

## 12 ఎంపీ సీట్లు వస్తే కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు వస్తుంది..



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనల్ని ప్రజలు ఓడించలేదు.. మనల్ని మనమే ఓడించుకున్నామని కేటీఆర్ తెలిపారు. మనం కూడా జై శ్రీరామ్ అందాం.. రాముడు అందరివాడు.. రాముడు బీజేపీ ఎమ్మెల్యే కాదు, ఎంపీ కూడా కాదన్నారు. కరీంనగర్ జిల్లాకు ఏం చేశారో చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కు కేటీఆర్ సవాల్ విసిరారు. కరీంనగర్ లో బీజేపీ, బీఆర్ఎస్ కే మధ్య పోటీ అన్నారు. కాంగ్రెస్ తో పోటీ లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి ముక్కు మొహం తెలియని వాడిని తీసుకువచ్చి నిలబెట్టారు.. కరీంనగర్ పార్లమెంటుకు జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి పోటీ చేయాలని ఉండేదన్నారు. రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్ లో కరీంనగర్ కు డమ్మీ అభ్యర్థి నిలబెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థికి కండువా లేకుండా తిప్పాపూర్ బస్టాండ్ లో నిలబెడితే ఆ పార్టీ కార్యకర్తలు కూడా గుర్తించరని ఎద్దేవా చేశారు. ఈ ఎంపీ ఎన్నికల్లో 12 సీట్లు బీఆర్ఎస్ కు వస్తే కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసించే రోజు సంవత్సరంలోపు వస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి రాజధాని, కేంద్ర పాలిత ప్రాంతం, రాజ్యాంగం మారుస్తాం, డీలిమిటేషన్ లో అన్యాయం జరగవద్దు.. అంటే అడ్డుకునే శక్తి ఒక్క గులాబీ కండువాకే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. 2014లో బడే భాయ్.. 2024లో చోటా భాయ్ మోసం చేశారని ఆరోపించారు. 30 లక్షల కోట్లు రోడ్ సెస్ పేరిట వసూలు చేసి అందులో సగం సొమ్ముతో అంబానీ లాంటి వాళ్లకు రుణమాఫీ చేశారని దుయ్యబట్టారు. తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోడీ అని మండిపడ్డారు. పదేళ్లలో ప్రజలను మోసం చేసినవాడు నరేంద్ర మోడీ అని అన్నారు. మరోవైపు.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారులు మాట వినేవారు.. ఇప్పుడు సుంకరి కూడా పిలిస్తే రావడం లేదు.. మనకు అవమానం కాదా అని ప్రశ్నించారు. వరి పంటకు ఇస్తానన్న 500 రూపాయల బోనస్ బోగస్ అయింది.. ఆరు హామీలు కావడం లేదని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఉచిత బస్సు ఉచిత విద్యుత్ పథకాలు కూడా మాయం అవుతాయని కేటీఆర్ తెలిపారు. 70 ఏళ్ల వయసులో తుంటి విరిగినా కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో తిరుగుతున్నారు.. తల్లి లాంటి పార్టీకి కష్టం వచ్చినప్పుడు పంచాయతీలు పక్కన బెట్టి ఎండను లెక్క చేయకుండా ముందుకు రావాలని కార్యకర్తలకు సూచించారు. రోజులో ఉదయం గంట, సాయంత్రం గంట కష్టపడితే విజయం మనదే అని కార్యకర్తలకు జోష్ నింపారు. ఫోటోలు దిగి వాట్సాప్ లో ఫోటోలు పెట్టుడు కాదు.. అన్నీ అడగాలన్నారు. అధికార పార్టీకి తొత్తులుగా మారిన అధికారులు, తోకాడిస్తున్న పోలీసులు మళ్ళీ మన మాట వినాలంటే మనకు 10 - 12 సీట్లు రావాలని కేటీఆర్ పేర్కొన్నారు. సంవత్సరంలోగా మళ్ళీ కేసీఆర్ రాష్ట్రాన్ని శాసించే రోజు రావాలంటే.. మన గెలుపే సమాధానం కావాలన్నారు. పంచాయతీలు, పగలు పక్కనపెట్టాలని కేటీఆర్ కార్యకర్తలకు సూచించారు.

## టీడీపీ మేనిఫెస్టోను ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదు..



టీడీపీ, చంద్రబాబు మేనిపెస్టోను ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదని మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. మేనిఫెస్టోను అమలుపరచి విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించలేదన్నారు. 2014 నుంచి 2019 కాదు , చంద్రబాబు 14 ఏండ్ల సీఎంగా ఎప్పుడూ మేనిఫెస్టో అమలు చేయలేదన్నారు. చంద్రబాబుకి క్రెడిబులిటీ లేదని , 10 శాతం కూడా అమలు చేయరని మంత్రి ధర్మాన తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల కోసం ఒక గమ్మత్తు చేయాలనుకుంటారని.. సూపర్ సిక్స్‌ను జనం నమ్మడం లేదన్నారు. సీఎం జగన్ నూటికి నూరుపాళు మేనిఫెస్టోను అమలు చేశారని మంత్రి తెలిపారు. వైసీపీ మేనిఫెస్టోపై ప్రజలు ఆసక్తిగా చర్చిస్తున్నారన్నారు. మేనిఫెస్టోపై వైసీపీ ఒక విశ్వాసం కలిగించిందని అన్నారు. వైసీపీ అమలు చేసిన పథకాలు ఫీడ్‌బ్యాక్ ప్రకారం కొనసాగిస్తున్నామన్నారు. పథకాల అమలులో నిబద్ధత ఉంది కనుకనే సాధ్యాసాధ్యాలపై దృష్టి పెట్టామన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను చిత్తుకాగితంగా భావిస్తారని మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. బాధ్యతారాహిత్యంగా చంద్రబాబు పథకాలు ప్రకటించారని ఆరోపించారు. మేనిఫెస్టో అనేది వైసీపీకే ఉందన్నారు. టీడీపీ వాళ్లు 600 ప్రకటిస్తారు , తరువాత ఏం అమలు చేయరని మంత్రి అన్నారు.

## వైసీపీ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉంది




వైసీపీ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందని రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ కొనియాడారు. పేదరిక నిర్మూలనకు దివ్య ఔషదం నవరత్నాలు ప్లస్ మ్యానిఫెస్టో అని పేర్కొన్నారు. నోటి వెంట ఒక మాట వస్తే అమలు చేసే సీఎంగా జగన్ పేరు తెచ్చుకున్నారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి వేణు మీడియాతో మాట్లాడుతూ అలవికాని 600 హామీలు ఇచ్చి చంద్రబాబు వాటిని తుంగలో తొక్కారని ఆరోపించారు. మళ్లీ అదే మోసంతో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టో సూపర్ హిట్ అవుతుందని రాజానగరం వైసీపీ అభ్యర్థి జక్కంపూడి రాజా అభిప్రాయపడ్డారు. నయవంచన, వెన్ను పోట్లు ఒక వైపు, విశ్వసనీయత మరో వైపు పోటీ పడుతున్నాయని అన్నారు. వ్యవసాయం ఒక పండుగాగా జగన్ మార్చారని పేర్కొన్నారు. వ్యవసాయం, అక్వా రంగాలు ఉచితంగా ఉచిత విద్యుత్ అందిస్తామని, అన్నివర్గాల పేదవారికి సాయం చేసే కార్యక్రమం చేస్తున్నామని వివరించారు. టీడీపీకి ఇవే ఆఖరి ఎన్నికలని , ఈ ఎన్నికల తర్వాత టిడిపి కనపడదని అన్నారు. కారణం లేకుండానే పవన్ పొత్తు పెట్టుకున్నాడని అన్నారు.

# గ్రేటర్‌లో ఏపీ ఎన్నికల హీట్..!

# నియోజకవర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు

### ఫంక్షన్ హాల్స్, కన్వెన్షన్ సెంటర్లలో నిర్వహణ

### అభ్యర్థుల తరపున రంగంలోకి ప్రత్యేక టీమ్‌లు

### చార్జీలు చెల్లిస్తాం ఓటేసేందుకు రావాలని వేడుకోలు

### తమను గెలిపించాలని అభ్యర్థుల విజ్ఞప్తులు



హైదరాబాద్ సిటీ: గ్రేటర్ హైదరాబాద్ ఎంపీ ఎన్నికల కంటే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేడి మహానగరంలో అధికంగా ఉంది. ఎవరి నోట విన్నా ఏపీ ఎన్నికల గురించే చర్చ..! ఏపీలో ఎన్నికల బరిలో




నిలిచిన అభ్యర్థులు సైతం హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్న వారి ఓట్లపై గురిపెట్టారు. ఏపీలోని పలు నియోజకవర్గాల్లో గెలుపోటములను నిర్ణయించే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అభ్యర్థులు తమ తమ నియోజకవర్గ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. వారిని కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు అక్కడే పసందైన విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. తమకు ఓటు వేయాలని వేడుకుంటున్నారు. దీనికోసం గ్రేటర్‌లో ప్రత్యేకంగా ఏపీకి చెందిన అభ్యర్థుల టీమ్‌లు రంగంలోకి దిగాయి.

### పసందుగా ఆత్మీయ సమావేశాలు

ఏపీలోని రాజానగరం నియోజకవర్గానికి చెందిన ఓటర్లకు గత ఆదివారం రాత్రి మియాపూర్‌లోని సత్యసాయి కన్వెన్షన్ సెంటర్‌లో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టీడీపీ, జనసేన పార్టీల నేతలు హాజరై కూటమికి ఓటు వేసి గెలిపించాలంటూ ఓటర్లను కోరారు. ఈ సమావేశంలో పెద్దఎత్తున యువత పాల్గొనడం జనసేన అభ్యర్థికి ఎనలేని ఉత్సాహాన్నిచ్చినట్టు తెలిసింది. సమావేశం అనంతరం ఆయన అందరికీ విందు ఏర్పాటు చేసిన్నట్టు సమాచారం. అనంతపురం జిల్లాకు చెందిన వైసీపీ అభ్యర్థి కూడా నగరంలో నివాసముంటున్న తన నియోజకవర్గ ఓటర్లకు ప్రముఖ హోటల్‌లో ఆదివారం రాత్రి ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. రూ. 4వేల విలువైన మద్యం ఫుల్‌బాటిల్ ను కూడా అందించినట్టు తెలిసింది. ఆదివారం నగరంలోని పలు హోటల్స్, కన్వెన్షన్ సెంటర్లు మొత్తం ఏపీ ఓటర్లతో కిటకిటలాడనున్నాయి. ఈ సందర్భంగా ఓటేసేందుకు వచ్చే ఓటర్లకు రాను, పోను బస్ చార్జీలు అందిస్తామని, అవసరమైతే వాహనాలు కూడా ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు చెబుతున్నారు. తమను ఓటేసి గెలిపించాలని ప్రాధేయపడుతున్నారు.

### గెలుపోటములు నిర్ణయించే ఓట్లు..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏపీలోని వివిధ జిల్లాలకు చెందినవారు పెద్దఎత్తున ఉపాధి పొందుతున్నారు. వారిలో చాలావరకు తమ సొంతూర్లలోనే ఓట్లున్నాయి. సుమారు 10వేల నుంచి 60వేల ఓట్ల వరకు ఉన్నట్టు తెలిసింది. ఆ ఓట్లు కొన్ని నియోజకవర్గాల్లో గెలుపోటములను కూడా నిర్ణయిస్తాయి. అందుకే ఇక్కడ ఉపాధి పొందుతున్న ఏపీ ఓటర్లను గుర్తించి వారిని ఓటేసేందుకు తీసుకొచ్చే విధంగా అభ్యర్థులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు ప్రత్యేకటీమ్‌లు ఏర్పాటు చేసుకున్నారు. ఆయా టీమ్‌లు నగరంలో ఉంటున్న ఓటర్లను గుర్తించి వారి మొబైల్ నంబర్లు సేకరిస్తున్నారు. తర్వాత ఫోన్‌కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా నగరంలోని కన్వెన్షన్ సెంటర్లు, ఫంక్షన్స్ హాల్స్, వివిధ హోటళ్లలో సమావేశాలు నిర్వహిస్తున్నట్టు సమాచారమిస్తున్నారు. లోకేషన్ షేర్‌చేయడంతోపాటు, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసుకుని ఫలానా చోటుకి రావాలంటూ సూచిస్తున్నారు. వివిధ నియోజకవర్గాల వారీగా ఓటర్లతో వచ్చే ఆదివారం సమావేశాలు నిర్వహించడానికి ఇప్పటికే పలు ఫంక్షన్ హాల్స్, హోటల్స్‌ను బుకింగ్ చేసుకున్నట్టు తెలిసింది.

# ప్రజాస్వామ్యానికి ఊపిరి వామపక్షాలే

మనం ఇప్పుడు సాధారణ ఎన్నికల ముంగిట్లో వున్నాం. ఈ ఎన్నికల ప్రచార సరళిని చూస్తే చాలు! ప్రజల కోసం పని చేస్తున్నది ఎవరు? మతం కార్డుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చి ఓట్లు కొల్లగొట్టాలనుకుంటున్నది ఎవరు? అనేది అర్థమౌతుంది. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, సమాఖ్య విధానానికి ప్రమాదం పొంచి వున్న నేటి పరిస్థితుల్లో సిపిఎంను, వామపక్షాలను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. 2004 పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పరాజయం పాలైంది. ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ తగిన మెజారిటీని పొందలేకపోయింది. 61 మంది ఎంపీలతో వామపక్షాలు, 44 మంది ఎంపీలతో సిపిఎం పెద్ద శక్తిగా అవతరించింది. కనీస ఉమ్మడి కార్యక్రమం అమలుకు అంగీకరించేట్లయితే అనే షరతుతో ప్రభుత్వ ఏర్పాటుకు వామపక్షాలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చాయి. అందుకు కాంగ్రెస్ అంగీకరించి డా. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ప్రభుత్వం ఏర్పడింది. ఆ విధంగా కనీస ఉమ్మడి కార్యక్రమం కారణంగా భారతదేశంలోని వివిధ వర్గాల ప్రజలు ప్రయోజనం పొందారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) ఉద్యోగ హక్కు ప్రాథమిక హక్కులలో లేనప్పటికీ అమలులోకి వచ్చింది. కరోనా సమయంలో దేశం అకస్మాత్తుగా కఠినమైన లాక్‌డౌన్‌లోకి నెట్టబడినప్పుడు గ్రామీణ, వలస కార్మికులను ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ కొంత వరకు కాపాడింది. ఈ రోజు కూడా గ్రామీణ పేదలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంది. అదే సమయంలో సమాచార హక్కు చట్టం కూడా రూపొందించబడింది. ఫలితంగా వివిధ మంత్రిత్వ శాఖలతో సహా ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని నేడు పొందగలుగుతున్నారు. విద్యా హక్కు చట్టం, జాతీయ ఆరోగ్య మిషన్, భూసేకరణ చట్టం కూడా కనీస ఉమ్మడి కార్యక్రమ ఫలాలే. అసంఘటిత రంగ కార్మికులు మొత్తం కార్మికులలో 92 శాతం మంది వున్నారు. వారికి ఎటువంటి చట్టబద్ధమైన ప్రయోజనాలు లేకుండా పనిచేస్తున్నారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం డాక్టర్ అర్జున్‌సేన్ గుప్తా నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం అత్యంత ముఖ్యమైనది. అసంఘటిత రంగ కార్మికుల స్థితిగతులను విశ్లేషించిన ఆ కమిటీ జాతీయ సాంఘిక భద్రతా పథకానికి సిఫార్సు చేసింది. అలాగే జాతీయ స్థాయి కనీస వేతనం, అసంఘటిత రంగ కార్మికులకు జాతీయ నిధికి కూడా సిఫార్సు చేసింది. అంతేకాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలను కూడా ఆ కమిటీ నొక్కి చెప్పింది. రవాణా కార్మికుల విషయానికొస్తే, వారి సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారానికి తగిన సిఫారసుల కోసం వి.వి.గిరి నేషనల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్‌కి ప్రభుత్వం అప్పగించింది. అసంఘటిత రంగ రవాణా




కార్మికులకు సామాజిక సంక్షేమ చట్టం చేయాలని వి.వి. గిరి నేషనల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్ సిఫారసు చేసింది. ఇది అత్యంత ప్రాధాన్యత కలిగినది. కానీ తరువాత రాజకీయ పరిస్థితు లలో వచ్చిన మార్పు కారణంగా ఆ సిఫారసు మరుగున పడింది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను యథేచ్ఛగా విక్రయించడం, మూసివేయడానికి అడ్డుకట్ట వేయబడింది. ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణకు కొన్ని నిర్దిష్ట చర్యలు తీసుకోబడ్డాయి. పార్లమెంటులో వామపక్షాలు ఒక బలమైన శక్తిగా వుండడం వల్ల సమాజంలోని వివిధ వర్గాలు ప్రయోజనం పొందాయి. ఈ పదేళ్ల మోడీ పాలనలో ఇవన్నీ దాడికి గురవుతున్నాయి. సెక్యులరిజం, రాజ్యాంగం, అన్ని ఇతర సంస్థలు దాడికి గురవుతున్నాయి. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎకి కేటాయింపులు తగ్గాయి. పని దినాల సంఖ్య కూడా తగ్గింది. ఆర్‌టిఐ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలు మొదలైనాయి. నూతన విద్యా విధానం (ఎన్.ఇ.పి) పేద వర్గాలను ఉన్నత చదువులకు దూరం చేస్తున్నది. 26 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను ప్రభుత్వం తెచ్చింది. లేబర్ కోడ్లు అమలులోకి వస్తే కార్మికులు బానిసత్వంలోకి నెట్టబడతారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్దాక్షిణ్యంగా అమ్మివేయడం నేటి ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. "ప్రభుత్వ రంగం పుట్టింది చావడానికే"నని గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగంగా చెప్పారు. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ పథకం ద్వారా జాతీయ ఆస్తులను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారు. నిరుద్యోగం గరిష్ట స్థాయికి చేరుకుంది. రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితులు తీసుకొచ్చారు. మొత్తంమీద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ శతకోటీశ్వరుల సంఖ్య పెరిగింది. వారి సంపద అనేక రెట్లు పెరిగింది. ఎలక్టోరల్ బాండ్ల సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు దేశాన్ని కుదిపివేసింది. విస్మయపరిచే వార్తలు, విశ్లేషణలు వస్తున్నాయి. తన ప్రయోజనాల కోసం బిజెపి ఎలక్టోరల్ బాండ్లను ఏ విధంగా ఉపయోగించుకుందనే విషయమై అనేకానేక కథనాలు వస్తున్నాయి. ఇ.డి, సిబిఐ, ఆదాయపు పన్ను శాఖల దాడులను ఎదుర్కొన్న కంపెనీలను ఎన్నికల బాండ్లు ఇచ్చిన తర్వాత విడిచిపెట్టారు. కొన్ని కంపెనీలు భారీ కాంట్రాక్టులు పొందాయి. అత్యంత ప్రమాదకరమైన మరొక విషయం ఫార్మాస్యూటికల్ కంపెనీలు నకిలీ మందులను తయారు చేసి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నాయి. ఆ కంపెనీలు ఎలక్టోరల్ బాండ్లను ఇచ్చాక వాటిపై కేసులను ముగించారన్న వార్తలు వచ్చాయి. కొందరు నిపుణులు ఇది ప్రపంచంలోనే అతి పెద్ద కుంభకోణమని చెప్పారు. వామపక్షాలు మాత్రమే ఎన్నికల బాండ్లను పార్లమెంట్‌లో వ్యతిరేకించాయి. ఎలక్టోరల్ బాండ్ల కింద ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. ఎన్నికల బాండ్లను సుప్రీంకోర్టులో సవాలు చేసిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఎం మాత్రమే. మతం పూర్తిగా వ్యక్తిగతమైనది. తమకు ఇష్టమైన మతాన్ని అనుసరించే స్వేచ్ఛ భారత పౌరులకు వున్నది. మతం రాజ్యంలో జోక్యం చేసుకోకూడదు. రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. అయితే ఇప్పుడు ఏం జరుగుతోంది? అన్ని రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఓట్లను సమీకరించే సాధనంగా మతాన్ని వాడుకుంటున్నారు. మైనారిటీ ప్రజలను బెదిరించి ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారు. వీటన్నిటి ఫలితంగా, ఇప్పుడు దేశం, ప్రజలు ప్రమాదకరమైన పరిస్థితిలోకి నెట్టబడ్డారు. ఈ తరుణంలో వామపక్షాలు పటిష్టంగా వుండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలను, లౌకికవాదాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు పార్లమెంటులో వామపక్షాలు ఒక బలమైన శక్తిగా రావాల్సిన అవసరం ఉంది. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు ఓటు వేసి గెలిపించుకోవాల్సి వుంది.

# ప్రజాస్వామ్యం అపహాస్యం!

గుజరాత్ రాష్ట్రం సూరత్ లోక్‌సభా స్థానంలో బిజెపి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక అనేకమందికి ఎన్నో సందేహాలతోపాటు భారత ప్రజాస్వామ్యంపై పలువురికి విశ్వాసం సన్నగిల్లే స్థితికి కారణమవుతుంది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పేరొందిన దేశానికి ఇది ఒక మచ్చగా మిగిలిపోతుంది. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రతిపాదించినవారి సంతకాలు ఫోర్జరీ చెయ్యబడ్డాయని, అందువల్ల ఆయన నామినేషన్ తిరస్కరిస్తున్నట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. డమ్మీ అభ్యర్థిని కూడా అలాంటి కారణాలతోనే తిరస్కరించారు. దాంతో కాంగ్రెస్ తరఫున పోటీ లేకుండా పోయింది. ఇక మిగిలిన అర డజను మంది ఇండిపెండెంట్లు కూడా క్యూ కట్టి ఉపసంహరించుకోవడంతో బిజెపి అభ్యర్థి పోటీ లేకుండా గెలుపొందినట్టు అధికారులు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి, డమ్మీ అభ్యర్థి ఫోన్లు స్విచాఫ్ చేసి ఆచూకీ కూడా లేకుండా పోవడం.. ఇదంతా వింటేనే ఎంత ప్రహసనంగా అనిపిస్తుందో కదా! ఈ తతంగం ఏదో దానంతటదే జరిగిపోయింది అనుకునేంత అమాయకులెవరూ లేరు. ఇదో పెద్ద కుట్ర అనే అభిప్రాయం ఎల్లెడలా వుంది. ఒకప్పుడు లోక్‌సభ, శాసనసభల సాధారణ ఎన్నికల్లో ఏకగ్రీవాలుండేవి కానీ ఇటీవలి దశాబ్దాల్లో అది లేదు. మన రాష్ట్రంలోనూ వివిధ సందర్భాల్లో సర్పంచ్, ఎంపిటిసి స్థానాలు పెద్ద సంఖ్యలోనే ఏకగ్రీవం అవుతుంటాయి కానీ అలా అయ్యే జెడ్‌పిటిసిలు అత్యల్పమే! అలాంటిది అంతకు 20-30 రెట్లు పెద్దదిగా




ఉండే లోక్‌సభ స్థానంలో ఏకగ్రీవం ఎలా సాధ్యమైందో! కనుక ఇప్పుడు సూరత్‌లో జరిగింది ప్రజాస్వామ్యం ఖూనీ! ఎన్నికలే జరగకుండా అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించడం వల్ల తమ ప్రజాస్వామిక హక్కును కోల్పోయిన ఆ నియోజకవర్గ ఓటర్లకు 'ఏకగ్రీవం' వెనకనున్న వాస్తవాలు తెలియాలి. తెలుసుకోవడం వారి హక్కు. ఆ స్థానాన్ని పోటీ లేదన్నపేరిట కొల్లగొట్టుకున్న అధికార బిజెపిదే ఆ బాధ్యత. ప్రపంచం నివ్వెరపోయేలా మతమారణ హోమం సాగిన గుజరాత్‌లో ఇలాంటివి చిన్నవేనని కొందరు అనుకోవచ్చు కానీ ప్రజాస్వామిక దేశంలో ఇది చాలా తీవ్రమైన విషయం! గడచిన పదేళ్లలో ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలవారు మెజార్టీ స్థానాల్లో గెలుపొందినా ప్రలోభాలు, ఒత్తిళ్లతో వారిని ఫిరాయింపజేసి కమలం పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడం తెలిసిందే! గవర్నర్లను వాడుకోవడం, ఇడి, ఐటి, సిబిఐలను ఉసిగొల్పడం మోడీ షా ద్వయానికి మరో తరహా ఆయుధాలు. కర్ణాటక, గోవా, మహారాష్ట్ర.. ఇలా ఎన్నో రాష్ట్రాల్లో ఇదే తంతు. ఇటీవల చండీగఢ్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో కమలనాథుల మోసం సాక్షాత్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం ధర్మాసనం ఎదుటే బట్టబయలయ్యింది. దాంతో మేయర్ ఎన్నికను రద్దు చేసి తిరిగి జరపాలని ఆదేశించింది. మరి సూరత్‌లో పరివార్ శక్తులు ఏ ఎత్తుగడలు వేశారు, ఎవరిని ఎలా మేనేజ్ చేశారో అందుకు ఎవరిని ఎలా ఉపయోగించారో! కాంగ్రెస్ అభ్యర్థి, డమ్మీ అభ్యర్థి నామినేషన్లను ఏ విధంగా డిస్క్వాలిఫై చేశారో, అందులో ఉన్నతాధికారుల పాత్ర ఏమిటీ అన్నది వెలికి రావలసివుంది. అసలు ఒక్కరు కూడా మిగలకుండా అందరు ఇండిపెండెంట్లూ ఎందుకు ఉపసంహరించుకున్నారో ఆ చిదంబర రహస్యమూ తెలియాలి. మొత్తమ్మీద సూరత్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు తమ ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం కోల్పోవడం బాధాకరం. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటినుండీ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడం, వాటిని పరివార్ శక్తులతో నింపేయడం జరుగుతోంది. రాజ్యాంగ మౌలికాంశాలైన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, సార్వభౌమత్వం, ఫెడరలిజాన్ని ధ్వంసం చేయడానికి బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ నిరంతరాయంగా ప్రయత్నిస్తోంది. ఒకే దేశం- ఒకే ఎన్నిక, అధ్యక్ష తరహా పాలనను తీసుకురావాలనీ చూస్తున్నారు. ఎన్నికలను ఓ ప్రహసనంగా మార్చడమూ అందులో భాగమే! ఈ కుట్రలను ప్రతిఘటించడం ప్రజల ముందున్న ప్రధాన కర్తవ్యం. నేడున్న కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనను అంతమొందించి, లౌకిక ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించడమే మార్గం.

# ఆ డైరెక్టర్ ట్యాలెంట్ కి పడిపోయిన సీతమ్మ!





పద పద మందే నా అడుగే నీ వైపు.. అటు ఇటు చూడకు అంటోంది నా చూపు..నా మది కూడా ఎపుడో జారిందే%-% ..అది ప్రేమో! ఏమో తెలిసేలోపు! నే పడిపోయా నే పడిపోయా%-% అంటూ సాగే పాట ఏసుకోవాల్సిందే ఈ బ్యూటీ మైకం చూస్తుంటే! %-%డైమండ్ బజార్‌లో అద్భుతమైన సాయంత్రం గడిపాను! సార్ మీరు అందమైన - మాయా ప్రపంచాన్ని సృష్టించారు. ఆ ప్రపంచం దానిని అనుభవించడానికి నేను వేచి ఉండలేను%-% అంటూ మృణాళ్ ఠాకూర్ బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీని ఉద్దేశించి ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం ఆ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. ఆ డైరెక్టర్ ట్యాలెంట్ కి సీతమ్మ ఎంతగా ఫిదా అయిపోతుందో? ఆమె పోస్ట్ ని బట్టే చెప్పొచ్చు. ప్రస్తుతం సంజయ్ లీలా భన్సాలీ హీరామండి అనే నెట్ ఫ్లిక్స్ సిరీస్ తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆసిరీస్ నుంచి పరిచయం చేసిన ఒక్కో పాత్ర ఓ వండర్ లా అనిపించింది. మరోసారి కళాత్మక చిత్రాల దర్శకుడు అంటే ఎలా ఉంటాడో? ఫస్ట్ లుక్ పోస్టర్స్ డిజైన్స్ తోనే ప్రూవ్ చేసారు. అందుకోసం అద్భుతమైన సెట్లు నిర్మించడం...కనీసం కలలోకి కూడా రాని అందమైన ప్రపంచాన్ని ఎంతో అద్భుతంగా సృష్టించారు. బాలీవుడ్ లో ఇప్పుడిదే హాట్ టాపిక్ గా మారింది. ఆ సిరీస్ ఎప్పుడు రిలీజ్ అవుతుందా? అని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అ సెట్ ని విజిట్ చేసిన అనంతరం మృణాల్ తన మనసులో భావాల్ని పైవిధంగా బయట పెట్టింది. అలాగే స్పాట్ నుంచి ఓ సెల్ఫీ కూడా పోస్ట్ చేసింది. ఇందులో తనదైన క్రియేటివిటీ వాడింది. క్లోజప్ షాట్ లో అమ్మడు దిగిన ఫోటోలు కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరి %-%హీరామండి%-%లో మృణాల్ కూడా కనిపించి సర్ ప్రైజ్ చేస్తుందా? అన్న సందేహం నెటి జనులకి వచ్చేస్తోంది. ఆమె నటిస్తున్నట్లు ఇప్పటివరకూ ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మరి అమ్మడితో సంజయ్ ఏదైనా గెస్ట్ రోల్ ఆఫర్ ఇచ్చారా? అన్నది చూడాలి. ఒకవేళ ఇప్పుడు కాకపోయినా మృణాల్ ట్యాలెంట్ ని మెచ్చి సంజయ్ అవకాశం ఇస్తాడు? అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ రోజు మరోసారి సీతమ్మ సత్తా చాటేస్తుంది. మే 1న %-%హీరామండి%-% సిరీస్ ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.

# సెగలు పుట్టిస్తోన్న లేడీ సూపర్ స్టార్!



లేడీ సూపర్ స్టార్ నయనతార ఫోటో షూట్లు సోషల్ మీడియాలో చాలా రేర్. అమ్మడు నెట్టింట యాక్టివ్ గా ఉన్నా! వెకేషన్ ఫోటోలు...ఫ్యామిలీ ఫోటోలు ..జీమ్ వీడియోలు..ఫోటోలుతప్ప మిగతా వాటిని పెద్దగా ఫోకస్ చేయదు. ఈ మద్య కాలంలో బిజినెస్ లోకి ఎంటర్ అవ్వడంతో ఉత్పత్తుల్ని ప్రమోట్ చేసుకోవడం కోసం కాస్త టచ్ లో ఉంటుంది తప్ప! ఫాలోయింగ్ కోసమంటే అమ్మడు ప్రత్యకంగా ఎలాంటి వర్కౌట్ చేయదు. అవార్డు కార్యక్రమాల్లోనూ అతి ముఖ్యమైనవి..నేషనల్..ఇంటర్నేషనల్ రేంజ్ ఉంటే తప్ప! అక్కడా కనిపించడం అంత వీజీ కాదు. కానీ అటెండ్ అయితే గనుక లేడీ సూపర్ స్టార్ మార్క్ బ్యూటీ మాత్రం పడిపోతుంది. మొత్తం ఈవెంట్ కి అమ్మడు హైలైట్ అవుతుంది. తాజాగా ముంబై లో జరిగిన ఓ అవార్డు కార్యక్రమంలో నయన్ ఫ్యాషన్ ఎంపిక మరోసారి చర్చకు తెర తీసింది. డీప్-నెక్ దుస్తుల్లో నయన్ బ్యూటీ నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ డిజైన్ ఫ్లోరల్ డీప్ నెక్ నయన్ ని పర్ఫెక్ట్ గా సూటయింది. అదే డిజైన్ లో క్లీవేజ్ అందాలు అంతే హైలైట్ అవుతున్నాయి. నయన్ స్కిన్ టోన్ అంతకు మించి తళతళలాడిపోతుంది. బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్ లో అమ్మడి అందంతో మతి చెడాల్సిందే అన్నంతగా ఆకట్టుకుంటుంది. క్లీవేజ్ ని కవరప్ చేస్తూ ఉల్లిపొరను పోలిన డిజైన్ సింథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. ఈ డిజైన్ పై సొగసరి ఎలాంటి యాక్సరసీస్ ఎంపిక చేసుకోలేదు. ముక్కుకి పుడక..చెవులకు దిద్దులు లాంటి తప్పనిసరిగా వేసుకుంటుంది. కానీ ఈసారి వాటిని అవైడ్ చేసింది. అలాగే నయన్ మునుపటి కన్నా కాస్త చబ్బీలుక్ లోకి మారినట్లు కనిపిస్తుంది. రూప లావణ్యంలో కొన్ని రకాల మార్పులు గమనించొచ్చు. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఇక నయనతార సినిమాల గురించైతే చెప్పాల్సిన పనిలేదు. కేవలం తమిళ్ సినిమాలే చేస్తుంది. ఇతర భాషల్లో అవకాశాలు వచ్చినా చేయడం లేదు. జవాన్ తో బాలీవుడ్ లో లాంచ్ అయి సక్సెస్ అయినా అక్కడా ఇంత వరకూ మరో కొత్త ప్రాజెక్ట్ కమిట్ అవ్వలేదు. మరి అక్కడ అవకాశాలొచ్చినా రిజెక్ట్ చేస్తుందా? లేక ఛాన్సులు రాక చేయడం లేదా? అన్నది ఓ మిస్టరీ.

# చీరందంలో ఆ బ్యూటీ పేపంరింగ్ తగ్గేదేలే!



బాలీవుడ్ బ్యూటీ ప్రగ్యాజైశ్వాల్ నెట్టింట యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. చేతిలో సినిమాలు లేకపోయినా! అదే క్రేజ్ మెయింటెన్ చేస్తోంది అంటే నెటిజనల్లో ఆ బ్యూటీకి ఉ న్న ఫాలోయింగే కారణం. ఎప్పటికప్పుడు న్యూ డిజైన్స్ లో యువతని ఆకర్షించడం ప్రగ్యా ప్రత్యేకత. కాంపిటీషన్ ఎంత ఉన్నా! ఫ్యాషన్ వరల్డ్ తనదైన మార్క్ తప్పనిసరి ఎప్పుడూ ప్రూవ్ చేస్తూనే ఉంటుంది. న్యూడిజైన్స్ లో ట్రెండ్ ని సెట్ చేయాలని ప్రతీసారి ప్రయత్నిస్తుంటుంది. తాజాగా అమ్మడు మరోసారి చీరందంలో తళుకులీనింది. ఇదిగో ఇక్కడిలా ఫ్లవర్ డిజైన్ సాధారణ సారీలో అమ్మడి మురిపెం మామూలుగా లేదు. మ్యాచింగ్ రవిక దరించి ఆహా అందమంతా ఆమె సొంతమనిపించింది. అమ్మడి మ్యాకప్...స్కిన్..ముఖంలో అందమైన చిరునవ్వు తో కుర్రకారుని ఆకర్షిస్తుంది. ఇక పొడవైన చెవులీలు సంథింగ స్పెషల్ గా హైలైట్ అవుతున్నాయి. చీరందాన్ని మ్యాచ్ చేస్తూ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది ప్రగ్యా బ్యూటీని అంతకంతకు రెట్టింపు చేస్తుంది. వివిధ భంగిమల్లో కెమెరాకి ఇచ్చిన ఫోజులు యువతని ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ప్రగ్యా అందాన్ని పొగిడేస్తూ అభిమానుల కామెంట్లు అంతే ఆసక్తికరం. ఇక ప్రగ్యాజైశ్వాల్ కెరీర్ ఎలా సాగుతుందన్నది చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోయిన్ అవ్వాలని ఇండస్ట్రీకి వచ్చినా? ఆ రేంజ్ కి ఇంకా చేరలేదు. సెకెండ్ లీడ్స్ తోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ఆ అవకాశాలు కూడా పెద్దగా రావడం లేదు. తెలుగులో ప్రస్తుతానికైతే ఛాన్సులే లేవని చెప్పాలి. అఖండ విజయం తర్వాత బిజీ అవుతుందనుకుంటే అది జరగలేదు. సన్నాఫ్ ఇండియాతో వెంటనే మరో ఫ్లాప్ పలక%=ఘు%% - పీరించింది. అయితే తన తొమ్మిదేళ్ల క్రితం నాటి కల నిజమయ్యే మరో అవకాశం అందుకుంది. అక్షయ్ కుమార్ ..తాప్సీ ..వాణీ కపూర్ నటిస్తోన్న %-%ఖేల్ ఖేల్ మే%-% అనే హిందీ చిత్రంలో ప్రగ్యా అవకాశం అందుకుంది. ఇందులో అమ్మడు ఓ కీలక పాత్ర పోషిస్తుంది. అక్షయ్ కుమార్ తో పోటా పోటీ సన్నివేశాలున్నాయని సమాచారం. ఈ చిత్రాన్ని ముదస్సర్ అజీజ్ తెరకెక్కిస్తున్నాడు. ఇది ఓ ఇటాలియన్ సినిమా కి రీమేక్ గా రూపొందుతుంది.

# ఉల్లి పొరలాంటి వైట్ లో సుహానా వేడి!





ఉల్లి పొరలాంటి వైట్ లో సుహానా వేడి! బాలీవుడ్ స్టార్ కిడ్ సుహానాఖాన్ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. వీకెండ్ పార్టీల్లో అమ్మడు పబ్ ల్లో ఏ రేంజ్ లో వైరల్ అవుతుందో తెలిసిందే. చిట్టిపొట్టి దుస్తుల్లో కుర్రకారులో వేడి పుట్టిస్తుంటుంది. 'ది అర్చీస్' కంటే ముందే సుహానా ఆ రకమైన ఫోజులతో బోలెడంత ఫ్యాన్ బేస్ సంపాదించింది. తాజాగా అమ్మడు మరోసారి చిచ్చర పిడుగులా చెలరేగింది. ఇదిగో ఇక్కడిలా తెలుపు రంగు ఉల్లిపోర లాంటి దుస్తుల్లో కాక పుట్టించే ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. న్యూ ఫోటో షూట్ లో భాగంగా ఇలా నెట్టింట చర్చకొచ్చింది. మత్తెక్కించే చూపులతో సుహానా లాక్ చేసేస్తోంది. అమ్మడు ఎంపిక చేసుకున్న భంగిమ అంతే హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. సుహానా అభిమానులు ఘాటు ఫోజుకి ఫిదా అవుతున్నారు. తమదైన శైలిలో కామెంట్లు గుప్పించి అభిమానం కురిపిస్తున్నారు. ఇక సుహానాఖాన్ కి స్టార్ హీరోయిన్ చేయాలని డాడ్ షారుక్ ఖాన్ పెద్ద ఎత్తున ప్లాన్ చేస్తున్నారు. 'కింగ్' అనే సినిమాతో లాంచ్ అవుతుంది. సుజోయ్ ఘోష్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. హై ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. షారుక్ ఖాన్ తన స్టార్ డమ్ ని సైతం పక్కనబెట్టి కుమార్తె కోసం పనిచేస్తున్నాడు. కుమార్తెకి గురువు పాత్ర పోషిస్తున్నాడు. ఆ రకంగా తండ్రీ కుమార్తెలిద్దరు తొలి సినిమాతోనే గురు శిష్యులవుతున్నారు. ఈ సినిమా బడ్జెట్ = 200 కోట్లకు పైగానే వెచ్చిస్తున్నట్లు బాలీవుడ్ లో మీడియాలో ప్రచారం సాగుతుంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదని ది బెస్ట్ టీమ్ అంతా సినిమాకి పనిచేసేలా చూడాలని సుజోయ్ ఆదేశించాడు. ప్రస్తుతం షారుక్ ఖాన్ కుమార్తె ఎంట్రీ పనుల్లోనే బిజీగా ఉన్నారు. మరోవైపు సుహానాఖాన్ అవసరమైన ట్రైనింగ్ లు కూడా పూర్తి చేస్తుంది. ఇప్పటికే సుహానా ది అర్చీస్ తో తొలిసారి కెమెరా ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇదే సిరీస్ తో చాలా మంది బాలీవుడ్ నేపథ్యమున్న స్టార్ కిడ్స్ పరిచమయ్యారు. దీంతో ఆసిరీస్ గుంపులో గోవింద అన్నట్లు హైలైట్ అయింది.

## ప్రజలను భయపెట్టి గెలిచేందుకు మమత ప్రయత్నం



న్యూఢిల్లీ,: పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వంపై భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం నిప్పులు చెరిగారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో సందేశ్‌కలీలోని షేక్ షాజహాన్ తరహా సంఘ విద్రోహ శక్తులు ఉన్నారని ఆయన విమర్శించారు. వారి వల్ల మహిళలకు బెదిరింపులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సందేశ్‌కలీలోని మహిళలు, వారి భూములను రక్షించేందుకు వెళ్లిన దర్యాప్తు సంస్థల సిబ్బందిపై దారుణంగా దాడులు చేశారని ఈ సందర్భంగా జేపీ నడ్డా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్‌లో స్థానికులకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మమతా బెనర్జీ ప్రభుత్వం చట్టబద్ధ పాలన సాగించడం లేదని అర్థమవుతుందని పేర్కొన్నారు. మమతా బెనర్జీ బలహీన ప్రభుత్వాన్నికి, అటవిక పాలనకు సందేశ్‌కలీ సంఘటన ఓ ఉదాహరణ అని జేపీ నడ్డా వివరించారు. అయితే సందేశ్‌కలీలో నిర్వహించిన తనిఖీల్లో 3 విదేశీ రివాల్వర్లు, పోలీసులు వినియోగించే రివాల్వర్‌తోపాటు విదేశీ పిస్టల్, తుపాకులు, బుల్లెట్లతోపాటు క్యాటరిడ్జ్‌లు దొరికాయని వివరించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ సంగీతం వినిపించే ఈ బెంగల్ గడ్డ మీద బాంబులు, తుపాకుల శబ్దాలు వినిపిస్తున్నాయని చెప్పారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద, అరబిందో వంటి ప్రముఖులు పట్టిన గడ్డ బెంగాల్ అని ఆయన తెలిపారు. అలాంటి గడ్డ మీద నివసించే ప్రజలను భయపెట్టి, బెదిరించి ఈ ఎన్నికల్లో గెలిచేందుకు మమతా బెనర్జీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ఎటువంటి వ్యూహాలు అమలు చేసినా... ప్రజల మాత్రం సరైన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. అయితే ఈ ఎన్నికల్లో బెంగాల్‌ల్లో 35 లోక్‌సభ స్థానాల్లో తమ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు.

## నవాబులు, సుల్తాన్‌ల అరాచకాలపై మౌనమా



బెళగావి: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. రాజులు, మహారాజులను అవమానించిన ఆయన.. బుజ్జగింపు రాజకీయాల కోసం నవాబులు, నిజాంలు, సుల్తాన్ల అరాచకాలపై మౌనంగా ఉన్నారని అన్నారు. బెళగావిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ.. ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకొని దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటాలకు సంబంధించిన పుస్తకాలను కాంగ్రెస్ రాయించిందన్నారు. 'కాంగ్రెస్ యువరాజు నేటికీ ఆ పాపాలను కొనసాగిస్తున్నారు. రాజులు, మహారాజులు పేదల భూములను ఆక్రమించారని ఆయన (రాహుల్) ఆరోపించారు. తద్వారా ఛత్రపతి శివాజీ మహారాజ్, కిట్టూరు రాణి చెన్నమ్మ వంటి మహానుభావులను అవమానించారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసమే అటువంటి ప్రకటనలు చేశారు. కానీ, దేశ చరిత్రలో నవాబులు, నిజాంలు, సుల్తానులు, బాద్‌షాలు చేసిన దౌర్జన్యాలపై మాత్రం ఆయన నోరు మెదపలేదు' అని మోదీ విమర్శించారు. మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అణచివేతల గురించి రాహుల్ మరచిపోయారన్న మోదీ.. ఎన్నో దేవాలయాలను అపవిత్రం చేసి, ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అటువంటి వ్యక్తిని ప్రశంసించే వారితో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకోవడం విచారకరమన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతల పరిస్థితి క్షీణించిందని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన దాడులు సిగ్గుచేటన్నారు. ఇవి కర్ణాటక కీర్తిని దిగజారుస్తున్నాయని అన్నారు.

## అరవిందర్ సింగ్ లవ్లీ రాజీనామాతో కాంగ్రెస్‌లో ప్రకంపనలు..



ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవిందర్ లవ్లీ సింగ్ ఆ పార్టీకి రాజీనామా చేయడం సంచలనంగా మారింది. ఎన్నికలకు ముందు ఈ పరిణామం జరగడంతో కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇప్పటికే లవ్లీకి మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు ఢిల్లీ వీధుల్లోకి వచ్చారు. ఈశాన్య ఢిల్లీ నుంచి పోటీ చేస్తున్న ఆ పార్టీ నేత కన్హయ్య కుమార్‌కి వ్యతిరేకంగా నిరసలు చేపట్టారు. అంతకుముందు తన రాజీనామా లేఖలో కాంగ్రెస్ పార్టీ, ఆప్‌కి మద్దతు ఇస్తోందని, ముఖ్యంగా కన్హయ్య కుమార్ ఆప్, ఆ పార్టీ చీఫ్ కేజ్రీవాల్‌ని పొగుడుతూ మీడియా ముందు వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నాడు. ఇదే కాకుండా అతని అభ్యర్థిత్వంలో సాధారణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలను సంప్రదించలేదని ఆరోపించారు. ఇదిలా ఉంటే లవ్లీపై మిగతా కాంగ్రెస్ నేతలు విమర్శలు చేయడం మొదలుపెట్టారు. లవ్లీ రాజీనామాపై ఢిల్లీ ఇన్‌ఛార్జ్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దీపక్ బబారియా స్పందిస్తూ.." కొన్ని ఒత్తిళ్ల కారణంగా ఆయన ప్రశ్నలు లేవనెత్తున్నాడు" అని అన్నారు. ఒత్తిడి వల్లే ఆయన పార్టీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, బాబారితా తన నాయకత్వంలో జోక్యం చేసుకుంటున్నాడని, బాబారియా నాయకత్వానికి వ్యతిరేకంగా ఉన్న నాయకులను బహిష్కరించాలని తనపై ఒత్తిడి తీసుకువస్తున్నాడని లవ్లీ ఈ రోజు ఆరోపించారు. తన రాజీనామాకు ఆప్‌తో పొత్తు కూడా ఒక కారణమని అరవిందర్ లవ్లీ సింగ్ తెలిపారు. లవ్లీపై ఆరోపణలు చేసిన మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆసిఫ్ మహ్మద్ ఖాన్‌పై లవ్లీ మద్దతుదారులు దాడి చేశారు. అంతకుముందు ఈ రాజీనామాపై ఆయన మహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. "పార్టీలో విభేదాలు ఉండవచ్చు. లవ్లీ నిరాశకు గురైతే రాజీనామా చేయాలనుకుంటే, సైలెంట్‌గా అతడి రాజీనామాని మల్లికార్జున ఖర్గేకి ఇవ్వాలి. అతనికి తప్పుడు ఉద్దేశం లేకపోతే ఎలాంటి కారణాలను ప్రస్తావించకుండా మౌనంగా రాజీనామా చేయాలి. ఒక విధంగా ఆయన తన రాజీనామా లేఖను బహిరంగంగా బీజేపీకి అందచేస్తున్నాడు. ఒకటి రెండు రోజుల్లో బీజేపీ హర్ష్ మల్హోత్రా స్థానంలో లవ్లీని అభ్యర్థిగా ప్రకటిస్తారు" అని అన్నారు.

## గుజరాత్ తీరంలో 602 కోట్ల డ్రగ్స్ స్వాధీనం..
## 14 మంది పాకిస్థానీలు అరెస్టు..



ఆదివారం జరిగిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఎటిఎస్) మరియు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సిబి) ఉమ్మడి ఆపరేషన్లో., గుజరాత్ తీరంలో 14 మంది పాకిస్తాన్ పౌరులను అరెస్టు చేసి, వారి నుండి 602 కోట్ల రూపాయల విలువైన 86 కిలోల నిషేధిత మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాయి. పాకిస్థానీలు, స్టింగ్ ఆపరేషన్ జరిగే సమయంలో అరెస్టును తప్పించుకునే ప్రయత్నంలో, ఎటిఎస్ అధికారులపై తమ పడవను నడపడానికి ప్రయత్నించారు. దీనికి ప్రతీకారంగా కాల్పులు జరిపారు. అనంతరం అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. భద్రతా సంస్థలు గత రెండు రోజులుగా అంతర్జాతీయ సముద్ర సరిహద్దు సమీపంలో భారత ప్రాదేశిక జలాల్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. గుజరాత్, రాజస్థాన్లలో 'మియావ్ మియావ్' అని పిలువబడే నిషేధిత డ్రగ్ మెఫెడ్రోన్ ను తయారు చేసే మూడు ప్రయోగశాలలను ఎన్సిబి గుర్తించి., ఈ విషయానికి సంబంధించి ఏడుగురిని అరెస్టు చేసిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. సుమారు 300 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను మాదకద్రవ్యాల నిరోధక సంస్థ స్వాధీనం చేసుకుంది. గుజరాత్, రాజస్థాన్లలో మెఫెడ్రోన్ ఉత్పత్తి చేస్తున్న ప్రయోగశాలలకు సంబంధించి గుజరాత్ పోలీసులకు చెందిన ఉగ్రవాద నిరోధక దళం (ఎటిఎస్) రహస్య స్థలం నుండి సమాచారం అందుకున్న తరువాత ఈ ప్రయోగశాలలను కనుగొన్నారు.

# వ్యర్థ జలాలు - జలభద్రత




నీరు నీరు వంకకే పారుతుంది... ఇది మన ఇంగిత జ్ఞానం. నీరు నీటికే చేరాలిగాని వ్యర్థమై పోకూడదు అనేది నేడు మనం నేర్చుకోవాల్సిన ఒక ఆవశ్యక పాఠం. స్వచ్ఛమైన నీరు మనకు అందుబాటులో లేకపోతే మన ఆరోగ్యం దెబ్బ తింటుంది, జీవితం దుర్భరమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దశాబ్దాలుగా గ్రామీణ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని సమకూర్చేందుకు శతథా ప్రయత్నిస్తున్నాయి. వాస్తవంలో జరుగుతున్నదేమిటి? నీటి సరఫరా సదుపాయాలు గ్రామాలకు సమకూరుతున్నా గ్రామస్తులకు నీరు అందుబాటులో లేని గ్రామాలు పెద్ద సంఖ్యలో ఉంటున్నాయి. ఎందుకిలా జరుగుతోంది? నీటి సరఫరా అనేది కేవలం పైప్‌లైన్‌ల నిర్మాణ వ్యవహారం మాత్రమే కాదు, సరఫరా వ్యవస్థకు మూలమైన జలవనరు నిరంతరాయంగా నీటిని సమకూర్చేదిగా ఉండేలా మనం జాగ్రత్తపడాల్సిన అవసరమున్నది. నీటి సరఫరా సదుపాయాలు ఉండవచ్చు. అయితే సరఫరాకు మూలమైన జలవనరు ఎండిపోయినా, కలుషితమయినా నీటి పంపిణీ యంత్రాంగం నిరుపయోగమైపోతుంది. నీటి సరఫరా వ్యవస్థ నిరంతరం పని చేసేలా చూడడం, ముఖ్యంగా సరఫరాకు ప్రధాన ఆధారమైన జలవనరు శాశ్వతంగా ఉండేలా చేయడమనేది చాలా అవసరం. ఇందుకు చేపడుతున్న చర్యలు లోపభూయిష్టంగా ఉంటున్నాయి. భారత ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ (జెజెఎమ్) ఈ వృథా చేస్తున్నామన్న వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి. నిజమేమిటంటే వ్యర్థ జలాలను సురక్షితంగా వదిలివేయడం జరగనంతవరకు టాయిలెట్ నిర్మాణ కార్యక్రమం పరిపూర్ణం కాదు. టాయిలెట్ గుంటలలోని మల పంకాన్ని అదే విసర్జన స్థలంలోనే శుద్ధి చేయాలి లేదా మలాన్ని సేకరించి శుద్ధికేంద్రాలకు తీసుకువెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉండాలి. అలా శుద్ధి చేసిన మలాన్ని నీరు లేదా నేల కలుషితం కాకుండా ఎరువుగా ఉపయోగించుకోవచ్చు. శుద్ధి చేసిన తరువాత దానిని నేలపై పునః ఉపయోగించాలి. మనం తిన్న తరువాత విసర్జించే ఆహారమే మల పదార్థం. పోషకాలు సమృద్ధిగా ఉండే నత్రజని, భాస్వరాన్ని మన ఆహార వనరులు నేల నుంచి తీసుకుంటాయి. ఆహారాన్ని తిని విసర్జించిన తరువాత ఆ మలపదార్థాన్ని మళ్లీ భూమిలో కలిసిపోయేలా చూడాలి. అయితే శుద్ధి చేసిన తరువాత మాత్రమే అలా చేయాలి. వ్యర్థ పదార్థాల పునర్వినియోగమనేది మన ఆరోగ్యానికి హానికరం కాకూడదు. మరో ముఖ్యమైన వాస్తవమేమిటంటే ప్రజాసమూహాలు భాగస్వాములు కానంతవరకు నీటి సరఫరా పథకాలు సక్రమంగా పని చేయనివిగా మిగిలిపోతాయి. నిజానికి పూర్తిగా నిష్ప్రయోజనమవుతాయి. సమస్యమిటంటే నీటి వనరుల నిర్వహణ, భూముల వ్యవహారాల సంబంధిత అధికార వ్యవస్థలు వేర్వేరుగా ఉండడమే. నీటి వనరుల నిర్వహణ బాధ్యత, నీటిపారుదల వ్యవస్థపై నియంత్రణ వేర్వేరు ప్రభుత్వ విభాగాల పరిధిలో ఉంటాయి. ఆరగాణి ప్రాంతం మరో విభాగం పరిధిలో ఉంటుంది. జల భద్రత సమకూరాలంటే ఈ పరిస్థితి మారాలి. జలవనరులపై స్థానిక ప్రజా సముదాయాలకు యాజమాన్య హక్కులు కల్పించాలి. అధికారాల వికేంద్రీకరణే నీటి వనరుల నిర్వహణకు సరైన మార్గం. స్వచ్ఛమైన నీరు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వచ్చేలా అధికారాల వికేంద్రీకరణ తప్పనిసరిగా జరగాలి. వాతావరణ మార్పు ప్రభావాలు తీవ్రమవుతున్న ప్రస్తుత తరుణంలో నేటి సమాజాలకు ఈ వికేంద్రీకరణ చాలా ముఖ్యం. సమీప కాలంలోనే ప్రాకృతిక వైపరీత్యాలను మనం మరింత తీవ్ర స్థాయిలో చూడనున్నాం. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని జలవనరుల నిర్వహణలో పెట్టుబడులను మరింతగా పెంచాల్సిన అవసరమున్నది. జల ప్రళయం లాంటి కుంభవృష్టిని సైతం తట్టుకుని సురక్షితంగా ఉండగలగాలి. ఈ విషయంలో మన కృషిని మరింత వేగవంతం చేయవలసిన అవసరమున్నది. లేని పక్షంలో వాతావరణ మార్పు ప్రభావంతో తరచు అతివృష్టి లేదా సుదీర్ఘ అనావృష్టిని చవిచూడవలసి వస్తుంది. వాననీటిని మరింత భద్రంగా పట్టుకుని కాపాడుకోవల్సి ఉన్నది. ఎక్కడ పడిందో అక్కడే పట్టుకోవాలి. అక్కడే నిల్వ చేసి ఆ ప్రాంత భూగర్భ జలాలను పునశ్శక్తిమంతం చేయాలి. నదులు, సరస్సులు, చెరువులు మొదలైన జల వనరులను కాపాడుకునేందుకు మనం చూపే శ్రద్ధాసక్తులపై మన జల భవిష్యత్తు ఆధారపడి ఉన్నది. నీటి కొరత అంటే కేవలం వర్షాలు పడకపోవడం కాదు. ప్రకృతి మనకు ప్రసాదించే జీవధార అందరిదీ. సకల ప్రజలకూ దానిపై హక్కు ఉన్నది. ప్రతి ఒక్కరికీ ఆ హక్కును న్యాయబద్ధంగా అమలుపరచాలి. దురదృష్టవశాత్తు మన సమాజం ఈ విషయంలో విఫలమవుతోంది. ఆ వైఫల్య పర్యవసానమే జల సంక్షోభాలు.

# కర్నూలులో చంద్రబాబు కీలక సభలు..
# వారిని గెలిపించుకునేందుకేనా

ఏపీలో ఓ వైపు వైసీపీ, మరో వైపు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ముమ్మరంగా ప్రచారం చేపడుతున్నాయి. గెలుపు కోసం వ్యూహాలు రచిస్తూనే ప్రచారం హోరెత్తిస్తున్నాయి. ఇప్పటికే వైసీపీని గెలిపించుకునేందుకు ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టారు. ఆ తర్వాత వివిధ నియోజకవర్గాల్లో ప్రచార సభలు నిర్వహించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. ఇక కూటమి తరుపున చంద్రబాబు, పవన్ ప్రచార బాధ్యతలు భుజానకు ఎత్తుకుని వాటిలో తలమునకలవుతున్నారు. ముఖ్యంగా గోదావరి, విశాఖపట్నం, ఉత్తరాంధ్రలో పవన్ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మిగిలిన ఆంధ్రా జిల్లాలు, రాయలసీమలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా చంద్రబాబు రంగంలోకి దిగారు. ముఖ్యంగా రాయలసీమలో టీడీపీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో ప్రచార సభలను చంద్రబాబు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం చంద్రబాబు కర్నూలు జిల్లాలోని కోడుమూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. ఇదే కోవలో గూడూరు, కౌతాళంలో ఎన్నికల సభల్లో పాల్గొనేందుకు ప్లాన్ చేశారు. ఇక నెల్లూరు నుంచి సాయంత్రం చంద్రబాబు కౌతాలం చేరుకోనున్నారు. అక్కడే రాత్రికి బస చేయనున్నారు. నందికొట్కూరులో సోమవారం చంద్రబాబు కీలక పర్యటన చేయనున్నారు. ఇక్కడ టీడీపీ నుంచి గిత్తా జయసూర్యను చంద్రబాబు ప్రకటించారు. అయితే వైసీపీ నుంచి బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి తరచూ చంద్రబాబు, ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేస్తుంటారు. ఆయన చెప్పిన అభ్యర్థినే వైసీపీ అధినేత జగన్ ఖరారు చేశారు. ఇక్కడ ఆయన ప్రాభవానికి చెక్ పెట్టేందుకే తమ అభ్యర్థి జయసూర్య తరుపున చంద్రబాబు ప్రచారానికి రానున్నారు. ఇక చంద్రబాబు



పర్యటన వివరాలను నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాండ్ర శివానందరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. కాగా చంద్రబాబు పర్యటనలో భాగమైన హెలిప్యాడ్‌ను పరిశీలించేందుకు డీఎస్పీతో సహా అల్లూరు గ్రామానికి వెళ్లారు. ఇక చంద్రబాబు పర్యటన వివరాలను మాండ్ర శివానందరెడ్డి మీడియాకు వివరించారు. హెలికాప్టర్‌లో సోమవారం సాయంత్రం 5 గంటలకు టీడీపీ చంద్రబాబు హెలికాప్టర్‌లో చేరుకుంటారని వెల్లడించారు. అనంతరం నందికొట్కూరులోని అల్లూరు సర్కిల్, కొత్త బస్టాండ్, పటేల్ సెంటర్ వరకు చంద్రబాబు రోడ్ షో సాగుతుందన్నారు. ఆ తర్వాత పటేల్ సెంటర్‌లో టీడీపీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఇవి పూర్తైన తర్వాత అల్లూరులో రాత్రికి బస చేస్తారని వివరించారు. రాయలసీమలో టీడీపీ బలంగా ఉందని ఆయన చెప్పారు. చంద్రబాబు పర్యటనతో టీడీపీ మరింత బలోపేతం అవుతుందని, ఇక్కడ మెజారిటీ స్థానాలను గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కార్మిక కష్టానికి ప్రభుత్వ ఆసరా కావాలి!




గత ప్రభుత్వ పదేండ్ల పాలనలో తమ కష్టాలు పరిష్కారం కావాలని ఆర్టీసీ, అంగన్‌వాడి, ఆశ, మున్సిపాలిటీ, పంచాయతీ, కేజీబీవీ తదితర రంగాల కార్మికులు సమ్మెలు ఆందోళనలు చేశారు. కానీ గత ప్రభుత్వం సమ్మె చేస్తున్న కార్మికులను పిలిచి చర్చలు చేయకపోగా, పనికిమాలిన సంఘాలంటూ అవమానపరిచింది, సమ్మె చేస్తారా అని చీదరించుకున్నది. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి నుంచి కార్మికుల సమస్యల పట్ల, సమ్మెల పట్ల, ట్రేడ్ యూనియన్ల పట్ల కఠినంగా, అసహనంతో, పెత్తందారి పోకడలతో వ్యవహరించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను నిర్ధాక్షిణ్యంగా అణిచివేశారు. యూనియన్లే లేకుండా చేశారు. ఆ పదేళ్ల కాలంలో వినతి పత్రాలను కూడా స్వీకరించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో కార్మికులకు లబ్ధి చేకూరుతుందని కార్మికులు భావిస్తున్నారు. కానీ రాష్ట్రంలో కోట్లాదిమంది అసంఘటిత కార్మికులు, లక్షలాదిమంది కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల బతుకులు మార్చేందుకు ప్రభుత్వ పెద్దలు గానీ అధికారులు గానీ ఇంకా సిద్ధమైనట్టు కనిపించడం లేదు. ఎందుకంటే జనవరి 29న కాంగ్రెస్ ప్రభుత్వం 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాల సవరణ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం శాస్త్రీయత, హేతుబద్ధత లేకుండా జరిగింది. గత ప్రభుత్వం కేవలం ప్రతి ఆరు నెలలకు ఒకసారి పెరిగిన సిపిఐ పాయింట్లపై ఆధారపడి పాత జీవోలకు వి.డి.ఎ.ను (వేరియబుల్ డియర్‌నెస్ అలవెన్స్) కలిపి లెక్కిస్తూ అశాస్త్రీయంగా వేతన జీవో నోటిఫికేషన్ విడుదల చేసేది. 12 నుంచి 18 సంవత్సరాల కిందట నిర్ణయించిన జీవోలను అప్‌డేట్ చేయకుండా యథాతథంగా వి.డి.ఎ కలిపి వేతనాలు ఫిక్స్ చేస్తూ చేతులు దులుపుకోవడం సరైనది కాదు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోల ప్రకారం కనీస వేతనం ధరలకు అనుగుణంగా లేకపోవడం వల్ల కోట్లాదిమంది కార్మికులు ఆందోళనలో ఉన్నారు. క్షేత్రస్థాయిలో ఇస్తున్న వేతనాల కన్నా తక్కువగా చట్టంలో పొందుపరచటం సరైంది కాదు. ప్రభుత్వం విడుదల చేసిన రైస్ మిల్లుల జీవో 86 ప్రకారం అన్?స్కిల్డ్ వారికి రోజు కూలి రూ.456గా, ఇంజన్ డ్రైవర్‌కు రూ.12,440గా సూచించారు. కానీ క్షేత్రస్థాయిలో రోజు కూలికి రూ.500, ఇంజిన్ డ్రైవర్‌కు రూ.14 వేలకు పైగా చెల్లిస్తున్నారు. క్షేత్రస్థాయి వేతనాల కంటే జీవోలో తక్కువ వేతనాలు నిర్ధారించటం అన్యాయం! 29 నెలల క్రితం మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు కనీస వేతనం రూ.21,253గా తీర్మానించింది. దీనిని గెజిట్ చేయాలని సలహా ఇవ్వటం జరిగింది. దీని ప్రకారం కనీస వేతనం రూ.21,220 ఫైనల్ చేస్తూ కొత్త జీవోలను తయారు చేసి గెజిట్ ముద్రించి కార్మికులకు న్యాయం చేయాలని కార్మిక లోకం ఆశిస్తున్నది. బాలిక విద్య తక్కువ ఉన్న మండలాల్లో కేంద్ర రాష్ట్రాల జాయింట్ పథకమైన కస్తూరిబా బాలికల విద్యాలయాలలో రాష్ట్ర వ్యాప్తంగా 5000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి ప్రభుత్వం కనీస వేతనాలను చెల్లించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కేజీబీవీలో పని చేస్తున్న కార్మికులకు నెలకు రూ.14వేల వేతనం చెల్లిస్తుంటే, ఇక్కడ రూ.8 వేలకు మించి వేతనం ఇవ్వడం లేదు. ఈఎస్ఐ, పిఎఫ్, హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ఏ సౌకర్యాలు కల్పించకుండా వారితో బండ చాకిరీ చేయిస్తున్నారు. వీరి సమస్యలపై ఈ ప్రభుత్వమైనా దృష్టి సారించాలి. రాష్ట్రంలో 27వేల మందికి పైగా ఆశా వర్కర్లు పనిచేస్తున్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవం అయ్యేవరకు తల్లిని బిడ్డను క్షేమంగా చూసుకునే ప్రధాన బాధ్యత ఆశాలదే. ఇదే కాకుండా ప్రభుత్వం తీసుకుంటున్న అనేక కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్ళే పని వారిదే. అలాంటి వీరికి రోజుకు రూ.300 వేతనం ఇచ్చి పని చేయించుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలతో సమానంగా మన ఆశలకు కూడా వేతనాలు పెంచాల్సిన తక్షణ కర్తవ్యం ప్రభుత్వంపై ఉంది. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలు, 129 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లలో సుమారుగా లక్ష మందికిపైగా పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. సూర్యోదయం కంటే ముందు లేచి దుమ్ము పీలుస్తూ దుర్గంధం మధ్య పని చేస్తున్న వీరికి పని గంటలు అమలు కావటం లేదు. పండగలు, రాజకీయ పర్యటనలు, మరేదైనా విపత్తులు వచ్చినప్పుడు రాత్రీ పగలూ అన్న తేడా లేకుండా వీరితో అదనపు పని చేయించుకుంటున్నారు. పైగా రాష్ట్రంలో మూడు నుంచి ఏడు నెలలుగా అనేక పంచాయతీలలో కార్మికులకు వేతనాలు అందలేదు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రతినెల క్రమ తప్పకుండా వేతనాలు, పెరుగుతున్న ధరలకు తగినట్టుగా వేతనాలు పెంచుతామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ హామీ నెరవేరుతుందని కార్మికులు ఆశతో ఎదురుచూస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ స్కీమ్ అయిన అంగన్‌వాడీల్లో మన రాష్ట్రంలో 70వేల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పేద మహిళలకు, బాల బాలికలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించే గొప్ప పథకం ఇది. కానీ ప్రభుత్వాల అలసత్వం వల్ల, కేటాయిస్తున్న నిధుల వల్ల రోజు రోజుకీ ఈ వ్యవస్థ బలహీనపడుతోంది. కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను నిర్వీర్యం చేసే విధానాలు తీసుకొస్తుంటే రాష్ట్రంలో గత ప్రభుత్వం దాన్ని వ్యతిరేకించకుండా మరింత వేగంగా వాటిని అమలు చేసింది. గతంలో కేసీఆర్ అంగన్‌వాడీ టీచర్ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చుడే తప్ప అటువైపు కార్యచరణ ఊసే లేదు. ఈ ప్రభుత్వమైనా రెగ్యులర్ చేసేంతవరకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలను కల్పించాలి. అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం సరైన వేతనం ఇవ్వకపోగా ఆసరా కళ్యాణ లక్ష్మి తదితర ప్రభుత్వ పథకాలు వీరికి వర్తించకుండా నిబంధనలు పెట్టారు. రకరకాల ప్రభుత్వ సర్వేలు, పనులు, అనేక యాప్స్ తీసుకొచ్చి వీరిపై తీవ్ర పని ఒత్తిడి మోపారు. అంగన్‌వాడీలకు సేవ అందించి వయసు పైబడిన ఉద్యోగులను ఎలాంటి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ఇంటికి పంపిస్తున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీరి సమస్యల పరిష్కారానికి కార్యచరణ చేపడుతుందని ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో 30వేల చేనేత కార్మికుల కుటుంబాలు ఉన్నాయి. గత కేసీఆర్ ప్రభుత్వం వారికి బతుకమ్మ చీరల బకాయిలు సుమారు రూ.300కోట్లు వరకు చెల్లించలేదు. కార్మికులకు నేరుగా రావాల్సిన దారం సబ్సిడీని కూడా ఇవ్వలేదు. కార్మికుల పొదుపు సొమ్ముకు మ్యాచింగ్ గ్రాంట్స్, విద్యుత్ సబ్సిడీలు చెల్లించకుండా బకాయి పెట్టింది. దీంతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 17శాతం పెంచింది. ఫలితంగా చేనేత పరిశ్రమ సంక్షోభంలో పడింది. ప్రభుత్వం నేతన్నలను ఆదుకునేందుకు సకాలంలో చర్యలు తీసుకోలేదు. ఆ కార్మికులు ఐక్యంగా సమ్మె చేశారు. ఈ సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దానిని అమలుకు పూనుకోవాలి. అనేక కష్టనష్టాలు కూర్చి సమస్త ఉత్పత్తులను పెంచుతున్న కార్మిక వర్గం కష్టాలను ప్రభుత్వాలు పట్టించుకోకుంటే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుంది. వివిధ ప్రభుత్వ శాఖలో సుమారు మూడు లక్షల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల పని చేస్తున్నారు. వీరందరినీ రెగ్యులరైజ్ చేస్తామని అనేక పార్టీలు, ప్రభుత్వాలు హామీలు ఇస్తూ వస్తున్నాయి. కానీ కార్యచరణలో ముందడుగు వేయటం లేదు. దశాబ్దాలుగా ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న వీరు ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం లాంటి డిమాండ్లను తీర్చాలని వివిధ సందర్భాల్లో విజ్ఞప్తి చేస్తున్నారు. హామీలు ఇచ్చుడే తప్ప వారి సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రభుత్వం చొరవ చూపటం లేదు. ఇకనైనా ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులనందరినీ రెగ్యులర్ చేసేందుకు ఇందిరమ్మ రాజ్యం పూనుకోవాలి. ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులుప్రభుత్వం విడుదల చేసిన రైస్ మిల్లుల జీవో 86 ప్రకారం అన్‌స్కిల్డ్ వారికి రోజు కూలి రూ.456గా, ఇంజన్ డ్రైవర్‌కు రూ.12,440గా సూచించారు. కానీ క్షేత్రస్థాయిలో రోజు కూలికి రూ.500, ఇంజిన్ డ్రైవర్‌కు రూ.14 వేలకు పైగా చెల్లిస్తున్నారు. క్షేత్రస్థాయి వేతనాల కంటే జీవోలో తక్కువ వేతనాలు నిర్ధారించటం అన్యాయం!

# 'ఆ క్రికెటర్ అవసరమా.. అతని కంటే ఆ ఇద్దరు ప్లేయర్లే బెటర్'




టీ20 వరల్డ్‌కప్ కోసం భారత జట్టుని ప్రకటించేందుకు ఇంకెంతో సమయం లేదు. ఈ మెగా టోర్నీలో భాగం కానున్న దేశాలు మే 1వ తేదీలోపు తమ జట్ల వివరాలను ప్రకటించాలని ఐసీసీ డెడ్‌లైన్ విధించింది కాబట్టి.. ఈ నెలాఖరులోపు ఎప్పుడైనా టీమిండియాని ప్రకటించే ఛాన్స్ ఉంది. దీంతో.. జట్టులో ఎవరెవరికి చోటు దక్కుతుంది? అనే చర్చలు జోరందుకున్నాయి. ముఖ్యంగా.. వికెట్ కీపర్ బ్యాటర్ స్థానం కోసం గట్టి పోటీ నెలకొంది. రిషభ్ పంత్, సంజూ శాంసన్, కేఎల్ రాహుల్, దినేశ్ కార్తిక్ ఈ సీజన్‌లో అద్భుతంగా రాణిస్తున్నారు. అందునా.. ఆర్సీబీ తరఫున డీకే మంచి ఫినిషర్‌గా సత్తా చాటుతుండటంతో, అతడ్ని జట్టులోకి తీసుకోవాలని డిమాండ్లు వచ్చిపడుతున్నాయి. ఫ్యాన్స్ దగ్గర నుంచి మాజీల దాకా.. చాలామంది అతని పేరుని సిఫార్సు చేస్తున్నారు. కానీ.. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్, వరల్డ్‌కప్ విజేత యువరాజ్ సింగ్ మాత్రం అందుకు భిన్నంగా స్పందించాడు. అతడ్ని ఎంపిక చేయడం కన్నా, ఫుల్ ఫామ్‌లో ఉన్న యువ ఆటగాళ్లను తీసుకోవడం మేలని సూచించాడు. ఈ సీజన్‌లో దినేశ్ కార్తిక్ బాగానే ఆడుతున్నాడు కానీ, 2022 వరల్డ్‌కప్ సమయంలో అతడు పెద్దగా రాణించలేదని యువరాజ్ గుర్తు చేశాడు. ఒకవేళ డీకేని ఇండియా స్క్వాడ్‌లో తీసుకొని ప్లేయింగ్ 11లో ఆడే ఛాన్స్ ఇవ్వకపోతే.. అలాంటప్పుడు అతడ్ని ఎంపిక చేసి ఎలాంటి ప్రయోజనం లేదని కుండబద్దలు కొట్టాడు. రిషభ్ పంత్, సంజూ శాంసన్ లాంటి ఆటగాళ్లు గొప్ప ఫామ్‌లో ఉన్నారని.. పైగా వాళ్లు యువ ఆటగాళ్లని పేర్కొన్నాడు. డీకేతో పోలిస్తే.. ఆ ఇద్దరే ఉత్తమమన్న అభిప్రాయాన్ని యువరాజ్ సింగ్ వెల్లడించాడు. గతంలో ఇర్ఫాన్ పఠాన్‌తో పాటు ఇతర మాజీలూ ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కాగా.. తాను మంచి ఫామ్‌లో ఉండటం, తనకు ఫ్యాన్స్‌తో పాటు కొందరు మాజీల నుంచి మద్దతు లభిస్తున్న తరుణంలో.. తాను టీ20 వరల్డ్‌కప్ ఆడేందుకు 100% సిద్ధంగా ఉన్నానని దినేశ్ కార్తిక్ కొన్ని రోజుల క్రితం పేర్కొన్నాడు. ఇప్పుడున్న పరిస్థితిలో తనకు భారత్‌కి ప్రాతినిధ్యం వహించే అవకాశం వస్తే.. తన జీవితంలో అంతకన్నా మరో గొప్ప అనుభూతి ఏమీ ఉండదన్నాడు. అయితే.. తనని ఎంపిక చేయకపోయినా తాను ఫీల్ అవ్వనని, జట్టు ప్రయోజనాల దృష్ట్యా సెలక్టర్లు మంచి జట్టునే సెలక్ట్ చేస్తారని చెప్పాడు. మరి.. డీకేకి ఛాన్స్ వస్తుందా? రాదా? అనేది వేచి చూడాల్సిందే.

# తన సూపర్ ఫామ్ వెనుక అసలు రహస్యం రివీల్ చేసిన ధోనీ



గత సీజన్లతో పోలిస్తే.. ఈ ఐపీఎల్-2024లో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మంచి ఫామ్‌లో ఉన్నాడు. క్రీజులోకి రావడం రావడంతోనే భారీ షాట్లతో బౌలర్లపై విరుచుకుపడుతున్నాడు. 44 ఏళ్ల వయసులో 26 ఏళ్ల యువకుడిలాగా చెలరేగి ఆడుతున్నాడు. తాను ఆడేది తక్కువ బంతులే అయినా.. తనదైన ఇంపాక్ట్ చూపిస్తూ, జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే.. ధోనీ అద్భుత ప్రదర్శన వెనుక గల కారణాలేంటి? అని చర్చించుకోవడం మొదలుపెట్టాడు. ఈ రహస్యాన్ని ధోనీ తాజాగా రివీల్ చేశాడు. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత తన టైమ్-టేబుల్‌లో చాలా మార్పు వచ్చిందని, సాధారణంగా పడుకునే సమయం కన్నా తాను ఆలస్యంగా పడుకోవడం మొదలుపెట్టానని ధోనీ పేర్కొన్నాడు. సాధారణ వ్యక్తుల సమయం 10-6 లేదా 11-7 గంటల మధ్య ఉంటుందని.. కానీ ఐపీఎల్ మ్యాచ్‌ల కారణంగా తాను రాత్రి 3 గంటలకి పడుకొని, ఉదయం 11 గంటలకు లేస్తున్నానని తెలిపాడు. ఐపీఎల్ ప్రారంభం అవ్వడానికి ఐదారు రోజుల ముందు నుంచే తానిలా ఆలస్యంగా పడుకోవడం అలవాటు చేసుకున్నానని చెప్పాడు. ఎప్పుడు నిద్రపోయినా.. కనీసం 8 గంటల నిద్రను తాను పూర్తి చేస్తానని అన్నాడు. తనకు ఎప్పుడూ అలసటగా అనిపించలేదని చెప్పుకొచ్చాడు. తమ మ్యాచ్ ముగిసేసరికి రాత్రి 11:30 అవుతుందని, పోస్ట్ ప్రెజెంటేషన్ తర్వాత కిట్ బ్యాగ్‌ని ప్యాక్ చేసుకొని డిన్నర్ చేసేందుకు మరింత ఆలస్యమవుతుందని ధోనీ చెప్పాడు. అన్నీ ముగించుకొని హోటల్‌కి అర్థరాత్రి 1:00 గంటలకు చేరుకుంటామని.. ఆ తర్వాత ఇతర పనులు ముగించుకునేసరికి 2:30 అవుతుందని వెల్లడించాడు. ఇలా తాను రోజూ రాత్రి 3:00 గంటలకు నిద్రపోవాల్సి వస్తోందని.. అయితే ఆలస్యంగా పడుకున్నా తానెప్పుడూ టైర్డ్‌గా ఫీలవ్వలేదని అన్నాడు. 8 గంటల నిద్ర మాత్రం ముఖ్యమని నొక్కి చెప్పిన ధోనీ.. తానెప్పుడూ ఎనర్జిటిక్‌గా ఉంటానని వెల్లడించాడు.

# తిలక్ వల్ల ఓడిపోయామని హార్దిక్ కామెంట్స్ పై ఫ్యాన్స్ సీరియస్..!



ముంబై ఇండియన్స్ ప్లేయర్ తిలక్ వర్మ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు ఆడిన ప్రతి మ్యాచ్ లో కూడా తన సత్తా ని చాటుతున్నాడు. నిన్న ఢిల్లీలో మ్యాచ్లో విరోచితంగా పోరాడాడు అయితే ఈ మ్యాచ్లో ముంబై ఇండియన్స్ ఓటమిపాలైంది. ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 258 పరుగుల భారీ లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ 10 పరుగులు తేడాతో ఓడిపోయింది. అయితే ఈ మ్యాచ్ లో తిలక్ వర్మ 32 బంతుల్లో 63 రన్స్ని స్కోర్ చేశాడు చివరిదాకా క్రీజ్ లో ఉన్నప్పటికీ ముంబై ఇండియన్స్ విజయాన్ని అందుకోలేక పోయింది. అక్షర్ వేసిన ఎనిమిదవ ఓవర్లో వర్మ నాలుగు సింగిల్స్ మాత్రమే తీయగలిగాడు. లెఫ్ట్ హ్యాండ్ స్పిన్ చేస్తున్నప్పుడు తిలక్ షార్ట్స్ ఆడకుండా సింగిల్ తీయడంతో ముంబై ఓడిపోయిందని హార్దిక్ పాండ్యా తిలక్ మీద కామెంట్స్ చేశారు. అతనికి ఆటపట్ల అవగాహన లేకపోవడం వలన ఇలా జరిగిందని అన్నారు హార్దిక్. ఇది చూసి పాండ్య మీద ఫాన్స్ విరుచుకుపడుతున్నారు. మరి నువ్వేం పొడిచావ్ అంటూ కామెంట్లు చేస్తున్నారు మంచిగా ఆడుతున్న యువ క్రికెటర్ ని నిందించడం మంచిది కాదంటూ మండిపడుతున్నారు

# విజయపరంపరను కొనసాగిస్తున్న రాజస్థాన్ రాయల్స్




ఐపీఎల్ 2024 సీజన్?లో భాగంగా, శనివారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు విజయభేరీ మోగించింది. లక్నో వేదికగా జరిగిన మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘనవిజయం సాధించింది. కెప్టెన్ సంజూశాంసన్, యువ బ్యాటర్ ధ్రువ్ జురెల్ రాణించడంతో 197 పరుగుల లక్ష్యాన్ని కేవలం 19 ఓవర్లలోనే ఛేదించి 7 వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో అత్యధిక స్కోరును ఛేజ్ చేసిన జట్టుగా రాజస్థాన్ రాయల్స్ రికార్డు క్రియేట్ చేసింది. మరోవైపు 9 మ్యాచ్‌లు ఆడి 8 విజయాలు అందుకున్న రాజస్థాన్ ప్లే ఆఫ్స్ కూడా అనధికారికంగా అడుగుపెట్టింది. లక్ష్య ఛేదనలో రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్ (నాటౌట్) 33 బంతుల్లో 77 పరుగులు బాదాడు. ఇక ధ్రువ్ జురెల్ (నాటౌట్) 34 బంతుల్లో 52 పరుగులు కొట్టాడు. వీరిద్దరూ కలిసి 4వ వికెటు 121 పరుగుల కీలకమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో లక్ష్య ఛేదన సులభమైంది. మిగతా బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ 24, జాస్ బట్లర్ 34, రియాన్ పరాగ్ 14 చొప్పున పరుగులు చేశారు. లక్నో బౌలర్లలో యశ్ ఠాకూర్, మార్కస్ స్టోయినిస్, అమిత్ మిశ్రా తలో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. 48 బంతుల్లో 76 పరుగులు బాది టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దీపక్ హుడా 50 పరుగులతో భారీ స్కోరు సాధించడంలో సహకారం అందించాడు. మూడో వికెట్‌కు రాహుల్-హుడా కలిసి 115 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మిగతా బ్యాటర్లలో డికాక్ 8, స్టోయినిస్ 0, పూరన్ 11, ఆయుశ్ బదోని 18(నాటౌట్), కృనాల్ పాండ్యా (15 నాటౌట్) చొప్పున పరుగులు చేశారు. రాజస్థాన్ బౌలర్లలో సందీప్ శర్మ 2 వికెట్లు, బౌల్ట్, అవేశ్ ఖాన్, అశ్విన్ తలో వికెట్ తీశారు. కాగా ఈ మ్యాచ్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ లో 4000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన ఓపెనర్‌గా నిలిచాడు.

# భారత విలువిద్య జట్టు సంచలనం, 14 ఏళ్ళ తరువాత స్వర్ణం!




పారిస్ ఒలింపిక్స్ ప్రారంభానికి ముందే భారత విలువిద్యజట్టు అదరగొట్టింది. 14 ఏళ్ళ విరామం తరువాత టీమ్ రికర్వ్ బంగారు పతకం గెలుచుకొంది... పారిస్ ఒలింపిక్స్ కు సన్నాహకంగా జరుగుతున్న 2024- ప్రపంచ విలువిద్య పోటీల కాంపౌండ్, రికర్వ్ విభాగాలలో భారత క్రీడాకారులు అందరగొట్టారు. పురుషుల, మహిళల వ్యక్తిగత విభాగాలతో పాటు..టీమ్ విభాగాలలో సైతం పతకాల పంట పండించారు.

### రికర్వ్ ఫైనల్లో సంచలనం...

ఒలింపిక్స్ లో ప్రధాన క్రీడాంశంగా ఉన్న పురుషుల రికర్వ్ టీమ్ విభాగంలో భారతజట్టు 14 సంవత్సరాల విరామం తరువాత బంగారు పతకం గెలుచుకొని సంచలనం సృష్టించింది. చైనాలో షాంఘైవేదికగా జరుగుతున్న ఈ పోటీల కాంపౌండ్ విభాగంలో బంగారు పంట పండించుకొన్న భారత్..రికర్వ్ పురుషుల విభాగంలో మాత్రమే అంచనాలకు మించి రాణించగలిగింది. ధీరజ్ బొమ్మదేవర, తరుణ్ దీప్ రాయ్, ప్రవీణ్ జాదవ్ లతో కూడిన భారతజట్టు టైటిల్ పోరులో ప్రపంచ చాంపియన్ దక్షిణ కొరియాజట్టుపైన 5-1తో అరుదైన విజయం సాధించింది. ఈ విజయంతో పారిస్ ఒలింపిక్స్ బెర్త్ కు భారతజట్టు మరింత చేరువ కాగలిగింది. ప్రపంచ విలువిద్య రికర్వ్ విభాగంలో తిరుగులేని జట్టుగా పేరుపొందిన కొరియాను కంగు తినిపించడం భారత విలువిద్య జట్టు ప్రతిష్టను మరింత పెంచింది.

### తరుణ్ దీప్ అరుదైన ఘనత...

2010 ప్రపంచ విలువిద్య రికర్వ్ విభాగంలో బంగారు పతకం సాధించిన భారతజట్టులోని కీలక సభ్యుడు తరుణ్ దీప్ రాయ్..ప్రస్తుత 2024 జట్టులోనూ సభ్యుడిగా స్వర్ణ పతకం అందుకోడం ఓ అరుదైన ఘనతగా మిగిలిపోతుంది. 2010 ప్రపంచ ఫైనల్లో జపాన్ ను ఓడించిన భారతజట్టు..2024 ఫైనల్లో నంబర్ వన్ దక్షిణ కొరియాజట్టునే చిత్తు చేయడం విశేషం. రెండు ప్రపంచ మేటి జట్ల నడుమ జరిగిన ఈ పోరు నువ్వానేనా అన్నట్లుగా సాగింది. భారతజట్టు 57-57, 57-55, 55-53 పాయింట్ల తేడాతో టైటిల్ ఖాయం చేసుకోగలిగింది.

### మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కాంస్యం...

మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కాంస్య పతకం కోసం జరిగిన పోరులో భారతజోడీ అంకిత బకాత్- ధీరజ్ 6-0 ( 35-31, 38-35, 39-37 ) తో మెక్సికో జంట అలెజాండ్రా వాలెన్షియా- మతయాస్ గ్రాండీలను చిత్తు చేశారు. కాంపౌండ్, రికర్వ్ విభాగాలలో భారత్ ఇప్పటి వరకూ 5 స్వర్ణ, ఒక్కో రజత, కాంస్య పతకాలు సాధించింది. మహిళల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో ప్రపంచ మాజీనంబర్ వన్ దీపిక కుమారీ సైతం పతకం వేటలో ఉంది.

### ధీరజ్ కు పారిస్ ఒలింపిక్స్ బెర్త్...

ఇప్పటి వరకూ భారత్..పారిస్ ఒలింపిక్స్ ఆర్చరీలో కేవలం ఒక్క బెర్త్ మాత్రమే సంపాదించింది. రికర్వ్ విభాగం పురుషుల వ్యక్తిగత పోటీలలో పాల్గొనటానికి భారత స్టార్ ఆర్చర్ ధీరజ్ అర్హత సంపాదించాడు. జూన్ 18 నుంచి 23 వరకూ టర్కీలోని అంటాలియా వేదికగా జరిగే ప్రపంచ స్టేజ్-3 పోటీల ఫలితాల ఆధారంగా భారత జట్ల ఒలింపిక్స్ అర్హత ఖరారు కానుంది. ప్రస్తుత ప్రపంచ విలువిద్య టీమ్ ర్యాంకింగ్స్ లో భారత్ 231 పాయింట్లతో మూడో అత్యుత్తమజట్టుగా కొనసాగుతోంది. 241 పాయింట్లతో చైనా నంబర్ వన్ ర్యాంకులో ఉంటే, 340 పాయింట్లతో దక్షిణ కొరియా రెండోర్యాంక్ లో నిలిచింది.

### కాంపౌండ్ విభాగంలో భారత్ గోల్డెన్ స్వీప్..

ఒలింపిక్స్ లో పతకం అంశంగా లేని కాంపౌండ్ పురుషుల, మహిళల విభాగాలలో భారత్ కు ఎదురేలేకపోయింది. పురుషుల, మహిళల టీమ్ బంగారు పతకాలతో పాటు..మిక్స్‌డ్ టీమ్ స్వర్ణ పతకం సైతం భారత్ కే దక్కింది. మహిళల వ్యక్తిగత విభాగంలో ఆసియాక్రీడల గోల్డ్ మెడలిస్ట్ జ్యోతి సురేఖ ప్రపంచ పోటీల వ్యక్తిగత విభాగంలో సైతం విజేతగా బంగారు పతకం అందుకొంది. ప్రస్తుత ప్రపంచ విలువిద్య పోటీలలో భారత్ కు సురేఖ నాలుగో బంగారు పతకం అందించింది. అంతకుముందు జరిగిన పురుషుల, మహిళల టీమ్ విభాగాలతో పాటు..మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సైతం భారత్ స్వర్ణాలు కైవసం చేసుకొంది.

# ఐపీఎల్-17 లో ఈ బాదుడేంటీ..ఈ 200 స్కోర్లేంటీ




ఐపీఎల్ -17వ సీజన్ లో బ్యాటర్లజోరు, వీరవిహారం అప్రతిహతంగా కొనసాగుతోంది. 200కు పైగా స్కోర్లు సాధారణ విషయంగా మారిపోయాయి... ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైన క్రికెట్ బోర్డు బీసీసీఐ గత 17 సీజన్లుగా నిర్వహిస్తూ వస్తున్న ఐపీఎల్..ప్రస్తుత 2024 సీజన్లో దారితప్పినట్లుగా కనిపిస్తోంది. బ్యాటుకు..బంతికీ నడుమ పొంతనే లేకుండాపోయింది. వినోదం స్థాయిని పెంచడం కోసం ఐపీఎల్ పాలకమండలి విచక్షణారహితంగా నిబంధనలను బ్యాటర్లకు అనుకూలంగా మార్చివేస్తూ వస్తోంది. ఇంపాక్ట్ సబ్ స్టిట్యూట్ నిబంధన పేరుతో 11కు బదులుగా 12 మందితో మ్యాచ్ ఆడించే స్థాయికి క్రికెట్ ను దిగజార్చింది. వివిధ ఫ్రాంచైజీలు ఈ నిబంధనను ఉపయోగించుకొంటూ..తుదిజట్టులోకి అదనపు బ్యాటర్ ను తీసుకోడం ద్వారా 20 ఓవర్లలో 200కు పైగా పరుగుల స్కోర్లను మంచినీళ్లప్రాయంలో సాధించగలుగుతున్నాయి.

### భారత క్రికెట్ మక్కాలో బౌలర్ల ఊచకోత!

భారత క్రికెట్ మక్కా కోల్ కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్- పంజాబ్ కింగ్స్ జట్ల నడుమ జరిగిన పోరు పరుగుల సునామీని సృష్టించింది. రెండుజట్లూ కలసి పలు ప్రపంచ రికార్డులు నెలకొల్పాయి. మొత్తం 40 ఓవర్లలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రెండుజట్లూ కలసి 523 పరుగులు సాధించాయి. ముందుగా బ్యాటింగ్ కు దిగిన ఆతిథ్య కోల్ కతా నైట్ రైడర్స్ తనముందు ఉంచిన 262 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ అలవోకగా ఛేదించగలిగింది. పంజాబ్ బ్యాటర్లు ప్రత్యర్థి కోల్ కతా కంటే ఆరు సిక్సర్లు ఎక్కువగా...అంటే 24 సిక్సర్ షాట్లు బాదడం ద్వారా మరో రికార్డు నెలకొల్పారు. ధూమ్ ధామ్ టీ-20 చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదైన మ్యాచ్ గా కోల్ కతా- పంజాబ్ జట్ల పోరు వచ్చి చేరింది. స్పిన్ జాదూ సునీల్ నరైన్ మినహా మిగిలిన బౌలర్లందరినీ బ్యాటర్లు ఊచకోత కోశారు. కోల్ కతా ఓపెనర్లు సునీల్ నరైన్ 32 బంతుల్లో 71 పరుగులు, ఫిల్ సాల్ట్ 37 బంతుల్లో 75 పరుగులు సాధిస్తే..పంజాబ్ ఓపెనర్లు సైతం భారీభాగస్వామ్యంతో చెలరేగిపోయారు. బెయిర్ స్టో సునామీ శతకం సాధిస్తే ప్రభుసిమ్రన్ హాఫ్ సెంచరీతో తనవంతు పాత్ర నిర్వర్తించాడు. పంజాబ్ ఓపెనర్ జానీ బెయిర్ స్టో కేవలం 48 బంతుల్లోనే 108 పరుగుల సెంచరీతో మ్యాచ్ విన్నర్ గా నిలిచాడు. రెండోడౌన్లో బ్యాటింగ్ కు దిగిన శశాంక్ సింగ్ 28 బంతుల్లోనే 68 పరుగులు బాదడంతో పంజాబ్ 18.4 ఓవర్లలోనే 262 పరుగుల కొండంత లక్ష్యాన్ని అధిగమించగలిగింది.

### ఎందుకీ భారీస్కోర్లు.....

ప్రస్తుత ఐపీఎల్ లో నిబంధనలతో పాటు..మ్యాచ్ కోసం సిద్ధం చేస్తున్న పిచ్ లు సైతం బ్యాటింగ్ కు అనువుగా రూపొందిస్తున్నారు. బౌలర్లకు ఏమాత్రం అనువుగా లేకపోడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత (17వ ) సీజన్ లీగ్ మొదటి 44 మ్యాచ్ లు ముగిసే సమయానికి వివిధజట్లు 25సార్లు 200కు పైగా స్కోర్లను సాధించడం ఓ ప్రపంచ రికార్డుగా మిగిలిపోతుంది. 2009 నుంచి 2023 మధ్యకాలంలో ఒకే ఒక్కసారి ( 2013లో పూణే వారియర్స్ పై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు 263 పరుగుల స్కోరు ) 260కి పైగా స్కోరు నమోదయితే..ప్రస్తుత 2024 సీజన్లో ఇప్పటికే 7సార్లు 260, ఆ పైన స్కోర్లు వచ్చాయి టీ-20 క్రికెట్ ఆవిర్భావం తరువాత 7సార్లు మాత్రమే 500కు పైగా స్కోర్లు నమోదయ్యాయి. అంటే బౌలర్లు సగటున ఓవర్ కు 10 పరుగులు చొప్పున ఇచ్చినట్లుగా రికార్డు ఉంది.

### చేజింగ్ లోనూ అదేజోరు....

200కు పైగా విజయలక్ష్యాలను ఛేధించడంలో ప్రస్తుత సీజన్ మొదటి 44 మ్యాచ్ ల్లో 7సార్లు వివిధ జట్లు సఫలం కాగలిగాయి. ప్రస్తుత సీజన్లో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా హైదరాబాద్ సన్ రైజర్స్ నిలిచింది. హైదరాబాద్ రాజీవ్ గాంధీ స్టేడియం వేదికగా ముంబైతో జరిగిన పోరులో సన్ రైజర్స్ 287 పరుగుల స్కోరు, బెంగళూరు ప్రత్యర్థిగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన పోరులో 277 పరుగుల స్కోర్లతో రికార్డుల మోత మోగించింది.

### 42 మ్యాచ్ ల్లోనే సిక్సర్లసునామీ..

ప్రస్తుత సీజన్ లీగ్ మొదటి 42 మ్యాచ్ ల్లోనే 700కు పైగా సిక్సర్లు నమోదయ్యాయి. గత సీజన్ ఐపీఎల్ లో 1124 సిక్సర్లు మాత్రమే రాగా..ప్రస్తుత సీజన్ సగం మ్యాచ్ ల్లోనే 700 సిక్సర్లు రావడం విశేషం. బ్యాటర్లకు అనువుగా తయారు చేసిన జీవం లేని పిచ్ లతో పాటు..ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధన సైతం 200కు పైగా స్కోర్లకు కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. క్రికెటర్లు అంటే బౌలర్లు, బ్యాటర్లూ కలసి ఆడే ఆటే. సాధారణంగా ఇటు బౌలర్లకు, అటు బ్యాటర్లకూ సమప్రాధాన్యమిస్తూ నిబంధనలు, పిచ్ లను రూపొందించడం మామూలు విషయం. అయితే..క్రికెట్లో వినోదం కోసం బౌలర్లను బలిపశువులను చేస్తూ బ్యాటర్లకు అనుకూలంగా నిబంధనలు రూపొందించడం తీవ్రచర్చనీయాంశంగా మారింది. బౌలర్ అన్న పదానికి నిర్వచనం కూడా..బాదించుకొనేవాడు అన్నట్లుగా మారిపోయింది. కురచ బౌండ్రీ లైన్లకు తోడు..జీవంలేని పిచ్ లు తయారు చేయటం బౌలర్లపాలిట శాపంగా మారిందంటూ మహ్మద్ సిరాజ్, జస్ ప్రీత్ బుమ్రా లాంటి స్టార్ బౌలర్లు వాపోతున్నారు. బౌలర్లను కాపాడంటూ సీనియర్ స్పిన్నర్ అశ్విన్ సైతం తనదైన శైలిలో సందేశాలు పెడుతూ కలకలకం రేపుతున్నాడు. ఈ పరిస్థితిని సరిదిద్దాలంటే బ్యాటుకు బంతికీ నడుమ సమతూకం ఉండేలా నిబంధనలు రూపొందించాలంటూ భారత మాజ కెప్టెన్ సౌరవ్ గంగూలీ పిలుపునిచ్చాడు. బంతిమీద బ్యాట్ సంపూర్ణ ఆధిపత్యం ఏవిధంగానూ సమర్థనీయం కాదని తేల్చి చెప్పాడు.

# టీ20 వరల్డ్‌కప్ కీపర్ స్పాట్... పంత్‌కు సవాల్ విసురుతున్న కేఎల్, సంజు



టీ20 వరల్డ్ కప్‌కు టీమ్ సెలక్షన్ డేట్ వచ్చేస్తోంది. ఐపీఎల్‌లో ప్రతిభ ఆధారంగానే టీ20 వరల్డ్‌కప్‌కు ఇండియా టీమ్‌ను ఎంపిక చేయాలని బీసీసీఐ ఓ నిర్ణయానికి వచ్చింది. దీంతో ఈ కప్‌లో ఇండియన్ ఆటగాళ్లు ముఖ్యంగా కీపర్ బ్యాట్స్‌మన్లు ఒకరిని మించి మరొకరు సత్తా చాటుతున్నారు. ఇది సెలక్టర్లకు స్వీట్ హెడేక్‌గా మారింది. కీపర్ బ్యాట్స్‌మన్ రేసులో ప్రధానంగా ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్, రాజస్థాన్ రాయల్స్ సారథి సంజు శాంసన్, లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్ నువ్వా నేనా అంటున్నారు.

### పంత్.. కమ్‌బ్యాక్ కోసం

ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా ఉన్న రిషబ్ పంత్ ఇండియన్ క్రికెట్ టీమ్‌లో కీపర్ స్థానానికి బీసీసీఐకి ఫస్ట్ ఛాయిస్. అయితే గత ఏడాది రోడ్ యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాలపాలై అతి కష్టమ్మీద ప్రాణాలతో బయటపడ్డ పంత్ మళ్లీ జాతీయ జట్టులో స్థానం కోసం ఐపీఎల్‌ను ఫుల్ లెంగ్త్ వాడేసుకుంటున్నాడు. మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లతో పంత్ ఇప్పటి వరకు ఈ ఐపీఎల్ సీజన్‌లో 371 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన ఆటగాడికి ఇచ్చే ఆరెంజ్ క్యాప్ రేసులో పంత్ నాలుగో స్థానంలో ఉన్నాడు. గత మ్యాచ్‌లో జీటీపై 88 పరుగుల ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. టీ20 వరల్డ్ కప్‌కు ఇండియాకు కీపర్ బ్యాట్స్‌మన్ ప్లేస్ తనదే అంటున్నాడు.

### రాహుల్.. సూపర్

ఇక ఈ సీజన్‌లో మూడు హాఫ్ సెంచరీలతో జట్టును విజయపథంలో నిలబెట్టాడు లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్. ఈ సీజన్‌లో 378 పరుగులతో పంత్‌ను తరుముకొస్తున్నాడు. ఓపెనర్ నుంచి లోయర్ మిడిల్ ఆర్డర్ వరకు ఎక్కడైనా ఆడగల సత్తా కేఎల్‌కు అదనపు బలం. ఓపెనర్ నుంచి సిక్స్ డౌన్ వరకు ఎక్కడ దింపినా ఆడగలడన్న ధైర్యం ఉంది. కీపింగ్ పరంగానూ బాగానే ఉండటంతో అతని పేరునూ సెలక్షన్ కమిటీ సీరియస్‌గా పరిశీలిస్తోంది.

### సంజు.. పట్టు వదలట్లేదు

మరోవైపు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ కీపర్ బ్యాట్స్‌మన్ రేసులో పంత్‌కు గట్టి పోటీ ఇస్తున్నాడు. 9 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో రాజస్థాన్‌ను టేబుల్ టాపర్‌గా నిలిపిన సంజు కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో జట్టు విజయాలకు వెన్నెముకలా నిలుస్తున్నాడు. 385 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ రేసులో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న విరాట్ కోహ్లీకి సవాల్ విసురుతున్నాడు. జాతీయ జట్టులో పెద్దగా రాణించడన్న అపవాదు సంజును రేసులో కాస్త వెనక్కి లాగుతోంది. వెటరన్ బ్యాట్స్‌మన్ దినేశ్ కార్తీక్ కూడా సంచలన ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. జాతీయ జట్టులో అతని ప్రదర్శన అంతంమాత్రంగానే ఉంటుందన్న గణాంకాల నేపథ్యం అతనికి ప్రతిబంధకంగా మారింది.